కేంద్రం అసాధారణ అలసత్వం

- 'వయనాడ్'కు సహాయంపై 'ది హిందూ' ఇంటర్వ్యూలో పినరయి విజయన్

7

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 61 | విజయవాడ, మంగళవారం 1 అక్టోబర్ 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 1 October 2024 | Rs

ఊరిస్తున్న విజయం

- చివరిరోజు కీలకం
- బంగ్లాదేశ్ 233. 26/2, ఇండియా 285/9 డిక్లేర్డ్

8

భూతల దాడులు తిప్పికొడతాం

- సుదీర్ఘ పోరుకు సిద్ధం! • ప్రకటించిన హిజ్బుల్లా
- ఇజ్రాయిల్ చేరుకోలేని ప్రాంతమే లేదు : నెతన్యాహు హుంకరింపు

బీరుట్ : మధ్య ప్రాచ్యంలో ఇజ్రాయిల్ చేరుకోలేని ప్రాంతమంటూ ఏదీ లేదని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం హుంకరించారు. తమ ప్రాంతాన్ని ఇరాన్ ప్రభుత్వం మరింత యుద్ధం వైపునకు నెడుతోందని ఆయన ఆరోపించారు. గత ఏడాది కాలంగా గాజాలో నరమేధానికి పాల్పడిన ఇజ్రాయిల్ ఇప్పుడు దీనిని ప్రాంతీయ యుద్ధంగా విస్తరింపజేయాలని చూస్తోంది. ఈ క్రమంలోనే ఇరాన్ ప్రాంతీయ మిత్రదేశాలపై దాడులకు దిగుతోంది. లెబనాన్‌పై దాడులతోబాటు హిజ్బుల్లాపై భూతల దాడులు కూడా చేస్తామని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ అన్నారు. నస్రల్లాను తుదముట్టించడం కీలకమైన చర్యే కానీ అక్కడితో ముగియలేదు.

వెనక్కు తగ్గేది లేదు : హిజ్బుల్లా

తమ నేత నస్రల్లాను కోల్పోయినా ఇజ్రాయిల్‌తో పోరు విషయంలో వెనక్కి తగ్గేది లేదని హిజ్బుల్లా డిప్యూటీ లీడర్ నయీమ్ కసీమ్ స్పష్టం చేశారు. అవసరమైతే సుదీర్ఘకాలం పోరాటానికి తాము సిద్ధంగా వున్నామని పచ్చి మితవాది ప్రకటించారు. నస్రల్లా చనిపోయిన తర్వాత మొదటిసారిగా టివిలో తమ కార్యకర్తలనుద్దేశించి నయీమ్ ప్రసంగించారు. పదాతి దాడులకు ఇజ్రాయిల్ సిద్ధమైతే దాన్ని తమ సభ్యులు కూడా సమర్ధవంతంగా ఎదుర్కొంటారని చెప్పారు. గాజా, పాలస్తీనా, లెబనాన్‌లకు మద్దతుగా శత్రువుతో తమ పోరాటం సాగుతుందని స్పష్టం చేశారు. ఎలాంటి పరిస్థితులెదురైనా వెనుకంజ వేయబోమన్నారు. "మా భూభాగంలోకి ప్రవేశించాలని ఇజ్రాయిల్ నిర్ణయించిందా క్షేత్ర స్థాయిలో యుద్ధానికి ప్రతిఘటనా దళాలు సిద్ధంగా వుంటాయి." అని చెప్పారు. పార్టీ నిబంధనావళి ప్రకారం కొత్త సెక్రటరీ జనరల్‌ను సాధ్యమైనంత త్వరలో ఎంపిక చేస్తామని చెప్పారు. ఎంపిక అనేది చాలా సులభంగా వుంటుందని, ఎందుకంటే తామంతా ఐక్యంగా వున్నామన్నారు. నస్రల్లా అంత్యక్రియలు ఎప్పుడు జరిగేది ఆయన వెల్లడించలేదు. గత రెండు వారాల్లోనే లెబనాన్‌వ్యాప్తంగా జరిగిన దాడుల్లో 1030మందిని ఇజ్రాయిల్ హత్య చేసింది. వీరిలో 156మంది మహిళలు, 87మంది పిల్లలు వున్నారు.

అసలు రంగు బయట పెట్టుకున్న అమెరికా

గాజాపై, ఆ తర్వాత లెబనాన్‌పై దాడుల విషయంలో పైకి కల్లబొల్లి మాటలు చెబుతూ ఆందోళన చెందుతున్నామని పేర్కొంటున్న అమెరికా నస్రల్లా విషయంలో తన అసలు రంగు బయటపెట్టుకుంది. హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా లేని ప్రపంచం సురక్షితంగా వుంటుందని నస్రల్లా కిరాతకమైన తీవ్రవాది అని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ వ్యాఖ్యానించడంలోనే అమెరికా నైజమేమిటో ప్రపంచానికి తెలిసిందన్నారు.

పది లక్షల మందికి పైగా వలసలు?

లెబనాన్‌పై ఇజ్రాయిల్ సాగిస్తున్న క్రూరమైన దాడులతో లక్షల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. అనూహ్యమైన రీతిలో పది లక్షల మందికి పైగా ప్రజలు లెబనాన్‌ను వీడి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోవచ్చని

మిగతా 7లో

మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే

ప్రజాశక్తి-హైదరాబాద్

చలన చిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాకరమైన 'దాదా సాహెబ్ ఫాల్కే' పురస్కారం ప్రముఖ బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తికి లభించింది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సోమవారం ఒక ప్రకటనలో ఈ సంగతి వెల్లడించింది. అక్టోబర్ 8న జరిగే జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో ఆయనకు ఈ అవార్డు అందజేయనున్నట్లు కేంద్ర, సమాచార మంత్రి అశ్విని వైష్ణవ్ ఎక్స్‌లో పెట్టిన పోస్ట్‌లో తెలిపారు. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు తనకు దక్కడం ఎంతో గర్వంగా ఉందని మిథున్ సంతోషం వ్యక్తం చేశారు. దీనిపై తన స్పందన తెలియజేయడానికి మాటలు రావడం లేదు. ఈ అవార్డును నా కుటుంబానికి, ప్రపంచవ్యాప్తం గా ఉన్న అభిమానులకు అంకితం చేస్తున్నా అని మిథున్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన మిథున్ చక్రవర్తి.. బాలీవుడ్‌లో అనేక చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. హీరోగానే కాకుండా సహాయనటుడు, విలన్‌గా కూడా ఆయన విశేషంగా రాణించాడు. 1976లో 'మృగాయ'తో నటుడిగా ఎంట్రీ ఇచ్చిన మిథున్ తొలి చిత్రంతోనే ఉత్తమ జాతీయ నటుడిగా ఎంపికయ్యాడు. 'ముక్తి', 'బన్సారీ', 'అమర్‌దీప్', 'కిస్మత్', 'వాంటెడ్', 'బాక్సర్', 'త్రినేత్ర', 'భీష్మ', 'సుల్తాన్', 'గురు', 'కిక్', 'బాస్', డిస్కోడాన్సర్ వంటి చిత్రాలు ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టాయి. హిందీ, బెంగాలీ చిత్రాలతోపాటు కన్నడ, తెలుగు, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లోనూ ఆయన నటించారు. 'ఐ యామే డిస్కో డాన్సర్' అన్న పాట ఆయనకు దేశవిదేశాల్లో మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఈ ఏడాది ఆరంభంలో ఆయనకు పద్మభూషణ్ అవార్డు లభించిన సంగతి తెలిసిందే.

దేవుడ్ని రాజకీయాల్లోకి లాగొద్దు

'తిరుమల లడ్డు' కేసులో సుప్రీం

- కల్తీ నెయ్యి వాడినట్లు ప్రాథమిక సాక్షాధారాలు లేవు
- సిఎం వ్యాఖ్యల ఔచిత్యాన్ని ప్రశ్నించిన ధర్మాసనం
- గురువారానికి విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తిరుమల లడ్డు వ్యవహారంలో అత్యున్నత న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. 'లడ్డు కల్తీ జరిగినట్లు సాక్ష్యం ఉందా... కల్తీ జరిగిందని చెప్పడానికి శ్యాంపిల్‌ను ల్యాబ్ కు పంపారా? ఎందుకు పంపలేదు?' అని ప్రశ్నించింది. 'కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశంపై రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు నేరుగా మీడియా ముందు ఎలా మాట్లాడతారు?' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలలోని ఔచిత్యాన్ని నిలదీసింది. 'కనీసం దేవుడినైనా రాజకీయాలకు దూరంగా ఉంచండి' అని పేర్కొంది. తిరుపతి లడ్డూ వివాదంపై కోర్టు పర్యవేక్షణలో, లేదా విచారణ జరిపించాలని వైసిపి ఎంపి, టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు సుబ్రమణ్యస్వామి, చరిత్రకారుడు విక్రమ్ సంపత్, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు దుష్యంత్ శ్రీధర్, సుదర్శన్ న్యూస్ యాంకర్ సురేష్ చవాన్కే దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని ప్రశ్నించింది. ఈ వివాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు అవసరమా? లేదా అనేదానిపై కేంద్ర ప్రభుత్వం నుండి సూచనలు కోరాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ధర్మాసనం కోరింది. అనంతరం కేసును గురువారానికి వాయిదా వేసింది.

ఏం ఆధారాలున్నాయి?

అంతకుముందు ఈ వ్యవహారంపై ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. ఈ అంశంపై బహిరంగ ప్రకటన చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీ జరిగిందనే వాదనను ధ్రువీకరించడానికి ఎటువంటి ప్రాథమిక సాక్ష్యాధారం లేదని పేర్కొంది. లడ్డూలను తయారు చేయడానికి జంతువుల కొవ్వును ఉపయోగించినట్లు కచ్చితంగా నిర్ధారించడానికి సిఎం వద్ద ఏదైనా ఆధారాలు ఉన్నాయా? అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. రిపోర్టు ప్రకారం నెయ్యి నమూనాలు తిరస్కరించారని జస్టిస్ విశ్వనాథన్ అన్నారు. కల్తీ జరిగిందని గుర్తించిన తరువాత ఆ నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారా? అలా వినియోగించినట్లు ఆధారాలు లేవు. విచారణ జరగకుండానే లడ్డూ కల్తీ జరిగిందని ప్రకటన చేయడం భక్తుల మనోభావాలు దెబ్బతీస్తోంది. బహిరంగంగా మాట్లాడే ముందు వాటిని పరీక్షించడం అవసరం కాదా? అని ధర్మాసనం ప్రశ్నించింది

మనోభావాలను దెబ్బతీస్తారా;?

'ఈ వ్యవహారం కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేసే మనోభావాలకు సంబంధించినది. గత పాలనలో తిరుపతి లడ్డూల తయారీకి జంతువుల కొవ్వును ఉపయోగించారని రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ ప్రకటన చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుకు ముందే ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశారు. ఈ ప్రకటన సిట్ పని తీరును ప్రభావితంచేయదా? రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తులు ప్రజల ముందు మాట్లాడటం సముచితం కాదని ప్రాథమికంగా భావిస్తున్నాం. అయితే టిటిడి ఇఒ ఇలాంటి కల్తీ నెయ్యిని లడ్డు తయారికి ఉపయోగించలేదని ఒక ప్రకటన చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంలో సిఎంతో టిటిడి ఇఒ విభేదించారు. ఇద్దరి ప్రకటనలకు పొంతన లేదు.' అని ధర్మాసనం పేర్కొంది. టిటిడి తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా స్పందిస్తూ.. 'కొన్ని ట్యాంకర్లకు సంబంధించి ఆ ప్రకటన చేశారు' అని అన్నారు. సుబ్రమణ్యస్వామి తరపు సీనియర్ న్యాయవాది రాజశేఖర్ రావు వాదనలు వినిపిస్తూ ముఖ్యమంత్రి ఏ ప్రాతిపదికన

మిగతా 7లో

మరో సర్దుపోటు

- విద్యుత్ వినియోగదారులపై 8,113 కోట్లు భారం
- ఎపిఇఆర్‌సికి సమర్పించిన డిస్కంలు
- 18న విచారణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వినియోగదారులపై మరో భారాన్ని మోపేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ట్రూఅప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో డిస్కంలు వినియోగదారుల నడ్డి విరిచాయి. తాజాగా మరో ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో భారీగా మోపేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి(ఎపిఇఆర్‌సి)కి ప్రతిపాదనలు పంపాయి. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) పేరుతో మూడు డిస్కంలు రూ.8113కోట్లు ఇఆర్‌సికి ప్రతిపాదించాయి. 2022-23 ఏడాది సర్దుబాటు పేరుతో త్రైమాసికాల వారీగా ఒక్కో డిస్కం నాలుగు పిటిషన్లు ఇఆర్‌సికి సమర్పించాయి. విద్యుత్ బిల్లుల భారం భరించలేకే ప్రజలు గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు మోపబోమని టిడిపి కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మానిఫెస్టోలో పొందుపరిచింది. అందుకు భిన్నంగా ఇప్పుడు ప్రజలపై భారాలు మోపేందుకు సిద్ధమైంది. ఇప్పటికే పెరిగిన విద్యుత్ బిల్లులను చెల్లించలేక వినియోగదారులు లబోదిబోమంటున్నారు. ఇప్పుడు మరో భారం మోపితే వినియోగదారుల పరిస్థితి దారుణంగా ఉంటుంది. 2022-23కి సంబంధించిన రూ.8113కోట్ల ఇంధన సర్దుబాటు చార్జీల ప్రతిపాదనలపై ఈ నెల 14వ తేదిలోపు అభ్యంతరాలు పంపాలని ఎపిఇఆర్‌సి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 18వ తేదిన ఆన్‌లైన్ ద్వారా ఈ ప్రతిపాదనలపై విచారణ నిర్వహిస్తామని వెల్లడిస్తామని తెలిపింది. విచారణ తరువాత ప్రజలపై ఎంత భారం మోపుతారో వేచిచూడాల్సి ఉంది.

2023-24 సర్దుపోటు కూడా సిద్ధం

వినియోగదారులపై మూడో సర్దుబాటు చార్జీలు వేసేందుకు కూడా డిస్కంలు సిద్ధమయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.8957.42 కోట్ల భారం మోపేందుకు ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిసింది. గతేడాది సర్దుబాటు మొత్తం రూ.11,826.42 కోట్లుగా డిస్కంలు తేల్చాయి. వీటిల్లో రూ.2,869 కోట్లు నెల నెలా సర్దుబాటు ఛార్జీలతో డిస్కంలు ఇప్పటికే వసూలు చేశాయి. ఇవి పోనూ ఇంకా రూ.8,957.42 కోట్ల సర్దుబాటు భారం మోపేందుకు సిద్ధంగా ఉన్నాయి.

కర్ణాటక సిఎం సిద్ధరామయ్యపై ఇడి కేసు

బెంగళూరు : మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా)కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మరికొందరిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోమవారం కేసు నమోదు చేసింది. సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, దేవరాజు తదితరులపై మైసూరులోని లోకాయుక్త పోలీసు సంస్థ సెప్టెంబర్ 27న ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. సిద్ధ రామయ్య తన భార్యకు 14 స్థలాల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డాం ’నే ఆరోపణలపై విచారణ జరిపేందుకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ మంజూరు చేసిన అనుమతిని హైకోర్టు సమర్ధించిన మరుసటి రోజు బెంగళూరులోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఈ ఆదేశాలు జారీ చేశారు. నిందితులను విచారణకు పిలిచేందుకు, వారి ఆస్తులను అటాచ్ చేయడానికి ఇడికి అధికారం ఉంది. ప్రతిపక్షాలు తనను చూసి "భయపడుతున్నాయని", ఇది తనపై మొదటి "రాజకీయ కేసు" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, న్యాయపరంగా పోరాడతానని ఆయన తెలిపారు.

విద్యార్థులకు అపార్ ఐడి

- మార్గదర్శకాలు విడుదల
- తొలిదశలో 9, 10 తరగతులకు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ఐడి ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ సిద్ధమైంది. 'ఒకటే దేశం-ఒకటే ఐడి'లో భాగంగా ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టరు వి విజయ రామరాజు సోమవారం విడుదల చేశారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)-2020లో భాగంగా ఐపార్ ఐడి తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాపురోగతిని ట్రాక్ చేసేందుకు, అభ్యసనలో వారిని మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక గుర్తింపు సృష్టించాలని ఎన్ఇపిలో పొందుపరిచినట్లు తెలిపారు. విద్యార్థులు తమ అకడమిక్ రికార్డులను ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ ఐడిపై తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశాలు (పిటిఎం) నిర్వహించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ ఐడి జనరేషన్‌ను తరగతి ఉపాధ్యాయులు చేస్తారని పేర్కొన్నారు. ఈ ఐడిలో విద్యార్థి పేరు, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు వివరాలను సరిచూసుకోవాలని తెలిపారు. ఈ ఐడి రూపొందించిన తరువాత తల్లిదండ్రులు, సంరక్షుల ఫోన్‌కు సందేశం వస్తుందన్నారు. పాఠశాల విద్యార్థులు మైనర్లు కావడం, వారి వివరాలను మరొకరితో పంచుకోవడానికి చట్టబద్ధంగా తల్లిదండ్రుల అంగీకారం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తొలి విడతగా దసరా సెలవుల ముందు రోజు 9, 10 తరగతి విద్యార్థులతో ఇంటికి పంపించాలని ఆదేశించారు. సెలవులు అనంతరం అక్టోబరు 14న ప్రధానోపాధ్యాయులకు సమర్పించాలని తెలిపారు. ఈ ఐడి ప్రక్రియ సక్రమంగా జరిగేలా ప్రాంతీయ, జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అగాధంలోకి కీలక రంగాలు

- ఆగస్టులో మైనస్ 1.8 శాతం
- మూడున్నరేళ్లలో తొలిసారి ప్రతికూల వృద్ధి

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన మౌలిక వసతుల రంగాలు ప్రతికూల వృద్ధిని చవిచూశాయి. మూడున్నరేళ్ల తర్వాత తొలిసారి మైనస్ స్థాయికి పడిపోయాయి. కేంద్ర పరిశ్రమల, వాణిజ్య మంత్రిత్వ శాఖ సోమవారం వెల్లడించిన గణాంకాల ప్రకారం.. 2024 ఆగస్టులో ఎనిమిది కీలక రంగాల్లో 1.8 శాతం ప్రతికూల వృద్ధి నమోదయింది. ముఖ్యంగా బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ప్రొడక్ట్స్, సిమెంట్, విద్యుత్ రంగాల్లో ఉత్పత్తి భారీగా క్షీణించింది. ఇంతకు క్రితం జులైలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ లాంటి ఎనిమిది కీలక రంగాలు 6.1 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

ఆగస్ట్ నెలలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, సిమెంట్, విద్యుత్ రంగాలు వరుసగా 8.1 శాతం, 3.4 శాతం, 3.6 శాతం, 1 శాతం, 3 శాతం, 5 శాతం చొప్పున ప్రతికూల వృద్ధి చోటుచేసుకున్నాయి. . సహజ వాయువు ఉత్పత్తి వరుసగా రెండో మాసంలోనూ మందగించింది. గత తొమ్మిది నెలల్లో ఎన్నడూ లేని విధంగా సిమెంట్ రంగం క్షీణించగా.. రిఫైనరీ ఉత్పత్తులు మూడు నెలల్లో రెండో సారి పతనమయ్యాయి.

మరోవైపు ఎరువులు 3.2 శాతం వృద్ధితో కొంచెం నయమనిపించాయి.. స్టీల్ ఉత్పత్తి 4.5 శాతానికి మందగించింది. 2024లో ఇదే నెలలో ఉక్కు రంగం 16.4 శాతం వృద్ధి సాధించింది. దేశంలోని మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి)లో కీలక రంగాల వాటా 40.27 శాతంగా ఉంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఎనిమిది రంగాలు మైనస్‌లోకి జారుకోవడంతో దేశ ఆర్థిక వ్యవస్థ డిమాండ్‌లో తీవ్ర ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని భావించవచ్చు. ఈ ఏడాది ఆగస్టులో కీలక రంగాల పరిశ్రమల ఉత్పత్తి భయంకరంగా పడిపోయిందని ఇక్రా రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గడచిన 42 నెలల్లో ఇదే అతి పెద్ద పతనం అని తెలిపింది.

మురికి పనుల్లో 92% మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలే

- వారిలో 68 శాతం దళితులే
- మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేసేది వారే



న్యూఢిల్లీ : పట్టణాల్లోని మురికి పనుల్లో ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలే 90 శాతానికి పైగా ఉన్నారు. మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే కార్మికులుగా అధిక భాగం వీరే. భారత్‌లోని నగరాలు, పట్టణాల నుంచి ప్రభుత్వం సేకరించిన సమాచారం ఈ విషయాన్ని మరింత తేటతెల్లం చేసింది. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యూటీ) నుంచి 3 వేలకు పైగా పట్టణ, నగర పాలక సంస్థల్లో ఉన్న 38 వేల మంది కార్మికుల్లో 91.9 శాతం మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల నుంచి ఉన్నారు. వీరిలో ఎస్‌సిల నుంచి అధికంగా 68.9 శాతం మంది ఉండగా, ఒబిసిల నుంచి 14.7 శాతం, ఎస్‌టిల నుంచి 8.3 శాతం మంది ఉన్నారు. జనరల్ కేటగిరీ నుంచి కేవలం 8 శాతం మందే ఉన్నారు. దేశవ్యాప్తంగా 2019 నుంచి 2023 మధ్య ప్రమాదకర పరిస్థితుల్లో మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేస్తూ కనీసం 377 మంది చనిపోయారని పార్లమెంటులో సాక్షాత్తూ ప్రభుత్వమే వెల్లడించిన విషయం విదితమే. ఐదు లక్షల మంది పట్టణ జనాభాకు వందమందే పారిశుధ్య కార్మికులు ఉన్నారని గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ అంచనా.

ప్రమాదకర పరిస్థితులు

దేశవ్యాప్తంగా మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికుల (ఎస్ఎస్‌డబ్ల్యూ) ప్రొఫైల్‌ను కేంద్ర సామాజిక, సాధికారత మంత్రిత్వ శాఖ తన 'నమస్తే' కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నది. అన్ని మురుగు కాలువల పనిని యాంత్రీకరించటం, ప్రమాదకరమైన శుభ్రపరిచే పనుల కారణంగా నమోదయ్యే మరణాలను నివారించటం 'నమస్తే' ఉద్దేశం. మాన్యువల్ స్కావెంజర్ల పునరావాసం (ఎస్ఆర్ఎంఎస్) స్వయం ఉపాధి పథకం స్థానంలో 2023-24లో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దేశంలో మాన్యువల్ స్కావెంజింగ్ ముగిసిందనీ, ఇప్పుడు పరిష్కరించాల్సింది మురుగుకాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రపర్చటంలో ప్రమాదకర పరిస్థితులను మాత్రమేనని కేంద్రం చెబుతున్నది.

నమస్తే కార్యక్రమనేది నేరుగా మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకులను శుభ్రం చేసే కార్మికులకు ఉద్దేశించినది. ఇందులో వాహన డ్రైవర్లు, హెల్పర్లు, మెషిన్ ఆపరేటర్లు, క్లీనర్లు కూడా ఉంటారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వారికి భద్రతా శిక్షణ, పరికరాలను అందించటం, మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులను శానిటేషన్ వ్యవస్థాపకులుగా మార్చగల మూలధన రాయితీలను అందించటం దీని లక్ష్యం. ఏడాది క్రితం ఈ పథకం ప్రారంభమైనప్పటి నుంచి 3326 పట్టణ, నగర పాలక సంస్థలు (యుఎల్‌బిలు) ప్రక్రియను ప్రారంభిం చాయి. సుమారు 38 వేల ఎస్-ఎస్‌డబ్ల్యూలను రూపొందించాయి. ఇప్పటి వరకు 283 యుఎల్‌బిలు సున్నా ఎస్ఎస్‌డబ్ల్యూలను నమోదు చేశాయి. 2364 యుఎల్‌బిలు పది కంటే తక్కువ చొప్పున నమోదు చేశాయి.

కేరళ, రాజస్థాన్, జమ్ముకాశ్మీర్ వంటి 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు ప్రొఫైలింగ్ ప్రక్రియను రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర తదితర 17 రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటం గమనార్హం. తమిళనాడు, ఒడిశా వంటి రాష్ట్రాలు ఎస్ఎస్‌డబ్ల్యూల స్థానంలో సొంతంగా కార్యక్రమాలను నడుపుతున్నాయి. ఈ రెండు రాష్ట్రాల నుంచి కేంద్రానికి

మిగతా 7లో

లడ్డూ కల్తీపై 'సుప్రీం' సూచనలు పాటించాలి

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుపతి లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు సూచనలను పాటించాలని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తాజాగా సుప్రీంకోర్టు వ్యాఖ్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెంపపెట్టు లాంటివన్నారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం సిబిఐతో విచారణ చేయించాలని కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి వాదిస్తోందన్నారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు తాము చేసిన డిమాండ్‌కు బలం చేకూర్చినట్లయ్యిందని పేర్కొన్నారు. సిట్ దర్యాప్తు రబ్బర్ స్టాంపుగా మారడం తప్ప, ఆ విచారణతో పెద్దగా ఉపయోగం ఉండదన్నారు. ఎన్‌డిడిబి రిపోర్టును ఎందుకు ఆలస్యంగా బయట పెట్టారని ప్రశ్నించారు. మత రాజకీయాలకు ఆజ్యం పోసింది ఎవరనే సందేహాలకు సమాధానం దొరకాల్సిన అవసరం ఉందన్నారు. దెబ్బతిన్న హిందువుల మనోభావాలు ముఖ్యం అనుకుంటే, మత రాజకీయాలు మీ అజెండా కాకపోతే తక్షణమే సుప్రీంకోర్టు సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని టిడిపి కూటమి ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

నేటి నుండి మద్యం షాపులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నూతన మద్యం పాలసీ అమలుకు సంబంధించి మంగళవారం నుండి దరఖాస్తులను స్వీకరిస్తామని ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. దరఖాస్తులు మూడు విధాలుగా సమర్పించాలని అన్నారు. . పూర్తి ఆన్లైన్ విధానంలో డెబిట్, క్రెడిట్ కార్డుల నుండి పేమెంట్ ఒక విధానమని తెలిపారు. బ్యాంకు చలానా ద్వారా రెండో విధానమన్నారు. మూడో పద్ధతిలో డిడి తీసుకుని నేరుగా రాష్ట్రంలోని ఎక్సైజ్ స్టేషన్ ద్వారా అప్లికేషన్ పొందొచ్చని మీనా తెలిపారు. 9వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

మిథున్ చక్రవర్తికి అభినందనలు

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజ్యసభ సభ్యుడు, సినీ నటుడు మిథున్ చక్రవర్తికి దాదా సాహెబ్ ఫాల్కే పురస్కారం ప్రదానం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం ఆనందించదగ్గ పరిణామమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాను నటించిన గోపాల గోపాల సినిమాలో లీలాదర్ స్వామిగా మిథున్ చక్రవర్తి కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.

తల్లి,కుమార్తె కోసం కొనసాగుతున్న గాలింపు

ప్రజాశక్తి - విజయవాడ :

కుటుంబ కలహాల నేపథ్యంలో విజయవాడ రామలింగేశ్వర్‌నగర్ స్క్రూబ్రిడ్జిపై నుంచి బందరు కాల్వలో దూకి గల్లంతైన తిరుపతి సుధారాణి, ఆమె కుమార్తె జ్వాసి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ఎనిమిది మందితో కూడిన ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం, బోట్ సాయంతో పోలీసులు బందరు కాల్వలో చోడవరం వరకు సుమారు 15 కిలోమీటర్ల పొడవునా గాలించింది. అయినా వారి ఆచూకీ లభించలేదు. వల్లూరు వారిపాలెం, కంకిపాడు లాకుల వరకు కూడా మృతురాలి కుటుంబ సభ్యులు గాలించినా ఆచూకీ లభించలేదని మృతురాలి బావ కోటేశ్వరరావు మీడియాకు తెలిపారు. మంగళవారం కూడా గాలింపు చర్యలు కొనసాగుతాయని ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం పేర్కొంది.

టన్ను తాబేళ్లు అక్రమ తరలింపు

- పట్టుకున్న ఒడిశా అటవీశాఖ అధికారులు

ప్రజాశక్తి -సీలేరు (అల్లూరి జిల్లా)

ఆంధ్ర -ఒడిశా సరిహద్దు మల్కనగిరి జిల్లా కలిమెల ఎంవీ 79 రాజులు కొండ వద్ద సోమవారం అక్రమంగా తరలిస్తున్న టన్ను తాబేళ్లను అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ఒడిశా అటవీశాఖ అధికారుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నర్సీపట్నం నుంచి మల్కనగిరి కలిమెలకు అక్రమంగా 35 సంచులతో చిట్టా గ్యాంగ్ రేంజు బల్మాలి నాయక బృందం అక్రమంగా తాబేళ్లు తరలిస్తున్నట్లు సమా చారం అందడంతో రాజులకొండ వద్ద అటవీ శాఖ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఓ వాహనాన్ని తనిఖీ చేయగా అందులోని 33 సంచుల్లో ఒక టన్ను తాబేళ్లు ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని, తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసినట్లు ఒడిశా అటవీశాఖ అధికారులు తెలిపారు.

అనంతపురంలో సిఐటియు ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహిస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు

విశాఖలో ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, సిఐటియు నాయకులు, కాంట్రాక్టు కార్మికులు

పర్మినెంట్ చేయాల్సిందే

- రాష్ట్ర వ్యాప్తంగా కదంతొక్కిన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు
- కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు
- విశాఖలో మహాధర్నా

ప్రజాశక్తి- యంత్రాంగం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో సంస్థల్లో పనిచేస్తోన్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం కదంతొక్కారు. కలెక్టరేట్ల వద్ద ఆందోళనకు దిగారు. విశాఖలో మహాధర్నా నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని, దేశవ్యాప్తంగా నాన్ పర్మినెంట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని నినదించారు. డిమాండ్స్ డేలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహాధర్నాలో వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు. దీనికి ముందు ర్యాలీ నిర్వహించారు. మహాధర్నాలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అతి తక్కువ వేతనాలు ఇచ్చి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులతో పని చేయించుకుంటున్నాయన్నారు. 1991 తరువాత సరళీకరణ విధానాల పేరుతో పర్మినెంట్ చేయడం నిలుపుదల చేశారని తెలిపారు. శాశ్వత స్వభావం కలిగిన పనులను, పర్మినెంట్ కార్మికులతో చేయించాల్సిన పనులను కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులతో చేయించుకుంటున్నారన్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడంలేదని, ఉద్యోగం ఉంటుందో, ఉండదోననే ఆందోళనతో యజమానుల దయాదాక్షిణ్యాలపై బతకాల్సిన దుస్థితి ఉందని తెలిపారు. ఇఎస్‌ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ, ఎరియర్స్, విడిఎ, రిటైర్మెంట్ బెనిఫిట్లు ఏమీ వర్తించడం లేదన్నారు. విజయవాడ ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నాలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, ఆర్‌వి.నరసింహారావు, కెఆర్‌కెమూర్తి తదితరులు పాల్గొన్నారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, కంటెంజెంట్, టైంస్కేల్ తదితర పేర్లతో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయడంలో నిర్లక్ష్యం తగదన్నారు. అనంతపురంలో లలితకళా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకు డప్పు వాయిద్యాల నడుమ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ధర్నా చేసి డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. తిరుపతిలో టిటిడి పరిపాలనా భవనం నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించి పాత మున్సిపల్ ఆఫీసు వద్ద ధర్నా చేశారు. టిటిడి ఎఫ్‌ఎంఎస్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అల్లూరి జిల్లా జికె.వీధి మండలంలో ఎపి జెన్‌కో సీలేరు కాంప్లెక్స్‌లోని కాంట్రాక్ట్ కార్మికులు చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. పాడేరులో ఐటిడిఎ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద కార్మికులు ధర్నా చేశారు. శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, పార్వతీపురం, శ్రీకాకుళం, చిత్తూరు, కాకినాడ, భీమవరం, ఒంగోలు, కడప, అన్నమయ్య, గుంటూరు కలెక్టరేట్ల వద్ద, రాజమహేంద్రరంలో సబ్ కలెక్టరేట్ వద్ద, నెల్లూరులో విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, అనకాపల్లిలో ఆర్‌డిఒ కార్యాలయం ధర్నా నిర్వహించారు.

సిట్ సుదీర్ఘ విచారణ

- తిరుమలలో పోటు, మార్కెటింగ్ విభాగాల పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

కల్తీ నెయ్యి వ్యవహారంపై విచారణను సిట్ వేగవంతం చేసింది. తిరుమలలోని పోటు, మార్కెటింగ్, ల్యాబ్‌లను సిట్ చీఫ్ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఆధ్వర్యంలో సిట్ బృందం సోమవారం ఆరు గంటల పాటు సుదీర్ఘంగా పరిశీలించింది. పోటు, ల్యాబ్ కార్మికులను, మార్కెటింగ్ విభాగ అధికారులను విచారించింది. చెన్నై దిండిగల్ నుంచి సరఫరా చేసిన ఎఆర్ డెయిరీ నెయ్యిని పరిశీలించింది. నెయ్యి తిరుమలకు ఎలా వస్తుంది? ఏయే ప్రాంతాల్లో తనిఖీ చేస్తారు? మంచి నెయ్యి అనే సర్టిఫికెట్ ఎక్కడ ఇస్తారు? అనే వివరాలు సేకరించింది. ప్రస్తుతం శ్రీవారి లడ్డూ వినియోగానికి ఢిల్లీ నుంచి తెప్పిస్తున్న 'ఆల్ఫా మిల్క్ ఫుడ్స్, కెఎంఎఫ్ నందిని కంపెనీలు' పంపిన ట్యాంకర్లలోని నెయ్యిని ల్యాబ్‌ల్లో పరిశీలించింది. లడ్డుకు వాడే శనగపిండి, యాలకులు, కలకండ, చక్కెర, నూనె నాణ్యతను చూసింది. శ్రీవారి అన్నప్రసాదాలకు వాడే పొంగలి, దద్దోజనం, చక్కెర పొంగళి, మిరియాల పొంగలి తదితర ప్రసాదాలకు వాడే వస్తువులకు సరఫరా ఎక్కడి నుంచి జరుగుతోంది? టిటిడికి ఏ ధరకు ఇస్తున్నారు? పదేళ్ల క్రితం ఎంతకు కొనేవారు? ఐదేళ్ల క్రితం ధర ఎంత? ప్రస్తుతం ఎంత అనే వివరాలను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. సాయంత్రం పోటు కార్మికులను సిట్ బృందం విచారించింది. ఈ బృందంలో కడప ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, తిరుపతి అదనపు డిఎస్‌పి వెంకట్రావు తదితరులు ఉన్నారు.

తిరుమలలో నెయ్యి ట్యాంకర్‌ను పరిశీలిస్తున్న సిట్ బృందం

ఎఆర్ డెయిరీ ఎండి ముందస్తు బెయిల్ పిటిషన్

తిరుమల ఈస్టులో ఎఆర్ డెయిరీపై కేసు నమోదు కావడంతో ఆ సంస్థ ఎండి రాజశేఖరన్ సోమవారం హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అరెస్టుతో పాటు ఎలాంటి తొందరపాటు చర్యలు తనపై తీసుకోవద్దని కోర్టును అభ్యర్థించారు. తన నుంచి ఎలాంటి వివరాలు తీసుకోకుండానే తిరుపతి ఈస్టు పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు.

లడ్డూపై అసత్యాలు ప్రచారం : కరుణాకర్‌రెడ్డి, రోజా

తిరుమల లడ్డుపై రాష్ట్ర ముఖ్యమంత్రి అసత్య ప్రచారాలు చేశారని, సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో చంద్రబాబు రాజకీయం అర్థమయ్యిందని టిటిడి బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఓ ఆడియో విడుదల చేశారు. ఇఒ చెప్పిన మాటలకు భిన్నంగా జంతువుల కొవ్వు వాడారని ముఖ్యమంత్రి ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. చంద్రబాబు వేసిన 'సిట్' (ఆయన సిట్ అండ్ సిట్.. స్టాండ్ అండే స్టాండ్) పై తమకు ఏ మాత్రం నమ్మకం లేదని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో సుప్రీం కలుగజేసుకుని విచారణ జరిపించాలని ఆమె కోరారు.

వెలిగొండ నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసిస్తూ వ్యకాస ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా మార్కాపురం కోర్టు సెంటర్‌లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... వెలిగొండ ప్రాజెక్టును అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల వాగ్దానాలుగా వాడుకున్నాయని విమర్శించారు. టిడిపి కూటమి కూడా వాగ్దానం ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ ప్రకటించాలని, ప్రభుత్వ పరంగా సమస్యలన్నింటినీ గుర్తించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దళిత నేతలపై నిర్బంధం

- కెవిపిఎస్ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని అడ్డుకున్న పోలీసులు
- పలువురు నేతల హౌస్ అరెస్టు

ప్రజాశక్తి - భీమవరం

దళిత సంఘాల నేతలపై పోలీసులు నిర్బంధం ప్రయోగించారు. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుకు వ్యతిరేకంగా చేపట్టిన రౌండ్‌టేబుల్ సమావేశాన్ని అడ్డుకునేందుకు ఆదివారం రాత్రి నుంచి దళిత నేతలను ఎక్కడికక్కడ గృహనిర్బంధం చేశారు. ఏలూరుపాడులో నాగేంద్రస్వామి విగ్రహానికి వెళ్లేదారికి అడ్డుగా ఉందనే పేరుతో అంబేద్కర్ ఫ్లెక్సీని స్వయంగా ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తొలగించడం, ఆపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో "అన్ని దళిత సంఘాలను కలుపుకుని రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహణకు కెవిపిఎస్ పిలుపునిచ్చింది. ఆదివారం రాత్రి నుంచి జిల్లావ్యాప్తంగా దళిత నేతల కోసం జల్లెడ పట్టారు. భీమవరం సిఐటియు కార్యాలయంలో ఉన్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి క్రాంతిబాబును సోమవారం అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న సిఐటియు నేతలు అడ్డుకోవడంతో వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం క్రాంతిబాబును అదుపులోకి తీసుకుని ఆయన స్వగ్రామం పాలకోడేరు మండలం మోగల్లు తీసుకెళ్లి అక్కడ గృహనిర్బంధం చేశారు. మాజీ ఎమ్మెల్యే, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు దిగుపాటి రాజగోపాల్‌ను పాలకొల్లులోని ఆయన ఇంట్లో, ఆచంటలో దళిత సంఘాల నేత నన్నేటి పుష్పరాజును, పాలకొల్లులో నల్లి రాజేష్‌ను గృహనిర్బంధంలో ఉంచారు. వీరందరినీ సోమవారం సాయంత్రం నాలుగు గంటల తర్వాత విడిచిపెట్టారు. ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని దళిత, ప్రజాసంఘాల నేతలు జిల్లా ఎస్‌పిని కలిసి వినతిపత్రం అందజేశారు.

పాలకొల్లులో రాజగోపాల్‌ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

నిర్బంధాల నడుమ సమావేశం

అక్రమ నిర్బంధాల నడుమ రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఫ్లెక్సీ పట్ల దురుసుగా వ్యవహరించడం సబబు కాదన్నారు. ఫ్లెక్సీ అడ్డువస్తే అధికారులకు ఆదేశాలివ్వాలని, లేదా సంబంధిత వ్యక్తులను పిలిపించి మాట్లాడాలని, అంతేగాని ప్రజాప్రతినిధి అలా వ్యవహరించడం సరికాదన్నారు. ఫ్లెక్సీ విషయంలో ఇప్పటికైనా ఎమ్మెల్యే తన పొరపాటును గుర్తించి, తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని కోరారు. మతాల ప్రస్తావన రాజ్యాంగ విరుద్ధమన్నారు. తక్షణం రఘురామకృష్ణంరాజు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే జిల్లావ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఏలూరులో కాల్'మనీ'..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరులో కాల్‌మనీ సామాన్య ప్రజానీకాన్ని పీల్చిపిప్పిచేస్తోంది. వారి బాధలు తట్టుకోలేక ఎమ్మెల్యే బడేటి చంటిని, పోలీసులను బాధితులు సోమవారం ఆశ్రయించారు. కాల్‌మనీ వ్యాపారి మేడపాటి సుధాకర్‌రెడ్డి, ఆయన అనుచరులపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల వివరాల మేరకు.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సుధాకర్‌రెడ్డి, ఆయన అనుచరులు మహ్మద్ అఖిల్ రెహమాన్, గూడవల్లి విద్యాసాగర్, రాజేష్, లావణ్య కాల్‌మనీ పేరుతో వేధిస్తున్నారు. రూ.25 వేలు అప్పు తీసుకుంటే వారానికి రూ.వెయ్యి వడ్డీ కట్టాలని, మంగళవారం సాయంత్రం ఏడు గంటలలోపు వడ్డీ కట్టకపోతే రెట్టింపు సొమ్ము కట్టాల్సి ఉంటుందని, ఎదురు ప్రశ్నించినా, వడ్డీ కట్టకపోయినా ఇంటికి వచ్చి భార్యను, పిల్లలను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఎస్‌పికి ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. 2019లో రూ.70 వేలు అప్పు తీసుకుని ఇప్పటి వరకూ రూ.12 లక్షలు కట్టానని చెబుతూ మైలవరపు నాగేశ్వర శర్మ తీవ్ర ఆవేదనకు గురయ్యారు. కాల్‌మనీ బాధితులంతా ఆదివార రాత్రి ఎమ్మెల్యే బడేటిని చంటి కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సోమవారం బాధితులతో కలిసి ఎస్‌పి ప్రతాప్ శివకిషోర్‌ను కలిసి ఫిర్యాదు చేయించారు. దాదాపు 30 మంది బాధితులు ఎస్‌పిని కలిసిన వారిలో ఉన్నారు.

ఘనంగా ముగిసిన భగత్ సింగ్ ఫెస్ట్

భగత్‌సింగ్, గాంధీ స్ఫూర్తితో డగ్స్ నిర్మూలనకు ఉద్యమిద్దాం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మత్తు పదార్థాలతో ఆనందం రాదు... విజ్ఞానం, వినోదంతో మెరుగైన ఆనందం అంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విజయనగరం గురజాడ కళాభారతి ఆవరణంలో నిర్వహించిన భగత్‌సింగ్ ఫెస్ట్ సోమవారం రాత్రి ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి కళాశాలలు, పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొని ఆట పాటలతో అలరించారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని తప్పెట గుళ్లతో శంకరరావు బృందం ఆడి, పాడి అలరించింది. రేలా రే రేలా కార్యక్రమం ద్వారా జానకిరామ్ బృందం దేశభక్తి గీతాలు, మన జానపద గీతాలు ఆలపించి అందులో ఉండే ఆనందాన్ని వివరించింది.

థింసా నృత్యం చేస్తున్న శృంగవరపుకోటకు చెందిన విద్యార్థులు

స్వాతంత్ర్య పోరాట యోధులైన గాంధీజీ, భగత్ సింగ్ చరిత్రను కనుమరుగు చేసేందుకు పాఠ్యాంశాల నుంచి వాటిని తొలగిస్తున్నారని, వారు అందించిన పోరాట స్ఫూర్తితో ఉపాధి అవకాశాల కోసం, నిరుద్యోగ యువతను డ్రగ్స్ నుంచి దూరం చేసే విధంగా పోరాటాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్ కోరారు. విశాఖ ఉక్కు ప్రయివేటు పరం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రానున్న కాలంలో ఎస్ఎఫ్ఐ నిర్వహించే పోరాట కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రామ్మోహన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.రాము, సిహెచ్ వెంకటేష్ తదితరులు మాట్లాడారు.

సిఎం పర్యటనలో ఆంక్షలు

- పార్టీలు, సంఘాలపై నిఘా
- అనుమతి కోరిన ఎస్‌పి
- జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా

ప్రజాశక్తి - అమరావతి

కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పుచ్చకాయలమాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు (మంగళవారం) పర్యటించనున్న సందర్భంగా ప్రజానీకంపై అధికారయంత్రాంగం అనేక ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే డ్వాక్రా సంఘాల మహిళలు, ఆర్‌పిలు, ఆఫీసు బేరర్లు ఎటువంటి ప్రదర్శనలు నిర్వహించకుండా చూడాలని సెర్ప్‌కు ఆదేశాలు జారీ అయ్యాయి. వివిధ ఇతర ప్రభుత్వ శాఖలకు కూడా ఈ తరహా ఉత్తర్వులు అందుతున్నాయి. విశ్వసనీయ సమాచారం ప్రకారం వివిధ పార్టీలు, సంఘాలు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రజా సమస్యలను లేవనెత్తే అవకాశంఉందని జిల్లా ఎస్‌పి, కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. ఇలా సమస్యలను తీసుకువెళ్లే వారి జాబితాలో ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఎస్‌పి చేర్చడం విశేషం. సిపిఎస్‌తో పాటు ఇతర సమస్యలను ప్రభుత్వ ఉద్యోగులు సిఎం దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని ఎస్‌పి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిసింది. వామపక్షాలు వాటి అనుబంధ సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలతో పాటు వైసిపి, మరికొన్ని కులసంఘాలు ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజా సమస్యలు లేవనెత్తే అవకాశం ఉందని కలెక్టర్ దృష్టికి జిల్లా ఎస్‌పి తీసుకువెళ్లినట్లు సమాచారం. వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు అమర్చడం, ఆర్‌టిసి బస్సు ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలతో పాటు రాయలసీమకు సంబంధించిన వివిధ సమస్యలపై వారు ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందచేయడంతో పాటు, నినాదాలు చేసే అవకాశం ఉన్నందున వారి కదలికలపై నిఘా పెట్టడంతో పాటు, ఇతర చర్యలు చేపట్టేందుకు అనుమతివ్వాలని కలెక్టర్‌ను ఎస్‌పి కోరినట్లు తెలిసింది.

ఎపిఇఆర్‌సి ప్రతిపాదనల కాపీలను ప్రదర్శిస్తున్న సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావు, డివి.కృష్ణ, డి.కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు

విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పెంపు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ నియంత్రణ మండలి పేరుతో రూ.7200 కోట్ల సర్దుబాటు ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు విమర్శించారు. 2022-23లో వినియోగించిన విద్యుత్‌పై అదనంగా సర్దుబాటు ఛార్జీల వసూలుపై ప్రతిపాదనకు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) బహిరంగ ప్రకటన విడుదల చేసిందని తెలిపారు. విజయవాడలోని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియాతో సమావేశంలో ఎపిఇఆర్‌సి ప్రతిపాదనల కాపీలను సిపిఎం నేతలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. సిపిడిసిఎల్ వారు యూనిట్‌కు ఒక్కో త్రైమాసికానికి రూ.3.27, రూ.1.50, రూ.1.47, రూ.0.45 చొప్పున, సిపిడిసిఎల్ వారు రూ.1.92, రూ.1.43, రూ.0.82, రూ.0.03 చొప్పున, ఇపిడిసిఎల్ వారు రూ.2.07, రూ.1.39, రూ.1.16, రూ.0.38 చొప్పున వసూలు చేయడానికి పెట్టిన ప్రతిపాదనలపై ఇఆర్‌సి బహిరంగ ప్రకటన ఇచ్చిందని తెలిపారు. అక్టోబర్ 14లోపు అభ్యంతరాలు తీసుకుని, 18న బహిరంగ విచారణ చేస్తామని మండలి ప్రకటించిందని వివరించారు. ఇది మొక్కుబడి తంతు మాత్రమేనని విమర్శించారు. 2014-19లో టిడిపి ప్రభుత్వ హయాంలోనూ, గత వైసిపి ప్రభుత్వ హయాంలోనూ వినియోగించుకున్న విద్యుత్‌పై సర్దుబాటు ఛార్జీల భారాన్ని మోపారని గుర్తుచేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, ఉన్న ఛార్జీలను తగ్గిస్తామని ప్రజలకు మాట ఇచ్చారని, ఇచ్చిన మాటపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సర్దుబాటు ఛార్జీల ప్రతిపాదనను పూర్తిగా రద్దు చేయాని డిమాండ్ చేశారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గసభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సిఎం క్షమాపణ చెప్పాలి: వెలంపల్లి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తిరుమల లడ్డూ ప్రసాదంపై సిఎం చంద్రబాబు చేసిన ప్రచారంపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలతోనైనా వాస్తవాలను ప్రజల ముందు వుంచుతూ క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లడ్డూ కల్తీ జరిగిందని ఎలాంటి ఆధారాల్లేకుండా ముఖ్యమంత్రి స్థాయిలో వున్న చంద్రబాబు మాట్లాడటం సరైంది కాదన్నారు. దేవుడిని రాజకీయంలోకి లాగొద్దంటూ సుప్రీంకోర్టు చురకలంటించిందని తెలిపారు. కేసు పెట్టకుండా, విచారణ చేయకుండా మాట్లాడటం తగదని అన్నారు. మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన అంశాలనే సుప్రీంకోర్టు ధ్రువీకరించిందన్నారు. లడ్డూ కల్తీపై సుప్రీంకోర్టు స్పందించిన తీరును ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు కనుసైగల్లో ఉండే సిట్ దర్యాప్తుపై తమకు నమ్మకం లేదని, విచారణను కూడా సుప్రీంకోర్టు చేయాలని కోరారు.

కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ నిర్వహించాలి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ధర్నాలో రామన్న

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను తక్షణమే ప్రారంభించి దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షలు నిర్వహించాలని, హోంగార్డు రిజర్వేషన్లు తగ్గించి పాత పద్ధతిలోనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ధర్నా చౌక్‌లో కానిస్టేబుల్ అభ్యర్థులందరూ డిఐఎఫ్ఐ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోలీసు కానిస్టేబుల్ నోటిఫికేషన్లో 95,208 మంది పోలీసు అభ్యర్థులు ప్రాథమిక పరీక్ష రాసి అర్హత సాధించారని తెలిపారు. వీరికి తర్వాత జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ రాత పరీక్షలు ఇప్పటి వరకూ నిర్వహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఏదైతే హోంగార్డులకు రిజర్వేషన్లు, సివిల్ 8 నుండి 15 శాతం, ఎపిపిఎస్‌సి 15 నుంచి 25 శాతానికి పెంచడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలిపారు. భవిష్యత్‌లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని అన్నారు. హోంగార్డులు తమ పోస్టులు తమకు కావాలని హైకోర్టుకు వెళ్లగా వారికి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. దీనివల్ల ఇంతకముందు పాత రిక్రూట్‌మెంట్లో స్పెషల్ రిక్రూట్‌మెంట్లో రిజర్వేషన్లకు కేటాయించిన పోస్టుల్లో అర్హత సాధించిన వారికి ఇచ్చి మిగిలినవి జనరల్ అభ్యర్థులకు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఈ తీర్పు వల్ల అది సాధ్యం కాదని, గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లో హోంగార్డు రిజర్వేషన్లు పెంచడం వల్ల జనరల్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందని భావించి మార్కులతో సంబంధం లేకుండా తీసుకోవాలని ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేశారని తెలిపారు. దాదాపు నాలుగు వాయిదాలు జరిగినప్పటికీ ఈ కేసును గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రెండు సంవత్సరాలు కాలయాపన జరిగిందన్నారు. దీనివల్ల పోలీసు అభ్యర్థులు పూర్తిగా నష్టపోయారని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం న్యాయం చేస్తుందనుకున్నా తరువాత పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం కూడా విచారణకు హాజరుకావడం లేదని వివరించారు. యువగళం పాదయాత్రలో కానిస్టేబుళ్ల అభ్యర్థులకు న్యాయం చేస్తామని హామీనిచ్చినా అమలు చేయలేదని పేర్కొన్నారు. అలాగే టిడిపి కార్యాలయంలో రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కూ వినతిపత్రం ఇచ్చామని పేర్కొన్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రాము అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, కృష్ణ, అభ్యర్థులు నాగార్జున, కిరణ్, శ్రీనునాయక్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఇ-వేలం ప్రకటన
వరదబారిన పడిన రెడీమేడ్ గార్మెంట్స్

ఆసక్తిగల కొనుగోలుదారులు "వరదబారిని పడిన రెడీమేడ్ గార్మెంట్స్" యొక్క డిస్పోజల్ కొరకు ఇ-వేలంలో పాల్గొనుటకు ఆహ్వానించబడుచున్నవి. **మెసర్స్ ఇషా ఫ్యాషన్స్ & మెసర్స్ రామలక్ష్మణ క్లాత్ స్టోర్స్** కు చెందిన మరియు సదరు సాల్వేజ్‌ను "ఎక్కడ ఏది, ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" మరియు "నో కాంప్లైంట్" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. **మెసర్స్ ఇషా ఫ్యాషన్స్**, 11/47-48-ఎ, చెమ్మనగిరిపేట, చల్లారాస్త సెంటర్, వేణుగోపాల్ స్వామి టెంపుల్ ఎదురుగా, మచిలీపట్నం-521001 మరియు **మెసర్స్ రామలక్ష్మణ క్లాత్ స్టోర్స్**, గ్రౌండ్ బజార్, 11/549-11/550, క్లాత్ బాజారు, మచిలీపట్నం, ఆం.ప్ర.-521001 వద్ద **01.10.24 నుండి 10.10.24** మధ్య **ఉ॥ 10గం.ల నుండి సా॥ 5గం.ల** మధ్య సదరు మెటీరియల్స్‌ను పరిశీలించవచ్చును. పరిశీలించుట కొరకు దయచేసి సంప్రదించండి: **శ్రీసాయి కృష్ణ తేజ, 8985355123.**

ఇ-వేలం 11.10.24న నిర్వహించబడుతుంది

ఇ-వేలం నియమాలు & షరతులు కలిగియున్న ఫారం పొందుటకు, దయచేసి సంప్రదించండి : **మిస్ ధనశ్రీ భండారి, 84540 67352** వద్ద, లేదా వెబ్‌సైట్ https://www.sealthedeal.co.in/. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

వేలందారులు : 148, పాకెట్ సి2, సెక్టార్ 5, రోహిణి, ఢిల్లీ-110085 వద్దగల రిజిస్టర్డు ఆఫీసు వద్ద డీల్ ది సీల్.

ఫారం & ధరావత్తుకు డిమాండ్ డ్రాఫ్ట్ దాఖలుచేయు చివరి తేది 10.10.24.

హామీలు అమలు చేయండి

- మంత్రి సంధ్యారాణికి ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వినతి

ప్రజాశక్తి- సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా)

రాష్ట్రంలో అంగన్‌వాడీలకు ఎన్నికలకు ముందు, ఎన్నికల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావమ్మ కోరారు. ఈ మేరకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికి అంగన్‌వాడీ ప్రతినిధులతో కలిసి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బరావమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో 42 రోజుల సమ్మె సందర్భంలో అంగీకరించిన అంశాలు అమలు చేయాలని, మినిట్స్ కాపీ ఆధారంగా పెండింగ్‌లో ఉన్న జిఒలు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ యూనియన్‌తో చర్చించి అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలని, రాష్ట్రంలోని అన్ని మినీ సెంటర్లనూ మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జిఒ ఇవ్వాలని, ప్రీస్కూల్ పిల్లలకూ తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని, ఐదేళ్లలోపు పిల్లలందరూ అంగన్‌వాడీ సెంటర్లలో ఉండేలా ఇఒ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కార ఖర్చుల కింద రూ.20 వేలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, సమ్మె కాలంలో చనిపోయిన వారికి కూడా దీనిని అమలు చేయాలని, అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణకు అమలు చేస్తున్న నాలుగు యాప్‌లను ఒకే యాప్‌గా మార్పు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, కొన్ని సమస్యలపై అధికారులతో ఇప్పటికే చర్చించామని, నవంబర్లో యూనియన్లతో కూడా చర్చించి మిగిలిన వాటిని బడ్జెట్ సమావేశాలు ముందు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిని కలసిన వారిలో యూనియన్ జిల్లా కార్యదర్శి జి జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు శశికళ తదితరులు ఉన్నారు.

మంత్రి సంధ్యారాణికి వినతిపత్రం అందిస్తున్న సుబ్బరావమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు

RAYADURG MUNICIPALITY

e-Procurement tender Notice

Tender Notice No. 13/234/2024/E1 to 16/234/2024/E1, Date:01.10.2024

Name of scheme	State Finance Commission Grant & General Funds
No.of Works	4 Nos
Total Estimated Amount	125.23 Lakhs
Bid Document download starting date	01.10.2024 10.00 AM
Name and Address of Concerned Officer	Municipal Commissioner,Rayadurg Municipality, Cell: 9849905858

Further details can be seen @ e-Procurement market place at https://tender.apeprocurement.gov.in

Sd/-Commissioner
Rayadurg Municipality

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A,
Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **05.10.2024** న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **# Door No. 26-25-29, 1st Floor, Gnavoluvari Street, Gandhi Nagar, BRTS Junction, Vijayawda - 520003**. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

PORANKI ARVOG BRANCH : PORA-28006. VIJAYWADA ARVOG BRANCH : VIJA-57711, VIJA-54690, VIJA-19643, VIJA-81444, VIJA-83166, VIJA-51596, VIJA-47692, VIJA-86035, VIJA-59957, VIJA-72494, VIJA-36430, VIJA-45096, VIJA-86607, VIJA-31202, VIJA-60359.

More Details, Please Contact :
Arja Vara Prasad, Mob.: 9246750550

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

నిర్మాణ పనులకు నిధుల కొరత

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రంలో నిర్మాణ పనులకు నిధుల కొరత వేధిస్తోంది. రెవెన్యూ వ్యయానికి నిధులు సమకూరుస్తున్న ఆర్థికశాఖ పెట్టుబడి వ్యయానికి మాత్రం నిధులను సర్దుబాటు చేయలేకపోతోంది. దీంతో కేవలం చిన్న చిన్న పనులను మాత్రమే నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఆర్థిక భారం లేని చిన్నచిన్న పనులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. భారీగా నిధులు వెచ్చించాల్సిన రహదారుల నిర్మాణం, నీటిపారుదల రంగం, వైద్య, విద్య వంటి రంగాల్లో చేపట్టాల్సిన పనులకు నిధుల కొరత నెలకొంది. ఆయా శాఖల నుంచి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు వస్తున్నప్పటికీ ఆర్థికశాఖ నుంచి క్లియరెన్సులు రావడం లేదని సమాచారం. గడచిన ఐదు నెలలుగా భారీగా రెవెన్యూ వ్యయానికి నిధులు కేటాయిస్తున్న ఆర్థికశాఖ పెట్టుబడి వ్యయానికి మాత్రం నిధుల కేటాయింపు అంతంతమాత్రంగానే చేస్తోంది. కీలకమైన రోడ్లు, ఇరిగేషన్, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు జీతభత్యాలకు మాత్రమే నిధులు కేటాయిస్తున్నట్లు సమాచారం. ఈ శాఖలకు ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలల్లో కేవలం 3,200 కోట్లు మాత్రమే పనులకు కేటాయించారు. ఇదే గతేడాది అయితే 15,600 కోట్ల వరకు ఖర్చు చేయడం గమనార్హం.

కేంద్ర నిధులపైనా ఆశలన్నీ

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు, నిర్మాణ పనులకు నిధుల లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్న నేపథ్యంలో కేంద్రం నుంచి వచ్చే నిధులపైనా రాష్ట్ర అధికారులు ఆశలు పెంచుకుంటున్నారు. ప్రధానంగా నీటిపారు దల, రోడ్లకు సంబంధించి కేంద్ర నిధులు ఎక్కువగా సంపాదించు కునేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. దీనికోసం హస్తినకు తరచూ వెళ్లాలని కూడా నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

సిఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనరు సత్యనారాయణ తదితరులు

దేవీ నవరాత్రి ఉత్సవాలకు సిఎం చంద్రబాబుకు ఆహ్వానం

- దేవాదాయశాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అక్టోబరు 3 నుంచి జరగనున్న దేవీ నవరాత్రి ఉత్సవాలకు (దసరా) సిఎం చంద్రబాబు, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర దేవాదాయశాఖ ఆహ్వానించింది. సిఎంను సోమవారం కలిసి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందించిన వారిలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ కమిషనరు సత్యనారాయణ, కనకదుర్గమ్మ, శ్రీశైలం ఆలయాల ఇఒలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల నుంచి తీసుకొచ్చిన ప్రసాదాలను ముఖ్యమంత్రికి అందజేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate — A Government of India Undertaking
బకింగ్‌హామ్‌పేట బ్రాంచ్ (13341)
విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా-520002.
✆ 0866-2574718, 9440905153

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
(1). శ్రీమతి పడిదాపు వెంకట లక్ష్మి, భర్త: ఎం. కిషోర్ బాబు, ఫ్లాట్ నెం. 310, ఫేజ్-2, ప్రజయ్ [illegible]
(2). శ్రీమతి పడిదాపు వెంకట లక్ష్మి, భర్త: ఎం. కిషోర్ బాబు, ఫ్లాట్ నెం. 103, [illegible]
(3). శ్రీ మనిమన్యు కిషోర్ బాబు, తండ్రి: ఎం.ఎం.ఎం. రామా రావు, [illegible]
(4). శ్రీ మనిమన్యు కిషోర్ బాబు, తండ్రి: ఎం.ఎం.ఎం. రామా రావు, ఫ్లాట్ నెం. 103, [illegible]

[illegible]

లోన్ స్వభావం & అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	బకాయి మొత్తం	వడ్డీ రేటు
PMAY హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160000002580	రూ. 20,00,000/- తేదీ: 29-01-2021	రూ. 18,77,935/-	11.70%

[illegible]

తనఖా / తాకట్టు ఉంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

[illegible] ప్లింత్ ఏరియా 960 చ॥అ॥ (ఉమ్మడి ఏరియాలు కలుపుకొని), 70 చ॥అ॥ కారు పార్కింగ్ ఏరియా గల **ఫ్లాట్ నెం. 103. ప్లాటు హద్దులు:** తూర్పు: 33'వెడల్పు పంచాయితీ బజారు 34'9", దక్షిణం: వి.వి.ఎస్. మల్లిఖార్జున రావు ఆస్తి 88'0", పడమర: బొంప్పన వెంకటేశ్వరరావు ఆస్తి 35'9", ఉత్తరం: వేల్పుల రత్తయ్య ఆస్తి 88'0". **ఫ్లాట్ నెం.103 హద్దులు:** తూర్పు: మెట్లు మరియు ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం. టైటిల్ హోల్డర్: **శ్రీమతి పడిదాపు వెంకట లక్ష్మి.**

తేది: 24.09.2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HLLAVJW00509723 1. నాగేశ్వర రావు తెలగనేడి [illegible] 2. [illegible] 3. [illegible]	డోర్ నం. 1-34-216, ప్లాట్ నం. 238, ఎల్.పి. నం. 23/78, డోర్ నం. 296/బి, 298, పాత ఎసెస్‌మెంట్ నం. 257, కొత్త ఎసెస్‌మెంట్ నం. 1021000490, [illegible]	03.09.2024	10.09.2024 నాటికి రూ. 39,88,852.62/- (ముప్ఫై తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల [illegible])

[illegible]

అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి."
సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ కోసం
అధీకృత అధికారి
స్థలం : గుంటూరు

వీసా అప్లికేషన్ సెంటర్ ఏర్పాటుకు కృషి

- యుఎస్ కాన్సులేట్ ప్రతినిధులతో హోంమంత్రి అనిత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వీసా అప్లికేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరారు. హైదరాబాద్‌లోని యుఎస్ కాన్సులేట్ కార్యాలయానికి ఆమె వెళ్లి అక్కడి ప్రతినిధులతో సోమవారం సమావేశమయ్యారు. అమెరికా దౌత్య కార్యాలయ అధికారులైన పొలిటికల్ ఎకనమిక్ చీఫ్ ఫ్రాంక్ టల్లుటో, రీజనల్ సెక్యూరిటీ ఆఫీసర్ కలే నందుకు రాష్ట్ర పరిస్థితులను వివరించారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లే వారి సంఖ్య ఆంధ్రప్రదేశ్‌లో బాగా పెరిగిందని తెలిపారు. అమెరికా వెళ్లాలనుకునే వారి వీసా ఇంటర్వ్యూ నిరీక్షణ సమయం ఎక్కువగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే పర్యాటకులు, పారిశ్రామికవేత్తలు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోనే వీసా అప్లికేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. అలాగే అమెరికా అభివృద్ధిలో తెలుగు ప్రజల పాత్ర, ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. సులభతరమైన వీసా విధానానికి గల మరిన్ని అవకాశాలు సహా వీసా సెంటర్ ఏర్పాటుపై పరిశీలిస్తామని యుఎస్ రాయబార కార్యాలయ ప్రతినిధులు.. హోంమంత్రి అనితకు హామీ ఇచ్చారు.

ఆర్‌టిసి ఉద్యోగులకు పరిమితిలేని గ్రాట్యూటీ చెల్లించాలి : ఎన్‌ఎంయు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిపిటిడిలో రిటైర్డు అయిన, రిటైర్డు కాబోతున్న ఆర్‌టిసి ఉద్యోగులకు జిఓ నెంబరు 113 నిబంధనల ప్రకారం పరిమితిలేని గ్రాట్యూటీ చెల్లించాలని ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ కోరింది. ఈ మేరకు రాష్ట్ర డైరెక్టరు ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్స్‌కు ఎన్‌ఎంయు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పివి రమణారెడ్డి, వై శ్రీనివాసరావు సోమవారం నాడు వినతిపత్రం అందజేశారు. ఇపిఎఫ్ 95లో వున్న ఉద్యోగులకు పూర్తిస్థాయిలో పరిమితిలేని జిపిఎఫ్‌ను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 113 జిఓ ఇచ్చినా అధికారులు రూ.16 లక్షలకు మించి చెల్లించడం లేదని తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తిస్థాయి గ్రాట్యూటీని ఆర్‌టిసిలో అమలు చేయాలని కోరారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్
అన్సారీ నగర్, న్యూఢిల్లీ-110029
Adv.No.ICMR/Sc-C & D(Non-Med)/IPR/3/2024-Pers.
సైంటిఫిక్ ఉద్యోగాల కోసం రిక్రూట్‌మెంట్ నోటీసు

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR), డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్, హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అటానమస్ ఆర్గనైజేషన్, పే మ్యాట్రిక్స్ (రూ.67,700-2,08,700) లెవల్ 11లో ఒక (01) సైంటిస్ట్-సి (నాన్-మెడికల్) ఖాళీని పూరించడానికి & 12 లెవెల్‌లో సైంటిస్ట్-డి (నాన్-మెడికల్) ఒకటి (01) ఖాళీని భర్తీ చేయడానికి పే మ్యాట్రిక్స్‌లోని (రూ.78,800-రూ.2,09,200) (7వ సిపిసి స్కేల్)ఖాళీని భర్తీ చేయడానికి ఆన్‌లైన్ దరఖాస్తు(ల)ను ఆహ్వానిస్తోంది మరియు కౌన్సిల్ కింద ఆల్ ఇండియా బదిలీ బాధ్యతతో న్యూఢిల్లీలోని ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (ఐపిఆర్) యూనిట్, ఐసిఎంఆర్‌లో పోస్టింగ్ కోసం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కింద రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం కోసం ఐసిఎంఆర్ ఉద్యోగులకు అనుమతించదగిన సాధారణ అలవెన్సులు ఉంటాయి.
ముందుగా పేర్కొన్న ఖాళీల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ:16.09.2024, దీనిని 30.09.2024 వరకు పొడిగించబడింది, అవసరమైన అర్హతలలో సవరణలు ఐసిఎంఆకనెర్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న 5 సెప్టెంబర్, 2024 నాటి సవరణలో చూడవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 15 అక్టోబర్, 2024 సా.5.30 గంటల వరకు పొడిగించాలని కాంపిటెంట్ అథారిటీ ఇప్పుడు నిర్ణయించింది.
వివరణాత్మక ప్రకటన & సవరణ కోసం, దయచేసి ఐసిఎంఆర్ వెబ్‌సైట్: www.icmr.gov.in లేదా https://recruit.icmr.org.in ను సందర్శించండి.

CBC-17152/11/0024/2425

ANANTAPURAMU MUNICIPAL CORPORATION
e-PROCUREMENT - TENDER NOTICE.

1.	Tender Notice No.	101/2024-25/ to 115/2024-25/15th FC/NCAP/ General Funds/SE/EE
2.	Scope of Work	Llaying of CC Roads & Drains, Maintenance of Wireless Sets, Installation of CC Cameras. Engaging Drone Camera, Repairs & Maintenance of Office, Development of Greenary & etc,
3.	No. of Works	15Nos.
3.	Estimate Cost Ranging	Rs. 2.00 Lakhs - 82.00 Lakhs

Note: The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner
Anantapuramu Municipal Corporation

ఇ-వేలం విక్రయ నోటీసు
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్ : U67100MH2007PLC174759
నమోదిత కార్యాలయం : ఈడెల్‌వీస్ హౌస్, ఒయఫ్‌యఫ్ సి.ఎస్.టి రోడ్, కలిన, ముంబాయి 400 098

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6) నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.

సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఆర్థిక సౌకర్యాలు అందించిన కాలమ్‌లో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీ హోదాలో **ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్** కి కేటాయించబడ్డాయి. [illegible] ఆ ఇఎఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాలో, క్రింద పేర్కొన్న స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్‌ను సర్ఫేసీ యాక్ట్ మరియు నిబంధనల క్రింద 13(4) కింద స్వాధీనం చేసుకుంది. 15 రోజుల నోటీసు దీని ద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారు(లు)కి ఇవ్వబడింది, క్రింద వివరించిన స్థిరమైన సెక్యూర్డ్ అసెట్స్, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి అనుకూలంగా తనఖా పెట్టబడ్డాయి, దాని భౌతిక స్వాధీనాన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) తీసుకున్నారు. "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ఆధారంగా రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఎఆర్‌సి ద్వారా స్వీకరించబడిన ఏదైనా డబ్బు కోసం తీసివేయబడిన తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు / ఖర్చులతో పాటు ఇఎఆర్‌సి కారణంగా దిగువ పేర్కొన్న మొత్తాలను తిరిగి పొందడం కోసం. ప్రతి ఆస్తికి రిజర్వ్ ధర మరియు బయానా మొత్తం క్రింద పేర్కొనబడ్డాయి.

వేలానికి ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్ వివరాలు :

క్ర సం.	లోన్ ఎకౌంట్ నెం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేర్లు	ట్రస్ట్ పేరు	బ్యాంక్ పేరు మరియు శాఖ, అకౌంట్ నం. మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్	26-09-2024 నాటికి మొత్తం రుణ బకాయిలు ఐఎన్ఆర్	రిజర్వ్ ధర (రూ.లో)	బయానా (ఇఎమ్‌డి) లో	వేలం యొక్క తేదీ మరియు సమయం	స్వాధీనతా రకం
1.	H443HHL0174229, H443HLT0183034, H443VPL0183728	1) శ్రీ గంట కేశవరావు ("రుణగ్రహీత") 2) శ్రీమతి గంట దుర్గా ("సహ-రుణగ్రహీత")	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 422	ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, నారిమన్ పాయింట్, 000405124814, ICIC0000004	Rs. 43,44,414.81	Rs. 24,00,000/-	Rs. 2,40,000/-	23-10-2024 at 3:00 PM	భౌతికం

తనఖా పెట్టిన ఆస్తి వివరాలు : గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్ఆర్ఓ, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామం వద్ద ఉన్న సర్వే నం.169/1, 169/1ఎ లో విస్తీర్ణం 209 చ.గ.లు. అవిభక్త వాటా పరిధి 34.83 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : 20 అ.లు. వెడల్పు రోడ్డు, దక్షిణం : మునసం నిర్మల కుమారి ఆస్తి, పడమర : తాడిబోయిన వెంకటేశ్వర్‌రావు ఆస్తి, ఉత్తరం : బత్తుల కనకదుర్గా ఆస్తి. శ్రీ పద్మజా రెసిడెన్సీ యొక్క రెండవ అంతస్తులో ఫ్లాట్ నం.301 తో ప్లింత్ ఏరియా 925 చ.అ.లు. కామన్ ఏరియా, పార్కింగ్ ఏరియా 100 చ.అ.లు. మరియు పైన పేర్కొన్న సైట్‌లోని నిర్మాణం ఉన్న **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మెట్లు, లిఫ్ట్, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **పడమర :** ఓపెన్ టుస్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం :

1.	అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) పైన పేర్కొన్న విధంగా ట్రస్ట్ పేరుకు అనుకూలంగా డ్రా చేయబడతాయి మరియు ముంబైలో చెల్లించబడతాయి.	
2.	ఇఎమ్‌డి సమర్పణ చివరి తేదీ	వేలం తేదీకి 1 రోజు ముందు స్వీకరించబడింది
3.	బిడ్ల సమర్పణ కొరకు స్థలం	ఈడల్‌వీస్ హౌస్, ముంబై వద్ద
4.	వేలం స్థలం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5.	టోల్ ఫ్రీ నంబర్	18002666540
6.	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	ముందస్తు నియామకం ప్రకారం

విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు, దయచేసి ఇఎఆర్‌సి వెబ్‌సైటలో అందించిన లింక్‌ను https://auction.edelweissarc.in చూడండి.

ప్రదేశం : ముంబై
తేదీ : 26.09.2024
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

Edelweiss Asset Reconstruction

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HLLAVJW00506022 1. [illegible] 2. [illegible] 3. [illegible] 4. [illegible] 5. [illegible]	మొఘల్‌రాజపురం రెవెన్యూ ఏరియా, వెంకటేశ్వరపురం, లబ్బీపేట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఎన్.టి.ఎస్. నం. [illegible]	03.09.2024	10.09.2024 నాటికి రూ. 1,40,55,432.89/- (ఒక [illegible])

[illegible]

ఇండియాబుల్స్ కమర్షియల్ క్రెడిట్ లిమిటెడ్ కోసం
అధీకృత అధికారి
స్థలం : విజయవాడ

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A,
Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం **05.10.2024**న **10:00** గంటలకు **Finkurve Financial Services Limited** లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం **Augmont Gold For All, RSR Associates, D. No. : 5-37-52/A, 1st Floor, RCC Building, 4/7 Brodipet, Ward-39, Guntur - 522002.** వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

RSR ASSOCIATE ARVOG F :
RSRA-37524, RSRA-40026, RSRA-59529.

For More Details, Contact : Raju, Mobile : 9701920907

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం : 503 మరియు 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్డు, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా(ఇ), ముంబాయి-400 051, ఎమ్.హెచ్.
నమోదిత కార్యాలయం : మెగ్ టవర్స్, 3వ అంతస్తు, పాత నం.307, కొత్త నం.165, పూనమల్లె హై రోడ్, మదురవోయల్, చెన్నై-600 095.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ("ది రూల్స్") యొక్క నిబంధనల క్రింద

రూల్ 3తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద అధికారాలను అధ్యాయనం చేస్తూ మరియు **చట్టం క్రింద ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకపై "ఎస్ఎమ్‌హెచ్ఎఫ్‌సి" గా సూచించబడుతుంది) యొక్క అధికృత అధికారి అయిన దిగువ సంతకందారుడు, సదరు నోటీసు యొక్క స్వీకరణ తేది నుండి **60 రోజులలోపట** సంబంధిత నోటీసు(లు)లో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీత(లు)ను చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీచేసినారు. దిగువసంతకందారుడు న్యాయంగా నమ్మదగినది ఏమనగా రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(లు) అందుకోకుండా తప్పించుకుంటున్నారు, అందువల్ల రూల్స్ ప్రకారం సంతకంపెట్టి మరియు ప్రచురించడం ద్వారా నోటీసు ప్రభావం చూపుతుంది. డిమాండ్ నోటీసు(ల) విషయాలు దిగువన సంగ్రహించబడినాయి :

క్ర సం.	లోన్ అకౌంట్ నంబరు మరియు రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు	సెక్యూర్డ్ అసెట్స్ / తనఖా ఆస్తి వివరణ	సెక్షన్ 13(2) డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం బకాయి
1	ఎల్ఎఎన్ : 605738011430924 1. చట్టు సామ్రాజ్యం (చట్టు శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసుల ద్వారా ప్రాతినిధ్యం), భర్త. లేట్ శ్రీనివాసరావు, తండ్రి. నాగభూషణం బుద్ధవరపు 2. చట్టు ఫణికుమార్ (చట్టు శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసుల ద్వారా ప్రాతినిధ్యం), తండ్రి. లేట్ శ్రీనివాసరావు 3. చట్టు నాగలత (చట్టు శ్రీనివాసరావు యొక్క చట్టపరమైన వారసుల ద్వారా ప్రాతినిధ్యం), [illegible]	షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, తాడికొండ ఉపజిల్లా మరియు మండలం, కంతేరు గ్రామ పంచాయతీ ఏరియాలో ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.148/1 భాగం విస్తీర్ణం 3157-8 చ.గ.లు. లేదా 2640.33 చ.మీ.లు. భవ్య ఫార్ట్యూన్ డైమండ్ అపార్టుమెంట్ మరియు **హద్దులు : ఉత్తరం :** వాసిరెడ్డి జయరామయ్య మరియు వెలగకు చెందిన ఆస్తి, **దక్షిణం :** కొప్పురావూరు డో.నం.1 పోలిమేర డొంక, **తూర్పు :** ఇతరుల సైట్ అమ్మబడిన కొట్టె సాంబశివరావు రావు, **పడమర :** ఇతరుల సైట్‌కు అమ్మబడిన వాసిరెడ్డి జయరామయ్య. ఈ సరిహద్దుల పరిధి అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలిచే పరిధి 45.7563 చ.గ.లు. లేదా 38.2567 చ.మీ.లు. బయట 3157.8 చ.గ.లు. లేదా 2640.33 చ.మీ.లు. **షెడ్యూల్-బి :** ఎ-షెడ్యూల్ సైట్ లో నిర్మించబడిన **"భవ్య ఫార్ట్యూన్ డైమండ్"** అపార్టుమెంటులోని ఒకటవ [illegible]	24.09.2024, రూ. 29,55,777/- (ఇరవై తొమ్మిది లక్షల యాభై ఐదు వేల ఏడు వందల డెభై ఏడు రూపాయలు మాత్రమే) 24.09.2024 [illegible] 05.08.2024

[illegible]

సం/- అధీకృత అధికారి,
ఎస్ఎమ్ఎఫ్‌జి ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
(గతంలో ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
ప్రదేశం : గుంటూరు / ఆంధ్రప్రదేశ్
తేదీ : 24.09.2024

సంపాదకీయం

వ్యవస్థీకృత అవినీతి

ఎన్నికల బాండ్ల వ్యవహారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బిజెపి జాతీయ, కర్ణాటక రాష్ట్ర సీనియర్ నేతలపై బెంగళూరులో శనివారం నమోదైన కేసు బిజెపి వ్యవస్థీకృత అవినీతికి మచ్చుతునక. నిర్మలమ్మ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.)తో పారిశ్రామికవేత్తలను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపికి నిధులు సమకూర్చారన్నది అభియోగం. దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసు నమోదు వెనుక జనధికార సంఘర్ష పరిషత్‌కు చెందిన ఆదర్శ్ ఆర్ అయ్యర్ మడమ తిప్పని పోరాటం చెప్పుకోతగ్గది. ఈ ఏడాది మార్చి 30న తిలక్‌నగర్ పోలీసులను ఆయన ఆశ్రయించగా పట్టించుకోలేదు. బెంగళూరు సౌత్ డిసిపి దగ్గరకెళ్లినా ఫలితం లేదు. దాంతో ఎంపిలు, ఎంఎల్‌ఎలపై క్రిమినల్ కేసుల కోసం కర్ణాటకలో ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానంలో ఏప్రిల్‌లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ఎఫ్‌ఐఆర్ నమోదుకు కోర్టు శుక్రవారం ఆదేశించిచడంతో అదే తిలక్‌నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేయాల్సి వచ్చింది. కేసులో మొదటి నిందితులు (ఎ1) నిర్మలా సీతారామన్ కాగా ఎ2 ఇ.డి., ఎ3 బిజెపి కేంద్ర పదాధికారులు, ఎ4 బిజెపి కర్ణాటక రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నళిన్ కుమార్ కటీల్, ఎ5 ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర, ఎ6 రాష్ట్ర బిజెపి పదాధికారులు. నిందితుల జాబితాలో కేంద్ర మంత్రి జెపి నడ్డా పేరు కూడా ఉందని బయటికొచ్చింది.

కేంద్రంలో బిజెపి పాలనలోకొచ్చాక కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయాలకు ఎంతగా బరితెగించి వాడుకుంటున్నారో చూస్తున్నాం. సిబిఐ, ఇడి వంటి వాటిని ప్రయోగించి ప్రత్యర్థి పార్టీల కీలక నాయకులను భయపెట్టి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, దారికి రాని వారిపై కక్ష కట్టి మరీ వేధించడం, అక్రమ కేసులకు, అరెస్టులకు పాల్పడటం మోడీ ప్రభుత్వానికి నిత్యకృత్యమైపోయింది. అలాంటి నీతిబాహ్యమైన చర్యలతో పార్టీ నిధులనూ పోగేసుకుంటున్నారని తాజాగా బెంగళూరు కేసుతో ధ్రువపడింది. పారిశ్రామికవేత్తలపైనా, కార్పొరేట్ కంపెనీల అధిపతులపైనా, సిఇఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు, టాప్ ఎగ్జిక్యూటివ్‌లపై ఇ.డి.తో దాడులు చేయించి, ఆస్తులు స్వాధీనం చేసుకొని, వివిధ పద్ధతుల్లో బెదిరించి, పార్టీ పేరిట ఎలక్టోరల్ బాండ్లను కొనిపించి రూ.8 వేల కోట్లకుపైన లూటీ చేశారన్న ఫిర్యాదుదారుని అభియోగాలను చూస్తే బిజెపి నైజమేంటో బోధ పడుతుంది. ఈ దోపిడీకి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇ.డి.ని సాధనంగా ఉపయోగించారు. ఇది అధికార దుర్వినియోగం, క్విడ్‌ప్రోకో, రాజకీయ అవినీతి కాక ఇంకేమిటి?

బిజెపి ప్రభుత్వం 2017లో ఎలక్టోరల్ బాండ్స్ స్కీం తెచ్చినప్పుడే విపక్షాలు సందేహించాయి. సిపిఎం, మరికొన్ని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కు చట్ట ఉల్లంఘనేనని, క్విడ్‌ప్రోకోకు దారి తీస్తుందని సుప్రీం కోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 15న ఆ స్కీంను రద్దు పర్చింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్‌సైట్‌లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అయినప్పటికీ సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు వివరాలు బయట పెట్టకుండా ఉండేందుకు ఎస్‌బిఐని, ఇ.సిని మోడీ సర్కారు ఎంతగా ప్రభావితం చేసిందో యావత్ దేశం గమనించింది. బెంగళూరు కేసుతో ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు, ప్రతిపక్షాలు వ్యక్తపర్చిన భయాందోళనలు వాస్తవమేనని రూఢీ అయింది. ఎస్‌బిఐ, ఇసి వివరాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల అమ్మకాల ద్వారా రూ.16 వేల కోట్ల విరాళాలు పార్టీలకు అందితే వాటిలో సింహభాగం బిజెపి గల్లాలో పడ్డాయి. దీన్నిబట్టే ఎలక్టోరల్ బాండ్లు ఎవరికి ఉపయోగపడ్డాయో అర్థమవుతుంది. పార్టీ నిధుల కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం స్వతంత్ర భారత దేశంలో మోడీ ప్రభుత్వంలోనే చోటు చేసుకుంది. తమది నిఖార్సయిన అవినీతి రహిత సచ్ఛీల పార్టీ, ప్రభుత్వం అని డబ్బా కొట్టుకొనే బిజెపి నేతలకు, మోడీకి బెంగళూరు కేసు తిరుగులేని సవాల్. ఎఫ్‌ఐఆర్‌తోనే అంతా అయిపోలేదు. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి వాస్తవాలు వెలికితీసి అసలైన దోషులకు శిక్ష పడితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ.

మహనీయుల మాట

ప్రశ్నించడం మానేస్తే
బానిసత్వానికి
అలవాటు పడుతున్నట్లే.
- డా॥ బి.ఆర్.అంబేద్కర్,
భారత రాజ్యాంగ నిర్మాత

B.R. Ambedkar

సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తున్న పశ్చిమాఫ్రికా దేశాలు

ప్రభాత్ పట్నాయక్

పశ్చిమాఫ్రికాలో చాలా భాగం ఫ్రెంచి సామ్రాజ్యవాదుల వలస పెత్తనం కింద నడిచింది. ప్రస్తుతం అక్కడ అన్నీ స్వతంత్ర దేశాలే అయినా, భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి విడగొట్టుకున్న మాదిరిగా ఆ దేశాలు ఫ్రెంచి సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడగొట్టుకోలేదు. ఇప్పటికీ ఆ మాజీ ఫ్రెంచి వలస దేశాల కరెన్సీలు ఫ్రాంక్ తో స్థిర మారకపు రేటును కొనసాగిస్తున్నాయి. దాని పర్యవసానంగా ఆ దేశాలు తమవైన స్వంత ఆర్థిక విధానాన్ని గాని, ద్రవ్య విధానాన్ని గాని అమలు చేయగలిగే స్థితిలో లేవు. ఒకవేళ అలా గనుక స్వంత విధానాలను అనుసరిస్తే ఫ్రాంక్‌తో ఉన్న స్థిర మారకపు రేటు దెబ్బ తింటుంది. ఇక ఆ దేశాల విదేశీ మారకపు నిల్వలు అన్నింటినీ ఫ్రాన్స్ తన దగ్గరే అట్టిపెట్టుకుంది. భారతదేశం బ్రిటన్‌కు వలసగా ఉన్న కాలంలో మన విదేశీ మారకపు ద్రవ్య నిల్వలను బంగారం రూపంలో బ్రిటన్ తన వద్దే ఉంచుకునేది. ఇప్పుడు ఫ్రాన్స్ పశ్చిమాఫ్రికా దేశాల విషయంలో అదే విధంగా వ్యవహరిస్తోంది. పశ్చిమాఫ్రికా దేశాలు స్వతంత్రం పొందినట్టు అంగీకరించినా, వాటి ఆర్థిక విధానాలను ఇప్పటికీ తానే అదుపు చేస్తోంది. ఇక ఆ దేశాల సహజ వనరులు, ఖనిజ సంపద యావత్తూ సామ్రాజ్యవాద దేశాలలోని బహుళజాతి కార్పొరేట్ల ఆధీనంలో ఉన్నాయి. అంతటితో ఆగలేదు. ఫ్రాన్స్ సైన్యాలు ఇప్పటికీ ఆ పశ్చిమాఫ్రికా దేశాలలో మోహరించి వున్నాయి. మొదట్లో తమ ఆస్తులను, సంపదలను కాపాడుకోవడం కోసం ఆ సైన్యాన్ని అక్కడ ఉంచవలసి వచ్చిందని ఫ్రాన్స్ చెప్పింది. ఆ తర్వాత ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రమాదం ముంచుకొస్తోంది గనుక దాని నుండి ఆ దేశాలను కాపాడడం కోసం తమ సైన్యాలను అక్కడ ఉంచవలసి వస్తోందని సమర్థించుకుంది. నిజానికి ఇస్లామిక్ ఉగ్రవాదం ఆ ప్రాంతంలో బలం పుంజుకోడానికి సామ్రాజ్యవాదులే కారణం. లిబియా నేత గడాఫీని అంతమొందించే కుట్ర అనంతరమే ఆ ప్రాంతంలో ఇస్లామిక్ ఉగ్రవాదం కొంత బలపడింది. నిజానికి ఆ సైన్యాలు అక్కడ ఉన్నది ఆ దేశాలన్నీ తమ అదుపాజ్ఞల్లో నడిచేలా చేయడం కోసమే. ఒకవేళ ఏ దేశమైనా ఫ్రెంచి సైన్యాలు తమ దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోవాలని ఆదేశిస్తే, ఆ విధంగా ఆదేశించిన ప్రభుత్వాన్ని కుట్ర ద్వారా కూలదోసి తమ తొత్తు ప్రభుత్వాన్ని అక్కడ ఏర్పాటు చేయడానికి ఫ్రాన్స్ వెనుకాడదు. బుర్కినా ఫాసో విషయంలో అదేమాదిరిగా జరిగింది.

ఆఫ్రికా దేశాలన్నీ సమైక్యంగా స్వతంత్రంగా ఉండాలని వాంఛించే మార్క్సిస్టు విప్లవకారుడు థామస్ సంకారా బుర్కినా ఫాసో లో అధికారాన్ని చేపట్టినప్పుడు ఫ్రెంచి సైన్యాలను తమ దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళిపోవాలని ఆదేశించాడు. అప్పుడు అతడి స్వంత పార్టీ లోని వ్యక్తులతోనే అతడిని హత్య గావించే కుట్ర పన్నింది ఫ్రాన్స్. ఐతే చాలా దేశాలలో తమకు అనుకూలంగా వ్యవహరించే పార్టీలనే అధికారంలో కూర్చోబెట్టి పరోక్షంగా తన పెత్తనాన్ని ఫ్రెంచి సామ్రాజ్యవాదం కొనసాగిస్తోంది. ఆ పార్టీలు ఏవి అధికారంలో ఉన్నా అవి ఫ్రెంచి సైన్యాలు తమ దేశంలో తిష్ట వేసుకుని వున్న విషయాన్ని చర్చలోకి రాకుండా చూసుకుంటాయి. ఆ విధంగా ఫ్రెంచి సైన్యాలు అక్కడి ప్రభుత్వాల ఆమోదంతోటే కొనసాగుతున్నట్టు ఒక ప్రజాస్వామ్య ముసుగు వేసుకుని వ్యవహారాన్ని నడుపుతోంది ఫ్రాన్స్.

ఐతే ఇటీవల కొన్ని పశ్చిమాఫ్రికా దేశాల్లో సైన్యం లోకి ప్రవేశించి బలపడిన విప్లవకర శక్తులు అక్కడ ఎన్నికైన తొత్తు ప్రభుత్వాలను సైనిక కుట్రల ద్వారా కూలదోసి సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువకు తెర తీశాయి. సామ్రాజ్యవాదులు మాత్రం అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగినట్టు గగ్గోలు పెడుతున్నారు. కాని ఆ దేశాల్లోని ప్రజానీకం మాత్రం ఈ విప్లవకర సైనిక ప్రభుత్వాలకు మద్దతుగా ఉన్నారు. తాము ఎన్నికల ద్వారా గెలిపించిన ప్రభుత్వాలనే ఈ సైనిక శక్తులు కుట్ర ద్వారా కూలదోసినప్పటికీ ప్రజలు వాటికి తమ మద్దతు తెలుపుతున్నారు.

నిజానికి ఈ దేశాల్లోని పరిణామాలు ప్రస్తుతం అమలౌతున్న ఎన్నికల ప్రజాస్వామ్యానికి ఉన్న పెద్ద లోపాన్ని ఎత్తిచూపుతున్నాయి. మామూలుగా సార్వత్రిక ఓటు హక్కు ద్వారా ఎన్నికల్లో గెల్చిన పార్టీ అధికారంలోకి రావడం అనేది ప్రజాస్వామ్యయుతంగా కనిపిస్తుంది. పౌరులెవరైనా, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో నిమిత్తం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయవచ్చుని, అందరికీ సమాన హక్కులు ఉంటాయని, ఎవరైనా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేసుకోవచ్చునని చెప్తూ ఈ ఎన్నికల ప్రజాస్వామ్య విధానాన్ని సమర్థిస్తారు. ఐతే, ధన ప్రభావం విపరీతంగా పెరిగి సామాన్యులెవరూ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధం కాలేని పరిస్థితి నేడు నెలకొంది. అందుచేత ఎన్నికల విధానం అనేది నేటి పరిస్థితుల్లో అందరికీ సమాన అవకాశాలు గ్యారంటీ చేయలేకపోతోంది. ఐనప్పటికీ పైకి చూసినప్పుడు ఎన్నికల ప్రజాతంత్రం చాలా బాగా నడుస్తోందని సామ్రాజ్యవాదులు చెప్పుకోవచ్చు. ఆ ఎన్నికల్లో ప్రజలను నిజంగా కలవరపరిచే సమస్యలేవీ చర్చకే రావు. అదే మాదిరిగా పశ్చిమాఫ్రికా దేశాలలో ప్రజలందరూ తమ తమ దేశాల నుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని బలంగా కోరుతున్నా, అక్కడ ఎన్నికైన ప్రభుత్వాలు మాత్రం ఆ విషయాన్ని చర్చకే రానివ్వడం లేదు.

అయితే, ఇందుకు భిన్నంగా మూడు దేశాలు-బుర్కినా ఫాసో, నైగర్, మాలి-ఫ్రెంచి సైన్యాలు వెంటనే తమ దేశాలను ఖాళీ చేయాలని ఆదేశించాయి. అక్కడ ఇప్పుడు నడుస్తున్నవి సైనిక ప్రభుత్వాలు. అక్కడ ఎన్నికల ద్వారా అధికారం చేపట్టిన తొత్తు ప్రభుత్వాలను కూలదోసి ఈ దేశాల్లో సైన్యం అధికారం చేపట్టింది. ఇక ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రమాదాన్ని నిలవరించే విషయంలో మాలి 'వేగ్నర్' అనే రష్యన్ సాయుధ బలగాల సహాయాన్ని తీసుకుంటోంది. ఇప్పుడు ఆ వేగ్నర్ బలగాలు రష్యన్ ప్రభుత్వ సైన్యంలో విలీనం అయాయి. జులై 2024లో ఈ మూడు దేశాలూ కలిసి "సాహెల్ దేశాల కూటమి"గా ఏర్పడ్డాయి. విశాల ఆఫ్రికా ఐక్యతకు, సామ్రాజ్యవాద వ్యతిరేకతకు ఈ కూటమి కట్టుబడి వుంది. ఇప్పుడు బుర్కినా ఫాసో మరో అడుగు ముందుకేసి తన దేశంలోని బంగారపు గనులను జాతీయం చేసింది. ఇంత వరకూ ఆ గనులు ఎండెవర్ మైనింగ్ కంపెనీ అనే బ్రిటిష్ బహుళజాతి కార్పొరేట్ ఆధీనంలో ఉండేవి. బుర్కినా ఫాసో ప్రపంచంలో అత్యధికంగా బంగారం ఖనిజపు నిల్వలు కలిగివున్న దేశాలలో 13వ స్థానంలో ఉంది. సాలీనా ఆ దేశం నుండి ఉత్పత్తి అయ్యే బంగారం 100 టన్నులకు పైబడి వుంటుంది. దాని విలువ

> ఇటీవల కొన్ని పశ్చిమాఫ్రికా దేశాల్లో సైన్యంలోకి ప్రవేశించి బలపడిన విప్లవకర శక్తులు అక్కడ ఎన్నికైన తొత్తు ప్రభుత్వాలను సైనిక కుట్రల ద్వారా కూలదోసి సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువకు తెర తీశాయి. సామ్రాజ్యవాదులు మాత్రం అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతం కలిగినట్టు గగ్గోలు పెడుతున్నారు. కాని ఆ దేశాల్లోని ప్రజానీకం మాత్రం ఈ విప్లవకర సైనిక ప్రభుత్వాలకు మద్దతుగా ఉన్నారు. తాము ఎన్నికల ద్వారా గెలిపించిన ప్రభుత్వాలనే ఈ సైనిక శక్తులు కుట్ర ద్వారా కూలదోసినప్పటికీ ప్రజలు వాటికి తమ మద్దతు తెలుపుతున్నారు.

600 కోట్ల డాలర్లకు పైబడి ఉంటుంది. కాని అందులో అధిక భాగాన్ని మైనింగ్ కంపెనీలు కాజేస్తున్నాయి. అందుచేత ఇంత బంగారపు నిల్వలు ఉండి కూడా బుర్కినా ఫాసో స్థూల జాతీయోత్పత్తి కేవలం 1937 కోట్ల డాలర్లు మాత్రమే ఉంది. ఇబ్రహీం ట్రావోర్ నాయకత్వంలోని ప్రస్తుత ప్రభుత్వం బంగారు గనులను జాతీయం చేయడంతోబాటు ముడి ఖనిజాన్ని శుద్ధి చేసే కర్మాగారాన్ని కూడా అక్కడ నెలకొల్పుతోంది. ఆ దేశంలో ఉత్పత్తి అయ్యే బంగారం విలువలో కేవలం 200 కోట్ల డాలర్ల వరకే పొందగలిగినా, ఆ మొత్తంతో ఆ దేశపు ప్రజల వైద్య, విద్యా, కనీస అవసరాలనన్నింటినీ తీర్చగల శక్తి ఆ ప్రభుత్వానికి వస్తుంది.

ఏ దేశానికైనా ఖనిజ వనరులు పునరుత్పత్తికి అవకాశం లేని విలువైన సంపదగా ఉంటాయి. అందువలన వాటిని వెలికితీయడం ద్వారా ఆ దేశం అత్యధిక ప్రయోజనాలు పొందగలిగేలా ప్రభుత్వ విధానం ఉండాలి. అలా కాకుండా, తక్షణ ప్రయోజనాలను ఆశించి ఖనిజ సంపద మీద పెత్తనాన్ని బహుళజాతి సంస్థలకు అప్పజెప్తే ఆ దేశం శాశ్వతంగా నష్టపోతుంది. మన పొరుగునే ఉన్న మయన్మార్ విషయంలో జరిగిందిదే. ఆ దేశంలో ఉన్న ముడిచమురు నిల్వలను బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పడం వలన మొదట్లో కొంత ఆదాయం ఆ దేశానికి లభించింది. దాంతో ఒక తాత్కాలిక ఊపు అక్కడి ఆర్థిక వ్యవస్థకు వచ్చింది. లాభాల్లో అత్యధిక భాగం బహుళజాతి కంపెనీలు కాజేశాయి. అక్కడ చమురు నిల్వలు పూర్తిగా తరిగిపోయాక ఆ బహుళజాతి కంపెనీలు మూటా ముల్లే సర్దుకుని వెనక్కి పోయాయి. మయన్మార్ ఇప్పుడు ఐరాస మాటల్లో చెప్పాలంటే అత్యంత హీనమైన వృద్ధి సాధించిన దేశాలలో ఒకటిగా ఉంది.

ఏ దేశానికైనా తన ఖనిజ సంపదపై పూర్తి అధికారం ఉండాలన్న సూత్రాన్ని బుర్కినా ఫాసో బాగా అర్థం చేసుకుంది. ఐతే ఈ విషయంలో పశ్చిమాఫ్రికా దేశాలను సామ్రాజ్యవాదులు అంత తేలికగా విడిచి పెడతారని అనుకోలేం. మూడవ ప్రపంచ దేశాల వనరుల మీద తమ ఆధిపత్యాన్ని ఎలాగైనా నిలుపుకోవడం కోసం సామ్రాజ్యవాదులు ఎంతవరకైనా పోగలరని గతానుభవాలు సూచిస్తున్నాయి. ఇరాన్‌లో మొస్సాద్ ప్రభుత్వాన్ని కూలగొట్టిన నాటి నుండీ అనుభవాలు మన ముందున్నాయి. సామ్రాజ్యవాదులు ఎంతకు తెగించడానికి సిద్ధపడినప్పటికీ, ఇప్పటికీ చాలా మూడవ ప్రపంచ దేశాలలోని సహజ వనరుల మీద సామ్రాజ్యవాదులు పట్టు ఇంతవరకూ సాధించలేకపోయారు. అందుచేతనే సామ్రాజ్యవాదులు మూడవ ప్రపంచ దేశాలను నయా ఉదారవాద చట్రం లోకి తెచ్చి ఉచ్చు బిగించి షరతుల పేరుతో ప్రభుత్వ రంగాన్ని తిరిగి బహుళజాతి గుత్త సంస్థల పరం చేయడానికి, వాటికే ఈ దేశాల సహజ వనరులను, ఖనిజ సంపదను ధారాదత్తం చేసేలా ఒత్తిడి చేయడానికి పూనుకున్నారు. సామ్రాజ్యవాదుల పన్నాగం ఏమిటో పశ్చిమాఫ్రికా దేశాల ప్రభుత్వాలు, ప్రజలు గుర్తిస్తున్నారు. ఇది చాలా ప్రాధాన్యత గల పరిణామం. తమ వనరుల మీద, తమ సహజ సంపద మీద తమకే పూర్తి ఆధిపత్యం ఉండాలని వారు పట్టుదలగా ఉన్నారు.

భారతదేశంలో రాజకీయ స్వాతంత్ర్యం సాధించిన తర్వాత ఆర్థికంగా స్వంత కాళ్ళ మీద నిలబడడానికి చేసిన పోరాటం చాలా ప్రాధాన్యత కలిగినటువంటిది. ఆ రోజుల్లో సోవియట్ యూనియన్ అందించిన తోడ్పాటు చాలా కీలకమైనది. మనం మన సహజ వనరులమీద తిరిగి అధికారం సాధించుకున్నాక ఇప్పుడు నయా ఉదారవాద చట్రంలో ఇరుక్కుని గతంలో సాధించిన సార్వభౌమాధికారాన్ని కోల్పోతున్నాం. సామ్రాజ్యవాదుల ముందు దాసోహం అంటున్నాం. పశ్చిమాఫ్రికా దేశాల అనుభవాలను చూసిన తర్వాతనైనా మన ప్రభుత్వాలకు జ్ఞానోదయం కలిగి ప్రభుత్వ రంగాన్ని కాపాడుకుని, దేశ సహజ సంపద మీద పట్టు నిలుపుకునే దిశగా పునరాలోచన చేయాలని కోరుకుందాం.

మన దేశంలో ఉన్న ప్రైవేటు రంగం కూడా ఈ విషయంలో బహుళజాతి కార్పొరేషన్లకన్నా ఏ విధంగానూ మెరుగ్గా లేవు. అందుచేత ప్రభుత్వ రంగానికి ప్రత్యామ్నాయం లేదని, ఆ రంగం ద్వారా మాత్రమే మన దేశ సహజ వనరులను పూర్తిగా దేశ ప్రయోజనాల కోసం వినియోగించుకోగలుగుతామని గ్రహించాలి. ప్రభుత్వ రంగంలో ఎక్కడైనా అవినీతి ఉందనో, సామర్థ్యం కొరవడిందనో చెప్పి ఆ సాకులతో ప్రైవేటు పరం చేయడం సమర్థనీయం కానే కాదు. అటువంటి లోపాలను సరిచేసుకుంటూ దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా ఉపయోగించుకోగలిగేది ప్రభుత్వ రంగం మాత్రమే. ప్రైవేటు రంగం ద్వారా ఆ పని జరగదు. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించడం అనే లక్ష్యానికి కట్టుబడ్డ ప్రభుత్వానికి ఆ రంగంలోని లోపాలను సరి చేయడం కూడా సాధ్యమే.

(స్వేచ్ఛానుసరణ)

వ్యాఖ్య

శ్రీలంకకు తొలి వామపక్ష అధ్యక్షుడు

శ్రీలంక అధ్యక్ష పదవికి సెప్టెంబరు 21న జరిగిన ఎన్నికల్లో జనతా విముక్తి పెరుమున (జె.వి.పి), నేషనల్ పీపుల్స్ పవర్ (వామపక్ష ప్రగతిశీల శక్తుల కూటమి-ఎన్.పి.పి) నాయకుడు అనుర కుమార దిసనాయకె 57,40,179 (42.3 శాతం) ఓట్లతో విజయం సాధించారు. ఇవి 2019లో ఆయన పోటీ చేసినప్పుడు వచ్చిన 4,18,553 (3.16 శాతం) కన్నా గణనీయమైన పెరుగుదలగా వున్నాయి. శ్రీలంకలో తొలిసారి ఒక వామపక్ష నాయకుడు గెలుపు సాధించిన చారిత్రిక విజయమిది.

దేశాన్ని కుదిపివేసిన ప్రజా పోరాటంలో ఆయన పార్టీ భాగం పంచుకున్న ప్రత్యక్ష ఫలితమే దిసనాయకె మద్దతు ఇంతగా పెరగడం, విజయం లభించడం. వ్యవస్థాగతమైపోయిన రాజకీయ అవినీతి, పెట్రోలు, గ్యాస్ వంటి నిత్యావసరాల కొరతతో ప్రజలు విసుగెత్తిపోయారు. అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్ష నాయకత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నిరసనల్లో కదలివచ్చారు. గత ఏడు దశాబ్దాలలో అనుసరించిన వినాశకర ఆర్థిక విధానాల కారణంగా రైతుల కష్టాలు, నిరుద్యోగం పెరిగిపోయాయి. జీవన ప్రమాణాలు క్షీణించిపోయాయి. వీటిపై పేరుకుపోయిన ఆగ్రహం నిరసనల రూపంలో బద్దలైంది. దేశాధ్యక్షుడు రాజపక్ష రాజీనామా చేసి పారిపోవలసి వచ్చింది. రెండు ప్రధాన పాలక పార్టీల మధ్యనే అధికారాన్ని అట్టిపెట్టుకోవాలనే ప్రయత్నంలో భాగంగా రణిల్ విక్రమ్ సింఘె పూర్తిగా రాజపక్ష మద్దతుపై ఆధారపడి అధికారం స్వీకరించారు.

వైఫల్యాలు, నిర్బంధాలకు తిరస్కారం

దేశాన్ని ఎదుర్కొంటున్న వ్యవస్థాగతమైన అంశాలను సరిదిద్దడానికి సుముఖంగా లేని విక్రమ సింఘె పరిస్థితిని దారికి తేవడంలో విఫలమైనాడు. అనేక కఠోర షరతులకు తలవంచి ఐ.ఎం.ఎఫ్ దగ్గర అప్పు కోసం చర్చలు జరిపాడు. అవినీతి జాడ్యాన్ని అరికట్టలేకపోయాడు. ఆయన విధానాలు పరిస్థితిని మెరుగుపర్చకపోగా ప్రజలపై భారం మరింత పెరగడానికి కారణమైనాయి. అసమానతలు మరింత పెరిగిపోయాయి. దేశ జనాభాలో 20 శాతం మంది మొత్తం సంపదలో సగానికి పైగా పొందుతుంటే అట్టడుగున వున్న 20 శాతం మంది కేవలం 5 శాతం మాత్రమే పొందగలిగారు. తన వైఫల్యాలపై తలెత్తే ఎలాంటి నిరసననైనా నిర్బంధ బల ప్రయోగంతో అణచివేసే ప్రభుత్వ వైఖరి ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛలను అణచి వేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ భద్రతా చట్టం, టెర్రరిజం వ్యతిరేక చట్టం వంటివి తీసుకొచ్చింది.

ఇలాంటి నేపథ్యంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలూ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడం ఎలాగనే దాని చుట్టూనే తిరిగాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎలా పరిష్కరించాలో చెప్పిన ఎన్.పి.పి, దిసనాయకేల ప్రచారం వారిని ఆకట్టుకుంది. ఆర్థిక వ్యవస్థను సంస్కరించాలనే దానికే దిసనాయకె ఎన్నికల ప్రణాళిక ప్రాధాన్యతనిచ్చింది. పెరిగిపోతున్న అసమా నతలను పరిశీలించి సమానత్వాన్ని పెంపొందించేందుకు విధానాలలో మార్పులు తీసుకు వస్తామని కూడా అది వాగ్దానం చేసింది. కనీస సేవలూ అవకాశాలూ పౌరులందరికీ అందుబాటులో వుండేలా చూస్తామన్నది. ఇందులో భాగంగానే విద్యారంగం, వైద్య సేవల వ్యవస్థాగత పరిమితులను సంస్కరించగలననీ వాగ్దానం చేసింది.

ఎన్నికల వాగ్దానాలు, విశ్వసనీయత

నిర్లక్ష్యానికి గురై కష్టాలపాలైన తరగతులను ఆదుకోవడానికి గాను సంక్షేమ పథకాలూ, ప్రభుత్వ మద్దతూ కల్పిస్తామని కూడా ఆ ప్రణాళిక నొక్కి చెప్పింది. భాషా పరమైన, మతపరమైన మైనార్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం గురించి కూడా ప్రస్తావించింది. 2009లో అంతర్యుద్ధం ముగిసినప్పటి నుంచి తమిళులు అధికార వికేంద్రీకరణ, పునరేకీకరణ కోరుతున్నారు. వరసగా వచ్చిన ప్రభుత్వాలు ఈ రెండు విధాలుగానూ ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోక పోవడం మైనార్టీలలో ఇబ్బంది కరమైన భావనలకు దారితీసింది. వెంటనే ఎన్నికలు జరిపిస్తామనీ, వారి ఆందోళనలను పరిగణనలోకి తీసుకునేలా కొత్త రాజ్యాంగం తీసుకొస్తామనీ ఎన్.పి.పి వాగ్దానం చేసింది.

రాజకీయ రంగంలో చూస్తే దిసనాయకె అధ్యక్ష తరహా పాలనను రద్దు చేస్తామని వాగ్దానం చేశారు. 1978 నుంచి ఏదో ఓ విధంగా ఇది అమలులో వుంది. పార్లమెంటును వెంటనే రద్దు చేస్తామనీ కొత్త పార్లమెంటు కోసం ఎన్నికలు జరిపిస్తామనీ ఆయన మాటిచ్చారు. అవినీతి జాత్యహంకార సంస్కృతిని నిర్మూలిస్తాననీ, వాగ్దానం చేశారు. వ్యవస్థను వెంటాడుతున్న బేఖాతరు తనాన్ని అంతమొందించి జవాబుదారీతనాన్ని పాటించేలా సంస్కరణలు తెస్తామన్నారు. ఈ వాగ్దానాలకు ప్రజల ఆమోదం లభించింది.

రెండు ప్రధాన పాలక పార్టీల పరిమితులేమిటో 2022 పోరాటం బహిర్గతం చేసింది. వాటితో ప్రజలు విసిగిపోయారు. తమను చుట్టుముట్టిన ఆర్థిక రాజకీయ ఊబి నుంచి బయటపడేయడం కోసం సంప్రదాయ రాజకీయ పార్టీలను విశ్వసించలేమని వారు భావించారు. వారు ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తుండగా జె.వి.పి/ఎన్.పి.పి ఆ ప్రత్యామ్నాయంగా రూపొందాయి. వారు పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్న వారు కావడం, రాజకీయాలలో విశుద్ధంగా నిజాయితీగా వుండటం సహాయపడింది.

ముందున్న పెను సవాళ్లు

ఎన్నికల విజయం తర్వాత ఇప్పుడు దిసనాయకె, ఆయన కూటమి ముందు పెద్ద సవాళ్లు ఎదురు చూస్తున్నాయి. ఆయన వెనువెంటనే ఆలోచించవలసింది ఐ.ఎం.ఎఫ్ రుణం పట్ల అనుసరించాల్సిన చర్యల గురించి. షరతులపై మరోసారి సంప్రదింపులు జరుపుతాననీ ప్రజల సంక్షేమం విషయంలో రాజీ పడకుండా చూస్తాననీ ఆయన వాగ్దానం చేశారు. దీంతోపాటే వివిధ అంతర్జాతీయ ఒప్పందాల సమస్య, వివిధ దేశాలతో సంబంధాలను పునర్ నిర్వచించుకోవాల్సి వుంటుంది. ప్రత్యేకించి పక్కనే వున్న దేశాలు, ఈ ప్రాంతంలోని దేశాల విషయంలో సంబంధాలపై మరోసారి దృష్టి సారించాలి. హిందూ మహా సముద్రంలో శ్రీలంక ఉనికి వ్యూహాత్మక ప్రదేశంగా వుంది. ఈ జలాలను తన కాపలాలో వుంచుకోవాలని అమెరికా ప్రయత్నాలు చేస్తున్న రీత్యా ఈ కర్తవ్యం సవాలు అవుతుంది. తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కాపాడుకోవడం, బహుళ ధృవ స్వభావాన్ని బలోపేతం చేసుకోవడం జరగాలి. సార్క్‌లోనూ, అలీనోద్యమంలోనూ సభ్యురాలిగా తన సముచిత పాత్ర పోషించడం ద్వారా ఈ పని చేయవలసి వుంటుంది.

మైనారిటీల పట్ల ప్రభుత్వం అనుసరించే వైఖరి ఏమిటన్నది మరో ప్రధాన సవాలుగా వుంటుంది. వాస్తవం చెప్పాలంటే దిసనాయకె తమిళుల ఓట్లలో కొద్ది భాగం మాత్రమే తెచ్చుకోగలిగారు. మైనార్టీలు ప్రత్యేకించి తమిళుల పట్ల ఆయన పార్టీ వైఖరి ఎలా వుంటుందనే సందేహాన్ని ఇది వెల్లడిస్తుంది. యుద్ధం, ఆర్థికంగా వెనుకబడిపోవడం మైనార్టీలలో విస్తారమైన భాగాన్ని దూరం చేశాయి. ఈ గాయాలను మాన్పవలసిన బాధ్యత దిసనాయకె మీద వుంది. ఉత్తరంలో తూర్పులో తమిళులకు అధికార వికేంద్రీకరణ ఎలా చేయాలన్నది ప్రశ్న.

దిసనాయకె కూ ఎన్.పి.పి కూటమి నిజాయితీపై నమ్మకంతో ఎన్నికల ప్రచారంలో తీసుకొచ్చిన కొత్త గాలులతో ప్రజలు వారికి ఓట్లేశారు. ఇప్పుడు తమ వాగ్దానాలను నిలబెట్టుకోవడం, ప్రజల ఆకాంక్షలను అందుకోవడం విజేతల ముందున్న బాధ్యత. దిసనాయకె కు జె.వి.పి కి అత్యుత్తమ ఫలితాలు కలగాలని ఆశిస్తూ శుభాకాంక్షలు చెబుతున్నాము. వాగ్దానం చేసిన మార్పులను వారు తీసుకొస్తారనీ వామపక్షాన్ని బలోపేతం చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం.

పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా ఎన్నికల విజయాలు సాధించాలంటే అది పోరాటాలు నడిపించడం వాటిలో పాల్గొనడం ద్వారానే సాధ్యమన్న నమ్మకాన్ని మరోసారి తీసుకు రావడంలో దిసనాయకె విజయం ఎంతైనా ప్రభావం చూపిస్తుంది.

(సెప్టెంబరు 25 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

> ఆయన వెనువెంటనే ఆలోచించవలసింది ఐ.ఎం.ఎఫ్ రుణం పట్ల అనుసరించాల్సిన చర్యల గురించి. షరతులపై మరోసారి సంప్రదింపులు జరుపుతాననీ ప్రజల సంక్షేమం విషయంలో రాజీ పడకుండా చూస్తాననీ ఆయన వాగ్దానం చేశారు. దీంతోపాటే వివిధ అంతర్జాతీయ ఒప్పందాల సమస్య, వివిధ దేశాలతో సంబంధాలను పునర్ నిర్వచించుకోవాల్సి వుంటుంది. ప్రత్యేకించి పక్కనే వున్న దేశాలు, ఈ ప్రాంతంలోని దేశాల విషయంలో సంబంధాలపై మరోసారి దృష్టి సారించాలి. హిందూ మహా సముద్రంలో శ్రీలంక ఉనికి వ్యూహాత్మక ప్రదేశంగా వుంది. ఈ జలాలను తన కాపలాలో వుంచుకోవాలని అమెరికా ప్రయత్నాలు చేస్తున్న రీత్యా ఈ కర్తవ్యం సవాలు అవుతుంది. తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కాపాడుకోవడం, బహుళ ధృవ స్వభావాన్ని బలోపేతం చేసుకోవడం జరగాలి. సార్క్‌లోనూ, అలీనోద్యమంలోనూ సభ్యురాలిగా తన సముచిత పాత్ర పోషించడం ద్వారా ఈ పని చేయవలసి వుంటుంది.

PEOPLE'S DEMOCRACY

79 శాతం కరిగిన ట్విట్టర్ విలువ : ఫిడెలిటీ అంచనా

న్యూయార్క్ : ఎలన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సామాజిక దిగ్గజం ఎక్స్ (ట్విట్టర్) విలువ 78.7 శాతం పతనమయ్యిందని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ఫిడెలిటీ అంచనా వేసింది. దీంతో ప్రస్తుత విలువ కేవలం 9.4 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.79వేల కోట్లు) మాత్రమే ఉండొచ్చని పేర్కొంది. ఎలన్ మస్క్ దీనిని కొనుగోలు చేసిన సమయంలో 44 బిలియన్ డాలర్లు (రూ.3.68 లక్షల కోట్లు)గా ఉంది. దీని కొనుగోలుకు వెచ్చించిన మొత్తంలో ఆస్తి నాటికి కేవలం నాలుగో వంతు విలువ మాత్రమే మిగిలిందని తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నెం.05/టి.ఓ/2024-25, తేది: 27.09.2024

మైలవరం డివిజను పరిధిలో గల అత్యవసర రోడ్డు మరమ్మత్తులు 4 పనులకు గాను టెండర్లు కోరబడుచున్నవి. 4 పనులకు అంచనా విలువ: రూ.41.17 లక్షలు. టెండర్లు స్వీకరించు తేది : 10.10.2024, రా.10గం.ల నుండి. టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది: 26.10.2024, మ.3గం.ల వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్.9440818058.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్,
(ర.భ) డివిజను, మైలవరం

DIPRNo.14165/CL/ADVT/1/1/2021-22

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF FINANCE
హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
ఫోన్ నం.: 0866-2474644.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ **రుణగ్రహీతలు/ హామీదారులు (1) మెసర్స్ శ్రీ దుర్గ కోల్డ్ స్టోరేజి, ప్రతినిధియైన దీని మేనేజింగ్ పార్టనర్, (2) శ్రీ కర్నాటి శరత్, తండ్రి కీ॥శే॥ రామమోహన రావు, (3) శ్రీ కర్నాటి హర్ష్, తండ్రి కర్నాటి శరత్ మరియు (4) శ్రీ శైలేంద్ర పెమ్మసాని, తండ్రి నరసింహా రావు** లు ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి వారిచే పొందిన రుణసదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారు గతంలో తెలిపిన చిరునామాకు నోటీసు జారీచేయబడినది మరియు ఈ బహిరంగ ప్రకటన రూపేనా కూడా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీతల/హామీదారుల పేరు: (1) మెసర్స్ శ్రీ దుర్గ కోల్డ్ స్టోరేజి, ప్రతినిధియైన దీని మేనేజింగ్ పార్టనర్ శ్రీ కర్నాటి శరత్, మునగచెర్ల, నందిగామ, ఎన్‌టిఆర్ జిల్లా, (2) శ్రీ కర్నాటి శరత్ తండ్రి కీ॥శే॥ రామ మోహన రావు (3) శ్రీ కర్నాటి హర్ష్ తండ్రి కర్నాటి శరత్, అందరి నివాసం: డోర్ నం.29-28-1, దాసరి వారి వీధి, సూర్యరావుపేట్, విజయవాడ-520002. **(4) శ్రీ శైలేంద్ర పెమ్మసాని తండ్రి నరసింహా రావు,** ఫ్లాట్ నం.301, బి-బ్లాక్, రాయల్ రెసిడెన్సీ, అట్లూరి అంజమ్మ వీధి, మొగల్‌రాజపురం, విజయవాడ-520010.

నోటీసు తేది: 21.09.2024	ఎన్‌పిఏ తేది: 10.11.2022

బకాయి మొత్తాలు (31.08.2024 నాటికి): రూ.6,22,68,097/- (రూపాయలు ఆరు కోట్ల ఇరువై రెండు లక్షల అరవై ఎనిమిది వేల తొంబై ఏడు మాత్రమే)

స్వాధీనంచేసుకొన్న సెక్యూర్డ్ అసెట్ యొక్క ఆస్తి వివరాలు/ చిరునామా:

ఐటెం నం.1: కృష్ణా జిల్లా, నందిగామ ఎస్ఆర్ఓ, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామం, ఆర్.ఎస్.నం.23/6ఎ2, ఎకరాలు 0.86సెంట్లు. సరిహద్దులు: **తూర్పు:** చిరుమామిళ్ల నర్సింహా రావు & ఇతరుల ల్యాండ్, **దక్షిణం:** ఎన్.ఎస్.పి.కాలువ, **పడమర:** శ్రీ దుర్గ కోల్డ్ స్టోరేజి, **ఉత్తరం:** చిరుమామిళ్ల నరసయ్య ల్యాండ్.
ఎక. 0.86సెంట్లు లేదా 4162.4 చ.గ.లు, హెక్టార్లు 0.327 లుగల పై సరిహద్దులతోసహా.

ఐటెం నం.2: కృష్ణా జిల్లా, నందిగామ ఎస్ఆర్ఓ, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామ పంచాయతి ఏరియా, మనగచెర్ల గ్రామం, ఆర్.ఎస్.నం.23/6ఎ1, 4791.6చ.గ.లు లేదా ఎక.0.99సెంట్లు. సరిహద్దులు: **తూర్పు:** చిరుమామిళ్ల సామ్రాజ్యం ల్యాండ్, **దక్షిణం:** ఎన్.ఎస్.పి.కాలువ, **పడమర:** డొంక రోడ్, **ఉత్తరం:** చిరుమామిళ్ల నరసయ్య ల్యాండ్.
ఎక. 0.99సెంట్లు లేదా 4791.6 చ.గ.లు, లుగల పై సరిహద్దులతోసహా.

ఐటెం నం.3: కృష్ణా జిల్లా, నందిగామ ఎస్ఆర్ఓ, నందిగామ మండలం, మునగచెర్ల గ్రామ పంచాయతి ఏరియా, మునగచెర్ల గ్రామం, ఆర్.ఎస్.నం.23/6ఎ2, 677.6చ.గ.లు లేదా ఎకరాలు 0.14సెంట్లు. సరిహద్దులు: **తూర్పు:** చిరుమామిళ్ల శ్రీనివాస రావు & ఇతరుల ల్యాండ్, **దక్షిణం:** ఎన్.ఎస్.పి.కాలువ, **పడమర:** శ్రీ దుర్గ కోల్ట్ స్టోరేజి, **ఉత్తరం:** చిరుమామిళ్ల నరసయ్య ల్యాండ్.
ఎక. 0.14సెంట్లు లేదా 677.6 చ.గ.లు, లుగల పై సరిహద్దులతోసహా.

ఐటెం నం.4: విజయవాడ ఈస్ట్, గునడాలా సబ్-రిజిస్ట్రార్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, మున్సిపల్ వార్డు నం.26, రెవెన్యూ వార్డు నం.9, బ్లాక్ నం.18, పాత ఆర్.ఎస్.నం.777/1? (పార్ట్), రెవెన్యూ వార్డు నం.9గా తగిన విధంగా మార్చిన, బ్లాక్ నం.30, ఎన్.టి.ఎస్.నం.1983 (మున్సిపల్ కార్పొరేషన్‌చే జారీచేయబడిన టి.ఎస్:ఆర్), పాత అసెస్మెంట్ నం. 22710ఎ, కొత్త అసెస్మెంట్ నం.189269, డోర్ నం.29-28-1- విస్తీర్ణం 860చ.గ.ల ఇంటి సైటు, 1975లో నిర్మించిన గ్రౌండ్ & మొదటి అంతస్తు కలిగియున్న ఆర్.సి.సి.భవనము తోగల ఆస్తి మొత్తం భాగం. మరియు సరిహద్దులు: **తూర్పు:** శ్రీ రామ్‌గోపాల్ రెసిడెన్సీ అపార్టుమెంట్స్, **దక్షిణం:** ప్రకాశం రోడ్, **పడమర:** దాసరి వారి వీధి, **ఉత్తరం:** డా॥ కామినేని పట్టాభిరామయ్య హాస్పిటల్ డోర్ నం.59-13-51.

నోటీసు వారికి అందే విధంగా సరైన చర్యలు తీసుకోబడుతాయి. పై రుణగ్రహీతలు మరియు/ లేదా హామీదారులును ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజుల్లోగా పూర్తిగా ఇందు పై పేర్కొన్నట్లుగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 30.09.2024, ప్రదేశం: విజయవాడ. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF FINANCE
హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
ఫోన్ నం.: 0866-2474644.

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ **రుణగ్రహీతలు/ హామీదారులు (1) చేకూరి రామకోటేశ్వర రావు తండ్రి సత్యనారాయణ, (2) శ్రీమతి చేకూరి ఉమాదేవి భర్త చేకూరి రామకోటేశ్వర రావు, (3) శ్రీమతి చేకూరి నీలిమ తండ్రి చేకూరి రామకోటేశ్వర రావు, (4) శ్రీ కర్నాటి శరత్, తండ్రి కీ॥శే॥ రామ మోహన రావు మరియు (5) శ్రీ శైలేంద్ర పెమ్మసాని తండ్రి నరసింహా రావు** లు ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి వారిచే పొందిన రుణసదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు మరియు రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి వారు గతంలో తెలిపిన చిరునామాకు నోటీసు జారీచేయబడినది మరియు ఈ బహిరంగ ప్రకటన రూపేనా కూడా ఇందుమూలంగా తెలియజేయబడుచున్నది.

రుణగ్రహీతల/హామీదారుల పేరు: (1) చేకూరి రామ కోటేశ్వర రావు తండ్రి సత్యనారాయణ, (2) శ్రీమతి చేకూరి ఉమాదేవి భర్త శ్రీ చేకూరి రామకోటేశ్వర రావు, (3) శ్రీమతి చేకూరి నీలిమ తండ్రి శ్రీ చేకూరి రామకోటేశ్వర రావు, అందరి నివాసం: డోర్ నం.1-34-249, మెయిన్ రోడ్, సుబ్రమణ్యేశ్వర రైస్ మిల్ ఎదురుగా, గుంటూరు, ఆం.ప్ర.-522006. **(4) శ్రీ కర్నాటి శరత్ తండ్రి కీ॥శే॥ రామమోహన రావు,** డోర్ నం.29-28-1, దాసరి వారి వీధి, సూర్యారావు పేట్, విజయవాడ-520002. **(5) శైలేంద్ర పెమ్మసాని తండ్రి నరసింహా రావు,** ఫ్లాట్ నం.301, బి-బ్లాక్, రాయల్ రెసిడెన్సీ, అట్లూరి అంజమ్మ వీధి, మొగలరాజపురం, విజయవాడ-520010.

నోటీసు తేది: 21.09.2024	ఎన్‌పిఏ తేది: 03.12.2022

బకాయి మొత్తాలు (31.08.2024 నాటికి): రూ.1,63,45,940/- (రూపాయలు ఒక కోటి అరవై మూడు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల నలభై మాత్రమే)

స్వాధీనంచేసుకొన్న సెక్యూర్డ్ అసెట్ యొక్క ఆస్తి వివరాలు/ చిరునామా:

ఐటెం నం.1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, డాక్యుమెంట్ నం. 3723/1966, గుంటూరు గ్రామ పాత డోర్ నం.520, ఎక.5.55సెంట్లు, అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ స్పెషల్ ఆఫీసర్‌చే 03.04.2008న తగినట్లు క్లియర్ చేయబడినది, దిగువ డి. డిస్ నం.776/2008-బి, స్పెషల్ రిజిస్టర్డు నం. 689/2008, దానిననుసరించి సర్వే నిర్వహించి, గుంటూరు గ్రామం ఏరియా డోర్ నం.520/3, సుమారు ఎక.1.00సెంట్ల ల్యాండ్, దానిపై ఉన్న ప్లాట్స్ యొక్క ప్లాన్ అనుసరించి, వెండర్స్‌చే నిర్వహించబడిన విస్తీర్ణం 778 1/9చ.గ.లకుగాను ఏదైతే దక్షిణం వైపుగల సైటు కొలతలు 389చ.గ.లు ఖాళీసైటు. సరిహద్దులు: **తూర్పు:** 30అ.ల రోడ్డు-64.3 అ.లు,. **దక్షిణం:** ఇతరులకు యమపరల శ్రీనివాస రావుచేత విక్రయించబడిన ఆస్తి-54.6అ.లు; **పడమర:** యెందూరి రాఘవయ్య ఆస్తి-64.3అ.లు, **ఉత్తరం:** చేకూరి ఉమాదేవికు వెండర్స్‌చేత విక్రయించిన ఆస్తి-54.6 అ.లు.
389 చ.గ.ల కొలతల దక్షిణం వైపు కొలతలు, ప్లాట్ నం.లు 16,17,18& 19లో 778చ.గ.ల విస్తీర్ణంనకుగాను 7.6అ.ల దక్షిణం వైపు ప్లాట్ నం.15 ద్వారా కవరైన 389చ.గ.లు లేదా 325.24చ.మీ., లుగల పై సరిహద్దులతోసహా.

ఐటెం నం.2: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, డాక్యుమెంట్ నం. 3723/1966, గుంటూరు గ్రామ పాత డోర్ నం.520, ఎక.5.55సెంట్లు, అర్బన్ ల్యాండ్ సీలింగ్స్ స్పెషల్ ఆఫీసర్‌చే 03.04.2008న తగినట్లు క్లియర్ చేయబడినది, దిగువ డి. డిస్ నం.776/2008-బి, స్పెషల్ రిజిస్టర్డు నం. 689/2008, దానిననుసరించి సర్వే నిర్వహించి, గుంటూరు గ్రామం ఏరియా డోర్ నం.520/3, సుమారు ఎక.1.00సెంట్ల ల్యాండ్, దానిపై ఉన్న ప్లాట్స్ యొక్క ప్లాన్ అనుసరించి, వెండర్స్‌చే నిర్వహించబడిన విస్తీర్ణం 778 1/9చ.గ.లకుగాను ఏదైతే ఉత్తరం వైపుగల సైటు కొలతలు 389చ.గ.లు ఖాళీసైటు. సరిహద్దులు: **తూర్పు:** 30అ.ల రోడ్డు-64.3 అ.లు,. **దక్షిణం:** చేకూరి రామకోటేశ్వర రావుకు వెండర్స్ చేత విక్రయించబడిన ఆస్తి-54.6అ.లు; **పడమర:** యెందూరి రాఘవయ్య ఆస్తి-64.3అ.లు, **ఉత్తరం:** జమ్ముగుంపుల లక్ష్మి చేత ఇతరులకు విక్రయించిన ఆస్తి-54.6 అ.లు.
389 చ.గ.ల కొలతల ఉత్తరం వైపు కొలతలు, ప్లాట్ నం.లు 16,17,18& 19లో 778చ.గ.ల విస్తీర్ణంనకుగాను 7.6అ.ల ఉత్తరం వైపు ప్లాట్ నం.15 ద్వారా కవరైన 389చ.గ.లు లేదా 325.24చ.మీ., లుగల పై సరిహద్దులతోసహా.

ఐటెం నం.3: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, టౌన్ సర్వేచేయని కొరిటెపాడు గ్రామ భాగం, డోర్ నం.294/ఎ, ఎక.1.50సెంట్లకుగాను రోడ్డుల వైపు 700చ.గ.ల సైటు విడిచిన తరువాత, మిగతా బ్యాలెన్స్ విస్తీర్ణంనకుగాను, పడమర/దక్షిణం వైపు రోడ్‌తోపాటు ఏరియా/సైటు, వెండర్‌చే నిర్వహించిన విస్తీర్ణం నుండి, వెండీకి విక్రయించిన మరియు మున్సిపల్ అసెస్మెంట్ నం.00900/257, డోర్ నం.1-34-249, ఆర్‌సిసి దాబా ఇల్లు ఆధారంగా ఆస్తి అప్పగించబడినది. సరిహద్దులు: **తూర్పు:** మన్నవ ఇందిర ఆస్తి-56.3 అ.లు, **దక్షిణం:** 40అ.ల మున్సిపల్ రోడ్-32.0అ.లు, **పడమర:** కె. రాధమ్మ & ఇతరుల ఆస్తి-56.3అ.లు, **ఉత్తరం:** ఖాళీ సైటు కలిగియున్న పరిమి శ్రీనివాసన్ నుండి చేకూరి నీలిమచేత కొనుగోలుచేసిన ఆస్తి.
అన్ని ఫర్నీచర్ మొ॥వాటితో ఎలక్ట్రిసిటీ వినియోగ కనెక్షన్ హక్కు, డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్ కలిగియున్న ఎస్‌సి నం.ఎ/46224, అన్ని ఫర్నీచర్, డోర్ ఫ్రేములు, డోర్ షట్టర్స్‌తో దానిలో 200చ.గ.లు లేదా 167.23చ.మీ.ల ఆర్‌సిసి దాబా ఇల్లు గల పై సరిహద్దులతోసహా.

ఐటెం నం.4: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, టౌన్ సర్వేచేయని కొరిటెపాడు గ్రామ భాగం, డోర్ నం.294/ఎ, ఎక.1.50సెంట్లకుగాను రోడ్డుల వైపు 700చ.గ.ల సైటు విడిచిన తరువాత, మిగతా బ్యాలెన్స్ విస్తీర్ణంనకుగాను, పడమర/ఉత్తర వైపు రోడ్‌తోపాటు ఏరియా/సైటు, వెండర్‌చే నిర్వహించిన విస్తీర్ణం నుండి, వెండీకి విక్రయించిన సైటు 145చ.గ.లు స్వాధీనంచేసుకొని అప్పగించబడినది. సరిహద్దులు: **తూర్పు:** మన్నవ ఇందిర ఆస్తి41.9 అ.లు, **దక్షిణం:** పమిరి లక్ష్మి నరసింహా శంకర ప్రసాద్‌చేత వెండీకి విక్రయించిన ఆస్తి-32.0అ.లు, **పడమర:** కె. రాధమ్మ & ఇతరుల ఆస్తి-39.9అ.లు, **ఉత్తరం:** కొండముడి మాణిక్యం ఆస్తి డోర్ నం.293-32.0అ.లు.
145చ.గ.లు లేదా 121.24చ.మీ.ల ఖాళీ సైటులో, పై సరిహద్దులతోసహా.

నోటీసు వారికి అందే విధంగా సరైన చర్యలు తీసుకోబడుతాయి. పై రుణగ్రహీతలు మరియు/ లేదా హామీదారులును ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజుల్లోగా పూర్తిగా ఇందు పై పేర్కొన్నట్లుగా మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

తేది: 30.09.2024, ప్రదేశం: గుంటూరు. సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఎస్‌బిసి వంతెనపై రాకపోకలు అనుమతించాల్సిందే

● డాక్‌యార్డ్ గేటు వద్ద ఉద్యోగులు, మహిళల ఆందోళన

డాక్‌యార్డ్ గేటు వద్ద ఆందోళన చేస్తున్న ఉద్యోగులు, భార్యలు

ప్రజాశక్తి -ములగాడ (విశాఖపట్నం)

డాక్‌యార్డ్ వద్ద ఎస్‌బిసి వంతెనపై రాకపోకలకు అనుమతి వ్వాలంటూ కుటుంబాలతో కలిసి డాక్‌యార్డ్ ఉద్యోగులు సోమవారం డాక్‌యార్డ్ గేటు వద్ద భారీ ఆందోళన చేపట్టారు. డాక్‌యార్డ్ వంతెనను మరమ్మతు పనుల నిమిత్తం రెండు నెలలుగా రాకపోకలు నిలిపివేశారని, కానీ పనులు మాత్రం ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులకు వేరే మార్గంలో రావాలంటే తమకు ఉద్యోగులకు భద్రత లేకుండా ఉందని, పక్కనే ఉన్న ఎస్‌బిసి వంతెనపై రాకపోకలకు అనుమతివ్వాలని నినదించారు. పారిశ్రామిక ప్రాంతం నుంచి నగరంలోకి వెళ్లాలన్నా, నగరం నుంచి పారిశ్రామిక ప్రాంతానికి రావాలన్నా ఈ వంతెన మీదుగా రాకపోకలకు సౌకర్యంగా ఉండేదని ఉద్యోగులు తెలిపారు. ఈ వంతెన మూసివేయడం వల్ల చుట్టూ తిరిగి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యంగా డాక్‌యార్డ్‌లో పనిచేసే ఉద్యోగులకు ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందన్నారు. ఉదయపు రహదారిలో గోతులు, మరోవైపు భారీ వాహనాల రాకపోకలతో ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో తాము ప్రయాణిస్తున్నామని వాపోతున్నారు. ఉద్యోగులు, కార్మికులు వారి కుటుంబాలతో కలిసి ఆందోళన చేసినా యాజమాన్యం స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై సంస్థలోకి వెళ్లే ఉద్యోగులను సైతం నిలిపివేసేలా ఉద్యమానికి నిర్ణయం తీసుకుంటామన్నారు.

డిటొనేటర్లతో వీఆర్‌ఎ హత్య

నరసింహులు (ఫైల్)

ప్రజాశక్తి-వేముల (వైఎస్ఆర్)

నిద్రిస్తున్న సమయంలో మంచం కింద డిటొనేటర్లు పెట్టి పేల్చడంతో వీఆర్‌ఎ మృతి చెందారు. ఈ ఘటన వైఎస్‌ఆర్ జిల్లా వేముల మండలం వి.కొత్తపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. వీఆర్‌ఎ నరసింహులు(45) తన భార్య సుబ్బలక్షుమ్మతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు వారి మంచం కింద డిటొనేటర్లు పెట్టి పేల్చారు. పేలుడు ధాటికి నరసింహులు శరీరం ఛిద్రమై ఎగిరి కిందపడింది. సుబ్బలక్షుమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ భార్యాభర్తలను వేంపల్లెలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నరసింహులు మృతి చెందారు. సుబ్బలక్షుమ్మ కడప రిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. పోలీసులు సోమవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. డిటొనేటర్లు, పేలుడు ఉపయోగించిన ఒక పెట్టెను స్వాధీనం చేసుకున్నారు. వీఆర్‌ఎ నరసింహులు హత్యకు ప్రధాన కారణం వివాహేతర సంబంధంగా భావిస్తూ ఇద్దరి అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం.

విజయనగరం జిల్లా ఆదివాసులకు

ఐటిడిఎ ఏర్పాటు చెయ్యాలి

- గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపాలి
- ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఆదివాసీ గిరిజనసంఘం నాయకులు, గిరిజనులు

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

విజయనగరం జిల్లాలో నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాలలో కలపాలని, జిల్లాలో ఐటిడిఎ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద గిరిజనులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ విజయనగరం జిల్లాలోని ఎస్ కోట, మెంటాడ, రామభద్రపురం, వేపాడ, బొండపల్లి, గజపతినగరం తదితర మండలాల్లో నివసిస్తున్న ఆదివాసీల భూములకు రక్షణ లేకుండా పోతోందని అన్నారు. పోడు భూములకు పట్టాలివ్వకుండా గిరిజనులపై ఫారెస్టు అధికారులు కేసులు పెడుతున్నారని తెలిపారు. తక్షణమే పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మారుమూల గ్రామాల గిరిజనులకు రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు లేవన్నారు. నేటికీ డోలీ మోతలతో రోగులను ఆస్పత్రులకు తీసుకెళ్తున్నారని, కొంతమంది అక్కడికి వెళ్లేలోగానే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన గ్రామాలను షెడ్యూల్ ఏరియాలో కలపకపోవడం వల్ల గిరిజనులంతా నష్టపోతున్నారని పేర్కొన్నారు.

ఆస్తి - 3 : కోఆబ్లిగెంట్ అయిన షేక్ మైబాషా గారిపేరిట ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, శంఖవరం, గార్లపేట మజారా, కృష్ణా లేఅవుట్, ప్లాట్ నెం. 38, 46కి చెందిన 337.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి. డాక్యుమెంట్ నెం. 3901/2015. కోఆర్డినేట్స్ : 15.408898, 79.526262. **ప్లాట్ నెం. 38కి చెందిన హద్దులు (168.66 చ॥గ॥) : ఉత్తరం :** ప్లాట్ నెం. 37, **తూర్పు :** కస్తూరి విశ్వనాధ నాయుడు గారి భూమి, **పడమర :** 24 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 39. **ప్లాట్ నెం. 46కి చెందిన హద్దులు (168.66 చ॥గ॥లు) ఉత్తరం :** ప్లాట్ నెం. 45, **తూర్పు :** కస్తూరి విశ్వనాధ నాయుడు గారి భూమి, **పడమర :** 24 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 47
ఆస్తి - 4 : కోఆబ్లిగెంట్ అయిన షేక్ మైబాషా గారిపేరిట ప్రకాశం జిల్లా, కనిగిరి మండలం, శంఖవరం, గార్లపేట మజారా, కృష్ణా లేఅవుట్, ప్లాట్ నెం. 44, 114, 129 కి చెందిన 505.98 చ॥గ॥ల విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి. డాక్యుమెంట్ నెం. 3900/2015. కోఆర్డినేట్స్ : 15.408898, 79.526262. **ప్లాట్ నెం. 44కి చెందిన హద్దులు (168.66 చ॥గ॥) : ఉత్తరం :** ప్లాట్ నెం. 43, **తూర్పు :** కస్తూరి విశ్వనాధ నాయుడు గారి భూమి, **పడమర :** 24 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 45. **ప్లాట్ నెం. 114 కి చెందిన హద్దులు (168.66 చ॥గ॥లు) ఉత్తరం :** ప్లాట్ నెం. 113, **తూర్పు :** ప్లాట్ నెం. 63, **పడమర :** 24 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 115. **ప్లాట్ నెం. 129 కి చెందిన హద్దులు (168.66 చ॥గ॥లు) ఉత్తరం :** ప్లాట్ నెం. 130, **తూర్పు :** 24 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 153, **దక్షిణం :** ప్లాట్ నెం. 128.

తేది : 24-09-2024 — చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కేంద్రం అసాధారణ అలసత్వం

ఆర్‌ఎస్‌ఎస్‌, ఇతర హిందూత్వ శక్తులను సిపిఎం ఎప్పుడూ గట్టిగా వ్యతిరేకిస్తూనే వస్తోందని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్పారు. కేరళలోని మైనారిటీ ఓటు బ్యాంక్ వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) వైపునకు మళ్లుతోందనే విషయమై ఆందోళన చెందుతున్న ప్రతిపక్షం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్‌)తో సిపిఎం కుమ్మక్కైందని ఆరోపణలు చేస్తోందని విజయన్ పేర్కొన్నారు. వయనాడ్‌కు సహాయం అందజేయడంలో కేంద్రం అసాధారణ జాప్యం చేస్తోందని తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ సమావేశం కోసం ఢిల్లీలో వున్న విజయన్ 'ది హిందూ'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

వయనాడ్ సహాయంపై 'ది హిందూ' ఇంటర్వ్యూలో పినరయి విజయన్

కేవలం ప్రతిపక్షమే కాకుండా, సమాజంలో చీలికలు సృష్టించాలని, కేరళలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టాలని కోరుకుంటున్న ఆర్‌ఎస్‌ఎస్‌, ముస్లిం తీవ్రవాద శక్తులు రెండూ కూడా ప్రభుత్వంపై దాడి చేస్తున్నాయన్నారు. బంగారం అక్రమ రవాణా, హవాలా మనీపై పోలీసుల అణిచివేత చర్యల వల్ల కలిగిన అసంతృప్తి తోనే ఈ ఆరోపణలు కూడా చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో రాష్ట్రంలో బిజెపి ఓటు షేర్ వాటా కూడా పెరగడం మరో ఆందోళన కరమైన అంశంగా మారిందన్నారు. ఇందుకు కాంగ్రెస్సే బాధ్యత వహించాలని విజయన్ పేర్కొన్నారు.

"బిజెపి త్రిస్సూర్‌లో గెలిచిందంటే, అక్కడ మేం పట్టు కోల్పోవడం వల్ల కాదు. 2019 సార్వత్రిక ఎన్నికలతో పోలిస్తే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 86,965 ఓట్లు తక్కువ వచ్చాయి. ఈసారి ఎల్‌డిఎఫ్ ఓటు వాటా స్వల్పంగా 16,196 ఓట్లు పెరిగాయి." అని విజయన్ పేర్కొన్నారు.

జులై 30న వయనాడ్‌లో అనూహ్యమైన రీతిలో విధ్వంసం చోటు చేసుకుంది. పునరావాసానికి అవసరమైన నిధులను కేంద్రం విడుదల చేసిందా? ఇప్పటివరకు కేంద్రం స్పందన ఎలా వుంది?

కేంద్రం తొలి స్పందన బాగానే ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ వచ్చారు. వయనాడ్‌లో ఎక్కువ సమయం గడిపారు. పునరావాసానికి అవసరమైన చర్యలపై మేం ఒక సవివరమైన మెమొరాండం సమర్పించాం. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలపై ఆర్థిక, ఇతరత్రా సహాయం ఆధారపడివుంటుంది. ఈ మార్గదర్శకాల కింద ఇవ్వజూపేవి, వాస్తవంగా మాకు అవసరమైన వాటికి మధ్య చాలా అంతరం వుంటుంది. మేమిచ్చిన మెమొరాండం గురించి గుర్తు చేయడానికి ఇటీవలే ప్రధాని మోడీని కలిశాను. కేంద్రం దాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. కానీ, ఆర్థిక ప్యాకేజీకి ఆమోదం తెలపడంలో ఎందుకు ఇంత సమయం తీసుకుంటున్నారో మాకు అర్థం కావడం లేదు. ఇక ఇతరత్రా సందర్భాల్లోనూ కేంద్రం అసాధారణ అలసత్వాన్ని ప్రదర్శిస్తోంది.

"అనేక నియోజకవర్గాల్లో సాంప్రదాయసిద్ధంగా సిపిఎంకు వున్న పట్టును కొంతమేరకు కోల్పోయింది, అది బిజెపికి మళ్లిందని 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సిపిఎం కేంద్ర కమిటీ చేసిన సమీక్ష గుర్తించింది. పైగా హిందూత్వ రాజకీయాలను ఎదుర్కోవడంలో పార్టీ తగినంత దృష్టి పెట్టలేదని భావించబడింది. ఫలితంగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో సిపిఎం తిరిగి ఒక్క సీటుకే పరిమితమైంది. దీనిపై మీ జవాబు ఏమిటి?

సమీక్షలో అలా పేర్కొందని నేను అనుకోవడం లేదు. కేరళలో హిందూత్వ రాజకీయాలను సిపిఎం సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోతోంది అనడం కరెక్టు కాదు. బిజెపి ఓటు షేర్ పెరిగినందుకు వాస్తవం. ఎన్నికల ఫలితాలను మేం మా వైపు నుండి ఏం తప్పు జరిగిందనేది ఆత్మపరిశీలన చేసుకుంటున్నాం. అయితే బిజెపి గెలిచిన ఆ ఒక్క సీటు త్రిస్సూర్ ఫలితాన్ని నిశితంగా పరిశీలించినట్లైతే, అక్కడ మేం పట్టు కోల్పోవడం వల్ల ఇది జరగలేదని మీకు అర్థమవుతుంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోలైన ఓట్లతో పోలిస్తే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 86,965 ఓట్లు తక్కువగా పోలయ్యాయి. మరోవైపు, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్)కు ఓటు షేర్ స్వల్పంగా 16,196 ఓట్ల మేర పెరిగింది.

కానీ, వామపక్ష ఓటరు బిజెపి వైపునకు మళ్లారని కేంద్ర కమిటీ డాక్యుమెంట్ చెబుతోంది కదా.

ఎల్‌డిఎఫ్‌కు బాసటగా నిలిచే మా మద్దతుదారులలో కొన్ని తరగతులు ఎన్నికల సందర్భంగా భిన్నమైన ఎంపికలను చేసుకుంటాయి. బిజెపిని ఓడించేందుకే వారు ఓటు వేశారు. కేంద్రంలో బిజెపిని నిలువరించడానికి కాంగ్రెస్ మెరుగని వారు విశ్వసించారు. అందువల్లే వారు మాకు మద్దతివ్వడానికి బదులు కాంగ్రెస్ వైపు మొగ్గారు. అయితే, మాతో కలిసి పనిచేసేవారిలో చాలామంది కాంగ్రెస్‌కు మద్దతిచ్చినప్పటికీ ఆ పార్టీ బిజెపిని నిలువరించలేకపోయిందన్నది వాస్తవం. త్రిస్సూరే దీనికి చక్కటి ఉదాహరణ. అలా అని మేం ఆత్మసంతృప్తి చెందడం లేదు. మా వైఫల్యాన్ని సొమ్ము చేసుకుని బిజెపి ఓట్లు దక్కించుకుందా అన్న అంశంపై ఆత్మపరిశీలన చేసుకుంటున్నాం.

రెండు ధ్రువాల రాజకీయ వ్యవస్థ నెలకొన్న రాష్ట్రంలో బిజెపి మూడో ధ్రువంగా ఎదుగుతోందని మీరు భావిస్తున్నారా?

లేదు. కేరళను ఎలాగైనా హస్తగతం చేసుకోవాలన్నది బిజెపి దీర్ఘకాలిక లక్ష్యంగా వుందన్న వాస్తవాన్ని మేం తోసిపుచ్చం. 2016లో నేమమ్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని బిజెపి గెలుచుకున్నపుడు కూడా కేరళలో బిజెపి పురోగతి పట్ల ఇదే రకమైన భయాందోళనలు వ్యక్తమయ్యాయి. కానీ, ఆ సమయంలో కూడా ఇది కేవలం కాంగ్రెస్ కుమ్మక్కవడం వల్ల జరిగిందని, ఇది అక్కడికే పరిమితమైన అంశమని మేం చెప్పాం. త్రిస్సూర్ ఇందుకు భిన్నమేమీ కాదు. అదే సమయంలో, ప్రతి నియోజకవర్గంలో బిజెపి ఓటు షేర్ పెరిగిందన్న వాస్తవాన్ని కూడా మేం విస్మరించడం లేదు.

ఈ నేపథ్యంలో, పుంజుకుంటున్న బిజెపిని మీరు ఎదుర్కొంటున్నప్పుడు, ఉన్నత స్థాయిలోని పోలీసు అధికారులు, మీ ప్రభుత్వ సిబ్బందిలో కొందరు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను రహస్యంగా కలుసుకుంటున్నారని, ఆర్‌ఎస్‌ఎస్ పట్ల సిపిఎం మెతక ధోరణితో వ్యవహరిస్తోందనే ఆరోపణలపై మీరు ఎలా స్పందిస్తారు?

వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం ఎల్లప్పుడూ ఆర్‌ఎస్‌ఎస్‌ను, ఇతర హిందూత్వ శక్తులను గట్టిగా వ్యతిరేకిస్తూనే వస్తున్నాయి. వారికి వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలవడంలో మా కార్యకర్తల్లో పలువురు తమ ప్రాణాలను సైతం కోల్పోయారు. ఇటువంటి వదంతులను కేరళలో ఎవరూ నమ్మరు. ఎందుకు ఇలాంటి ఆరోపణలు తలెత్తుతున్నాయో, వాటి వెనుక గల కారణాలను మేం గ్రహించాలి. కేరళ జనాభాలో మైనారిటీలు గణనీయ సంఖ్యలో వున్నారు. దీర్ఘకాలంగా ఈ కమ్యూనిటీలన్నీ కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ వైపే వున్నాయి. కానీ ఆ పరిస్థితి ఇప్పుడు మారింది. మైనారిటీ గ్రూపులు ఎల్‌డిఎఫ్‌కు మద్దతిస్తున్నాయి. దీనివల్ల ఎన్నికలపరంగా తమకు దెబ్బ అని తెలుసుకుని యుడిఎఫ్, మేం ఆర్‌ఎస్‌ఎస్ పట్ల మెతక ధోరణితో వ్యవహరిస్తున్నామనే తప్పుడు ఆరోపణలు చేస్తూ, ఒక రకమైన గందరగోళాన్ని సృష్టించడానికి ఉద్దేశ్యపూర్వకంగానే ప్రయత్నిస్తోంది. కేవలం రాజకీయ ప్రయోజనాలను ఆశించే ఇటువంటి ప్రచారాలు చేస్తున్నారు. మతోన్మాద విచ్ఛిన్నకర ధోరణులను రెచ్చగొడుతూ మరికొన్ని తీవ్రవాద శక్తులు కూడా పనిచేస్తున్నాయి. ముస్లిం తీవ్రవాద శక్తులకు వ్యతిరేకంగా మా ప్రభుత్వం వ్యవహరించినప్పుడు ఈ శక్తులు మేం ముస్లింలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటున్నామని చూపించడానికి యత్నిస్తుంటాయి. ఉదాహరణకు, గత ఐదేళ్లలో మలప్పురం జిల్లా నుండి రాష్ట్ర పోలీసులు రూ.123 కోట్ల విలువైన 150కిలోల బంగారం, హవాలా మనీని స్వాధీనం చేసుకున్నారు. ఈ డబ్బు అంతా ప్రభుత్వ వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించేందుకు ఉద్దేశించినది. మీరు ప్రస్తావిస్తున్న ఆరోపణలన్నీ కూడా మా ప్రభుత్వం తీసుకుంటున్న అటువంటి చర్యలకు రియాక్షనే. అన్వర్‌కు సంబంధించినంతవరకు ఆయన చెప్పేవాటిపై దర్యాప్తునకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని మేం ఇప్పటికే ఏర్పాటు చేశాం.

కేంద్ర కమిటీ సభ్యుల వయో పరిమితిని 23వ పార్టీ మహాసభ నిర్దేశించింది. 75ఏళ్ల పైబడిన కేంద్ర కమిటీ సభ్యులు ఇక రిటైరై యువతకు అవకాశం ఇవ్వాల్సి వుంటుంది. దీన్ని దృష్టిలో వుంచుకుని, కేరళలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోగా మీరు కూడా వైదొలగుతారా?

ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సింది నేను కాదు. ఒక వ్యక్తి ఇలాంటివి నిర్ణయించలేరు. సమిష్టి నిర్ణయాలపై పార్టీ పనిచేస్తుంది. వయో పరిమితిని మేం కొనసాగిస్తాం. ఇక నా విషయానికి వస్తే నిర్ణయం తీసుకోవాల్సింది పార్టీనే. పార్టీ కోసం, అలాగే స్థూల ఏకాభిప్రాయం కోసమే నేను పనిచేస్తున్నాను.

ప్రతిపక్ష పార్టీల మధ్య వారధిగా సీతారాం ఏచూరి వ్యవహరించారని, పట్టు విడుపుల ధోరణితో వ్యవహరించడం వల్లే ఇండియా బ్లాక్ రూపకల్పన ఆయన చేయగలిగారని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పుడు ఆయన వారసుడిగా వచ్చే వ్యక్తి ఇతర పార్టీలతో వ్యవహరించే విషయంలో ఏచూరి మాదిరిగా వుంటారని మీరు భావిస్తున్నారా

సీతారాం ఏచూరికి గల సామర్ధ్యం నిరుపమానమైనది. సైద్ధాంతిక విభేదాలతో నిమిత్తం లేకుండా ఆయన ఎవరినైనా కలుసుకోగలరు, మాట్లాడగలరు. ప్రతి ఒక్కరితో సన్నిహితంగా పనిచేయగలరు. ప్రస్తుత భారత రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో లౌకిక ప్రజాస్వామ్య శక్తులన్నీ కలిసికట్టుగా పనిచేయడం అత్యంత కీలకం. అవసరం కూడా. ఇండియా బ్లాక్ బ్యానర్ కింద ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి పనిచేయడాన్ని, పరస్పరం సహకరించుకోవడాన్ని మేం కొనసాగిస్తాం. సీతారాం ఏచూరికి వారసుడిగా వచ్చే వ్యక్తిని ఆయనతో పోల్చాల్సిన అవసరం లేదనుకుంటున్నాను. పార్టీ ప్రయోజనాలను పరిరక్షించగల సమర్ధుడైన, ఉత్తమ వ్యక్తిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకోవాలి. ఇందుకు సంబంధించి కొన్ని పద్ధతులు, విధి విధానాలు ఉన్నాయి.

జమిలి ఎన్నికల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇటీవలే ఆమోద ముద్ర వేసింది. ఈ అంశంపై మీ ప్రభుత్వం, సిపిఎం వైఖరి ఏమిటి?

ఇలాంటి ప్రతిపాదనను మేమెంత మాత్రమూ అంగీకరించం. ఎందుకంటే మన రాష్ట్రాల్లో రాజకీయ వైవిధ్యతను ఇది విస్మరిస్తున్నది. రాష్ట్ర అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికల షెడ్యూళ్లను కలపడానికి ఎలాంటి హేతుబద్ధత కానీ, సమంజస సత్యంకానీ లేదు. రాష్ట్రంలో ఎన్నికైన ప్రభుత్వ పదవీ కాలాన్ని మీరెలా కుదిస్తారు? కేవలం షెడ్యూల్ కోసం కట్టుబడి చేస్తారా? ఇది ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధం.

సిబిఐ దర్యాప్తును ఎదుర్కొంటూ పదవుల్లో కొనసాగుతున్నారా?

- వెంటనే వివరాలివ్వండి
- 'అభయ' కేసులో సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : ఆర్థిక అవకతవకలకు పాల్పడిన వ్యక్తులు లేదా జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్యతో సంబంధమున్న వారు ఎవరైనా ఇంకా ఆర్‌జి కర్ ఆస్పత్రిలో అధికార పదవుల్లో వున్నారా లేదా తెలుసుకోవాల్సిందిగా సిబిఐని సుప్రీం కోర్టు సోమవారం కోరింది. తదుపరి విచారణ తేదీకల్లా ఈ సమాచారాన్ని తమకు అందజేయాల్సిందిగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. ఆర్థిక అవకతవకలతో సం బంధముందని ప్రస్తావించబడిన వ్యక్తులు నేరం జరిగిన ప్రాంతంలో కూడా వున్నారని, వారు ఇప్పటికీ బెదిరింపులకు పాల్పడుతున్నారని జూనియర్ డాక్టర్లు పిటిషన్లు దాఖలు చేసిన నేపథ్యంలో వాటిని విచారించిన బెంచ్‌పై ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యక్తులను సస్పెండ్ చేయాలని లేదా సిబిఐ దర్యాప్తు ముగిసే వరకు సెలవుపై పంపాలని జూనియర్ డాక్టర్ల తరపు న్యాయవాదులు కరుణా నందీ, ఇందిరా జైసింగ్ కోరారు. ఆ వ్యక్తులెవరో వారి పేర్లను సిబిఐకి తెలియజేయాల్సిందిగా కోర్టు జూనియర్ డాక్టర్లను కోరింది. సిబిఐ ఆ పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తుందని, క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సింది బెంగాల్ ప్రభుత్వమని చంద్రచూడ్ పేర్కొన్నారు. 'ఆ వ్యక్తులు' ఆర్‌జి కర్‌కే పరిమితం కాలేదని, పరీక్షల బోర్డు, బెంగాల్ మెడికల్ కౌన్సిల్ వంటి సంస్థల పదవుల్లో కూడా వున్నారని న్యాయవాదులు తెలిపారు. వారెవరో చెబితే తాము చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది చెప్పారు.

లడ్డూ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వండి

- ఎఆర్ ఫుడ్స్ ఎమ్‌డి రాజశేఖరన్

ప్రజాశక్తి-అమరావతి

టిటిడి లడ్డూలో వినియోగించిన నెయ్యిలో జంతు కొవ్వు ఉందనే కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ తమిళనాడులోని దిండిగల్‌కు చెందిన ఎఆర్ ఫుడ్స్ ఎమ్‌డి రాజశేఖరన్ సోమవారం హైకోర్టును ఆశ్రయించారు. జంతువుల కొవ్వుతో కల్తీ చేసిన నెయ్యిని సరఫరా చేశామనే అభియోగాలతో తిరుపతి తూర్పు పిఎస్‌లో తనపై సెప్టెంబరు 25న కేసు నమోదైనందున ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అరెస్టు సహా ఏ విధమైన తొందరపాటు చర్యలు తీసుకోకుండా పోలీసులకు మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. తన వివరణ లేకుండా కేసు నమోదు చెల్లదన్నారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్ట నిబంధనలకు అనుగుణంగా నెయ్యి సరఫరా చేశామన్నారు. పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం విచారణ చేసే అవకాశం ఉంది.

జెత్వానీ కేసులో ముందస్తు బెయిల్ కోరిన న్యాయవాది

సినీ నటి కాదంబరీ జెత్వానీ ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు పెట్టిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ న్యాయవాది ఇంకొల్లు వెంకటేశ్వర్లు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ ముగిసే వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ ఇవ్వాలన్నారు. ఎఫ్‌ఐఆర్‌లో ఒక్కరినే నిందితునిగా పేర్కొని మిగిలినవాళ్లను ఇతరులుగా ఉదహరించారని, తనను పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందన్నారు. న్యాయవాద వృత్తి బాధ్యతలు నిర్వర్తించానే తప్ప, జెత్వానీ ఫిర్యాదులోని అంశాలతో తనకు సంబంధం లేదన్నారు.

మోహిత్‌రెడ్డి లుకౌట్ నోటీసు కేసు వాయిదా

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పోలీసుల దర్యాప్తునకు సహకరించనప్పుడు ఆయనకు ఇచ్చిన బెయిల్ ఉత్తర్వుల రద్దుకు ఎలాంటి చర్యలు తీసుకునేదీ వివరించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. విచారణను అక్టోబరు 3కు వాయిదా వేస్తూ జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. చట్టసభకు జరిగిన ఎన్నికలప్పుడు ఎస్‌వియు క్యాంపస్ పోలీసులు నమోదు చేసిన కేసులో లుకౌట్ నోటీసును ఉపసంహరించాలని మోహిత్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

శ్రీలంక ఎయిర్‌లైన్స్‌ను ప్రైవేటీకరించం : దిసనాయకె

కొలంబో : నగదు సంక్షోభాన్ని తీవ్రంగా ఎదుర్కొంటున్న శ్రీలంక ఎయిర్‌లైన్స్‌ను విక్రయించాలని లేదా దాన్నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని గత ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలను నూతన అధ్యక్షుడు దిసనాయకె నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) ప్రభుత్వం రద్దు చేయనుంది. పర్యాటకాభివృద్ధికి గల ప్రాధాన్యతను దృష్టిలో వుంచుకుని దేశ విమానయాన సంస్థను ప్రభుత్వంలోనే కొనసాగించాలని భావిస్తున్నట్లు ఎన్‌పిపి ఆర్థిక మండలి చైర్మన్ అనీల్ జయంత తెలిపారు. విమానయాన సంస్థను విక్రయించేది లేదని లేదా పెట్టుబడులు ఉపసంహరించేది లేదని స్పష్టం చేశారు. దానికి బదులుగా ఆ సంస్థ నిర్వహణను మెరుగుపరిచే కొత్త నమూనాను పరిశీలించనున్నట్లు చెప్పారు. తొలుత ప్రభుత్వ రంగంలో వున్న ఈ సంస్థ నుండి 51శాతం పెట్టుబడులను విక్రయించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవేటు పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు గానూ ఈ వైమానిక సంస్థకు గల 51 కోట్ల డాలర్ల రుణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని గత కేబినెట్ నిర్ణయించింది.

భూతల దాడులు తిప్పికొడతాం

(మొదటి పేజీ తరువాయి)

లెబనాన్ ప్రధాని నజీబ్ మికాటి హెచ్చరించారు. వీరిలో అందరూ లెబనాన్ జాతీయులు కాదు, ప్రధానంగా పాలస్తీనియన్లు, సిరియన్లు వున్నారని అన్నారు. వీరందరికీ లెబనాన్ ఇన్నాళ్లుగా ఆశ్రయమిచ్చిందన్నారు. ప్రధానంగా దక్షిణ, తూర్పు ప్రాంతాల నుండే ఈ వలసలు జరిగే అవకాశం వుందన్నారు.

గత వారం రోజుల వ్యవధిలోనే 36వేల మందికి పైగా సిరియన్లు, 41,300 మందికి పైగా లెబనాన్ జాతీయులు సిరియాలోకి ప్రవేశించారని లెబనాన్ మీడియా తెలిపింది. సెంట్రల్ బీరుట్‌లో జరిగిన తాజా దాడిలో పాలస్తీనా గ్రూపు (పాపులర్ ఫ్రంట్ ఫర్ ది లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా)కు చెందిన ఇద్దరు నేతలను హత్య చేసినట్లు ఇజ్రాయిల్ ఆర్మీ తెలిపింది.

మురికి పనుల్లో 92% మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలే

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం లేదు. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాలు స్పెషల్ క్యాంప్‌ల ద్వారా కార్మికులను నమోదు చేస్తున్నాయి. మన రాష్ట్రంలో పారిశుధ్య కార్మికుల ఇళ్ల వద్దకు వెళ్లడమో లేదా వారు పనిచేసే ప్రదేశాలకు వెళ్లి వారి గురించి వివరాలను సేకరించి నమోదు చేయడమో జరుగుతోంది. ఇప్పటివరకు 30 శాతం నమోదు మాత్రమే పూర్తి చేసింది. స్వయం సహాయక పథకం కింద 191 మంది లబ్ధిదారులు రూ.2.26 కోట్ల మూలధన రాయితీని పొందారు. శానిటేషన్ సంబంధిత ప్రాజెక్టుల కింద 413 మంది శానిటేషన్ వర్కర్లు రూ.10.6 కోట్ల రాయితీలను పొందారు.

2018లో ఉన్న యుపిఎ ప్రభుత్వ హయాంలో ఉన్న ఎస్‌ఆర్‌ఎంఎస్ (సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ స్కావెంజర్ల పునరావాసం కోసం స్వయం ఉపాధి పథకం) కింద ప్రభుత్వం 58,098 మాన్యువల్ స్కావెంజర్స్‌ని గుర్తించింది. మాన్యువల్‌గా కార్మికులను గుర్తించడంలో సమస్యలు ఎదురయ్యాయి. దాదాపు 6,500కు పైగా ఫిర్యాదులు వచ్చాయి. 58 వేల మందికిపైగా ఉన్న పారిశుధ్య కార్మికుల్లో 43,797 మంది అంటే... 97 శాతం మంది దళితులే ఉన్నారు. ఎస్‌టి, ఓబిసిలు, ఇతరులు ఒక్క శాతం మందే ఉన్నారని అప్పటి ప్రభుత్వ లెక్కలు చెప్పాయి.

2018 వరకు 58,098 మాన్యువల్ స్కావెంజర్లుగా గుర్తించిన వారికి రూ.40 వేలు ఒకేసారి నగదు బదిలీ చేసినట్లు మంత్రిత్వశాఖ రికార్డులు చెబుతున్నాయి. వారిలో 18,800 మంది ప్రత్యామ్నాయ నైపుణ్య శిక్షణను ఎంచుకున్నారు. 2022 నాటికి 2,051 మంది ప్రత్యామ్నాయ వ్యాపారాలను ప్రారంభించడానికి ఎస్‌ఆర్‌ఎం పథకం కింద రాయితీ రుణాలను ఎంచుకున్నారు.

దేవుడ్ని రాజకీయాల్లోకి లాగొద్దు

(మొదటి పేజీ తరువాయి)

అలాంటి ప్రకటన చేశారనేదానిపై ఆందోళన చెందుతున్నామని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన వ్యక్తి బహిరంగ ప్రకటన చేసినప్పుడు ఆధారాలు ఉండాలని అన్నారు

అంత సమయం ఎందుకు?

జస్టిస్ విశ్వనాథ్ ఒక దశలో జోక్యం చేసుకుంటూ 'నెయ్యిలో కల్తీ జరిగినట్లు మీకు జూలైలో నివేదిక వచ్చింది. సెప్టెంబర్ 18న మీరు బహిరంగంగా మాట్లాడారు. ఆ ప్రకటనకు ఆధారాలున్నాయా... అసలంత సమయం ఎందుకు తీసుకున్నారు?కచ్చితంగా తెలియకపోతే ఎందుకు బహిరంగంగా మాట్లాడారు?' అని ప్రశ్నించారు. జస్టిస్ గవాయ్ 'లడ్డూల తయారీలో కల్తీ నెయ్యి వాడారా? అని అడిగారు. దీనికి స్పందించిన టిటిడి తరపున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా విచారణ జరుగుతోందని తెలిపారు. నెయ్యిలో కల్తీ జరిగినట్లు నివేదిక వచ్చిన తరువాత సెకండ్ ఒపీనియన్ ఎందుకు తీసుకోలేదని గవాయ్ ప్రశ్నించారు. 'ఎన్‌డిడిబి మాత్రమే ఎందుకు? మైసూర్, గజియాబాద్ ల్యాబ్‌ల నుండి సెకండ్ ఒపినియన్ ఎందుకు తీసుకోలేదు?' అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తును కొనసాగించడానికి అనుమతించాలా? లేదా దర్యాప్తును వేరే ఏజెన్సీకి బదిలీ చేయాలా? అనేది తెలియజేయాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు ధర్మాసనం సూచించింది.

సాధారణ ఛార్జీలతోనే దసరాకు 6,100 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దసరా పండగకు ప్రజల ప్రయాణాలకు ఎలాంటి సమస్య రాకుండా ఎపిఎస్‌ఆర్‌టిసి ఈ నెల 4 నుంచి 20 వరకు 6,100 ప్రత్యేక బస్సులను నడిపేలా ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా, సాధారణ ఛార్జీలతోనే ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని ముఖ్యమైన ఆలయాలతోపాటు ముఖ్య పట్టణాలన్నింటికీ ప్రత్యేక బస్సులను ఆర్‌టిసి ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్‌ఆర్‌టిసి సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. దసరా పండగ రోజుకు ముందు 3,040 బస్సులు, పండగ తర్వాత 3,060 బస్సులను నడిపేలా ప్రణాళికను రూపొందించారు. విజయవాడ నుండి ప్రతి పట్టణానికి బస్సులను నడిపేలా ప్రణాళికలను తయారు చేశారు. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోని ముఖ్య పట్టణాలకు బస్సులను నడపనుంది. హైదరాబాద్‌కు 990 బస్సులు, బెంగళూరుకు 330 బస్సులు, చెన్నయ్ నగరానికి 70 బస్సులు వేశారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనంగా బస్సులు వేసేందుకు ముందస్తు ప్రణాళికలను ఆర్‌టిసి తయారు చేసుకుంది. అలాగే ప్రయాణికులు రెండువైపులా రిజర్వేషన్ చేసుకుంటే ఛార్జీలో 10 శాతం రాయితీని ఇవ్వనున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల తిరుపతి మధ్య 1,930 సర్వీసులను నడపనున్నారు. దసరా సందర్భంగా ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన సిబ్బందిని ఏర్పాటు చేశారు.

హామీలు అమలు చేస్తున్నాం

- మంత్రి అనగాని సత్యప్రసాద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు దిశలో తమ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. వంద రోజుల పాలనలో ఇప్పటి కే ఆ దిశలో ఎనోకన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీలు పి అశోక్ బాబు, బిటి నాయుడులతో కలిసి టిడిపి కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనేది వాస్తవమని అన్నారు . సంక్షేమాన్ని, ప్రగతిని రెండు కళ్లుగా చూసుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. కొద్ది రోజుల్లో రెవెన్యూ సదస్సులతో పాటు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో జరిగిన తప్పులను సరిదిద్దే ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు.

పునరుజ్జీవం పోసుకున్న పారిశ్రామిక రంగం

చంద్రబాబు పాలనలో పారిశ్రామిక రంగం పునరుజ్జీవం పోసుకుందని ఎమ్మెల్సీ బిటి నాయుడు అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే ఈ రంగంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌కు అనుగుణంగా పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు.

రాజధానిలో మళ్లీ గ్రామ కంఠాల సమస్య

- ఇప్పుడు సాధ్యం కాదన్న కమిషనర్
- అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య వివాదం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని గ్రామాల్లో గ్రామ కంఠాల సమస్య మళ్లీ ముందుకొచ్చింది. 2016 నుండి 2019 వరకూ ఈ సమస్య తీవ్రంగా ఉండింది. ఈ అంశం కేంద్రంగా మంత్రి నారాయణ, సిఆర్‌డిఎ కమిషనర్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెలగపూడి, మల్కాపురం, రాయపూడి, నేలపాడు, తుళ్లూరు, వెంకటపాలెం, నీరుకొండ, కృష్ణాయపాలెం, దొండపాడు, హరిశ్చంద్రాపురం గ్రామాల్లో ఈ సమస్య ప్రధానంగా ముందుకు వచ్చింది. పూలింగ్‌కు నోటిఫికేషన్ ఇచ్చిన భూమిని గ్రామకంఠంగా గుర్తించాలని ఈ గ్రామాల్లో పలువురు రైతులు కోరుతున్నారు. అయితే పూలింగుకు నోటిఫికేషన్ ఇచ్చిన సర్వే నెంబర్లలో ఉన్న వాటిని గ్రామ కంఠాలుగా మార్చాలంటే కమిషనర్ రికమండేషన్ అవసరమని అధికారులు తెలిపారు. దీనికి కమిషనర్ అంగీకరించలేదు. రైతులు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి వద్ద ప్రస్తావించారు. ఎమ్మెల్యే కూడా గతంలో అధికారిగా పనిచేసి ఉండటంతో రూల్ గురించి వివరించి కమిషనర్ చేతుల్లోనే అంతా ఉందని పేర్కొన్నారు. దీంతో రైతులు మంత్రిని ఆశ్రయించి సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రి ఫైల్ పెట్టాలని కోరగా రూల్‌పొజిషన్ ప్రకారం వెళతానని కమిషనర్ స్పష్టం చేసినట్లు చెబుతున్నారు. వాస్తవానికి గతంలోనే ఈ సమస్య ఉంది. ఊరికి అనుకుని ఉన్న భూముల్లో కొంత, గొడ్డ చావిడులు, గడ్డివాములు, బ్యారన్లు, షెడ్లు ఉన్న భూములను మినహాయిస్తామని 2015 పూలింగు సమయంలో మంత్రి నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు రైతులకు హామీనిచ్చారు. ఆ మేరకు కొన్ని సమస్యలు పరిష్కరించారు. అయితే సాంకేతిక కారణాల నేపథ్యంలో అప్పట్లో కొన్నిటిని నిలిపేశారు. 2014 డిసెంబరు 8 వరకూ అప్పట్లో ఉన్న శాటిలైట్ చిత్రాల ఆధారంగా నిర్మాణాలు ఎంతవరకు ఉంటే అంతవరకూ గ్రామ కంఠంగా పరిగణిస్తామని, మిగిలిన వాటికి పూలింగు నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి నారాయణ తెలిపారు. గ్రామకంఠం భూములకు సంబంధించి ప్రత్యేక నిబంధనలు రూపొందించారు. అలాగే దరఖాస్తు చేసుకున్న తరువాత 2014 డిసెంబరు 8 నాటి మ్యాపును చూసి దాని ఆధారంగా ఇవ్వాలని చెప్పినా అనంతరం కొన్ని గ్రామాల్లో ఊరికి దూరంగా, పంపు షెడ్లు ఉన్న చోట్ల కూడా భూములను గ్రామ కంఠాలుగా మార్చేశారు. కొన్ని గ్రామాల్లో నిబంధనలు కఠినం చేశారు. దీంతో తాము కోరిన భూములు గ్రామకంఠంగా మార్చలేదనే అభిప్రాయం భూములిచ్చిన రైతుల్లో పెరిగింది. అప్పటి నుండి దరఖాస్తులు పెడుతూనే ఉన్నారు. 2019లో ప్రభుత్వం మారిన తరువాత అసలు దానిజోలికి వెళ్లలేదు. ప్రస్తుతం రాజధాని పనులు మళ్లీ పెద్ద ఎత్తున ప్రారంభం అయ్యే అవకాశం ఉండటంతో గ్రామకంఠం భూముల అంశం ముందుకు వచ్చింది.

ఉగ్రవాదానికి మన ప్రపంచంలో చోటు లేదు

- నెతన్యాహుకు వత్తాసు పలికిన మోడీ

న్యూఢిల్లీ: ఉగ్రవాదానికి మన ప్రపంచంలో చోటు లేదని ప్రధాని నరేంద్ర మోడీ సహచర ఇజ్రాయిలీ నేత నెతన్యాహుతో అన్నారు. ఇది ప్రాంతీయ ఉద్రిక్తతలకు దారి తీయకుండా నివారించడం, బందీలందరూ సురక్షితంగా విడుదలయ్యేలా చూడడం కీలకమని అన్నారు. ఉగ్రవాదులన్న ముద్ర వేసి హిజ్బుల్లా నాయకత్వాన్ని, అలాగే అనేక మంది అమాయక పౌరుల ప్రాణాలను బలిగొన్న యుద్ధోన్మాది నెతన్యాహు చర్యను మోడీ ఖండించడానికి బదులు దానిని బలపరిచేలా మాట్లాడడం పలు విమర్శలకు దారి తీసింది. పశ్చిమాసియాలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు మన ప్రపంచంలో ఉగ్రవాదానికి తావు లేదని తెలియజేస్తున్నాయని మోడీ తన మిత్రుడికి ఎక్స్ ద్వారా సందేశమిచ్చారు.

ఈ ప్రాంతంలో వీలైనంత త్వరగా శాంతి, సుస్థిరతను పునరుద్ధరించేందుకు జరుగుతున్న యత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందన్నారు. గత వారం రోజులుగా లెబనాన్‌పై ఇజ్రాయిల్ పెద్దయెత్తున బాంబుల వర్షం కురింపించడం గురించి కానీ, హిజ్బుల్లా చీఫ్ నస్రల్లాతో సహ అగ్ర నేతలను వరుసగా హత్య గావించిన నెతన్యాహు చర్యను కానీ మోడీ మాట మాత్రంగా కూడా అందులో ప్రస్తావించలేదు.

పారిశ్రామికవేత్తల కోసమే మోడీ సర్కార్

- కాంగ్రెస్ వస్తేనే మార్పు
- హర్యానా ర్యాలీలో రాహుల్

చండీగఢ్ : మోడీ సర్కార్ పారిశ్రామిక వేత్తల కోసమే పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే.. హర్యానాలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక అనుకూల విధానాలను నామరూపాల్లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమం, అగ్నిపథ్ పథకం, నిరుద్యోగం వంటి అంశాల్లో కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా రాహుల్ ఎండగట్టారు. అంబాలా జిల్లా నరైన్‌గఢ్ ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ హర్యానాలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మార్పు తీసుకువస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఒకవైపు న్యాయం (కాంగ్రెస్), మరోవైపు అన్యాయం (బిజెపి) ఉంది" అని అన్నారు. సామాన్యులు కష్టాలు పడుతుంటే పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ఖాతాలో మాత్రం సునామీలా డబ్బులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. "అదానీ జీ గురించి ఆలోచించండి, అతను ఉదయాన్నే నిద్రలేస్తాడు, అతను పొలంలో పని చేయడు, నాగలిని ఉపయోగించడు, చిన్న వ్యాపారం చేయడు, కానీ మంచి ఆహారం తింటాడు, రాజభవనంలో నివసిస్తున్నాడు. డబ్బు వస్తూనే ఉంటుంది. అతని బ్యాంకు ఖాతాలో 24 గంటలు డబ్బులు పడుతూనే ఉంటాయి" అని రాహుల్ పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు సరైన ధర లభించడం లేదని, ఆర్మీలో చేరాలని భావించినప్పుడు అగ్నిపథ్ పథకానికి తలొగ్గేలా చేశారన్నారు. "ఇది అగ్నివీర్ పథకం కాదు, జవాన్ల పెన్షన్ దొంగిలించడానికి ఇది ఒక మార్గం, ఇది కేవలం. సాధారణ జవాన్‌కు జీవితాంతం పెన్షన్ వస్తుంది. ఒక్క అగ్నివీర్‌కు పెన్షన్ రాదు. అంటే వారి జేబుల్లో నుంచి డబ్బు లాక్కున్నారు, అని రాహుల్ గాంధీ అన్నారు. ఇజ్రాయిల్, యుఎస్ కంపెనీలు ఆయుధాలు తయారు చేస్తాయి. అదానీ వాటిపై తన కంపెనీ లేబుల్‌ను వేస్తాడు, ఆపై భారత సైన్యం అదానీ డిఫెన్స్ నుంచి కొనుగోలు చేస్తుంది. అదానీ డబ్బు సంపాదిస్తాడు. అందులో సగం రాజకీయాలకు ఇవ్వబడుతుంది. పార్టీని, డబ్బును మోడీ మార్కెటింగ్‌కు ఖర్చు చేస్తున్నారు" అని ఆయన ఆరోపించారు. అంబానీ, అదానీలకు ఎంత డబ్బు ఇచ్చారో, అదే మొత్తాన్ని రైతులు, పేదలు, కూలీలు, దళితులకు ఇవ్వాలన్నదే తన లక్ష్యమని అన్నారు. మోడీ ప్రభుత్వం అదానీ లాంటి బడా పారిశ్రామికవేత్తలకు రూ.16 లక్షలు రుణమాఫీ చేసి రైతుల రుణమాఫీ చేయలేదని విమర్శించారు. "హర్యానాలో ప్రస్తుతమున్న ప్రభుత్వం అవసరం లేదనీ, రైతులు, కార్మికులు, పేదల ప్రభుత్వం" అవసరమున్నదని అన్నారు. హర్యానాలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ "మార్పు" గురించి మాట్లాడుతుందని, రాష్ట్ర ప్రజలను "అవమానించే" వారిని అధికారం నుంచి తరిమికొట్టాలని ప్రియాంక గాంధీ అన్నారు. ర్యాలీలో సీనియర్ నేత కెసి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్, కులగణనపై అమిత్‌షా దృష్టి పెట్టాలి : ఖర్గే

న్యూఢిల్లీ : దేశంలో తీవ్ర అంశాలైన మణిపూర్, కులగణనపైన దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సూచించారు. పట్టణాల్లో సెప్టిక్ ట్యాంకులు, మురుగు కాల్వలను శుభ్రపరిచే కార్మికుల్లో 92 శాతం మంది ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిలేనని ప్రభుత్వం విడుదల చేసిన తాజా సర్వే నివేదిక తెలిపింది. ఈ సర్వే గురించి సోమవారం ఎక్స్ వేదికగా ఖర్గే ప్రస్తావించారు. బిజెపి కులగణనకు వ్యతిరేకమని, కులగణన చేపడితే ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి, ఇడబ్ల్యుఎస్ తదితర తరగతుల వారు ఏ పని ద్వారా జీవనోపాధి పొందుతున్నారో, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఏమిటో, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ఏమేరకు పొందుతున్నారో దేశమంతా తెలుస్తుందని పేర్కొన్నారు. అందుకే బిజెపి ఈ అంశాలను పట్టించుకోవడంలేదని ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కులగణనకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

నేపాల్ వరదల్లో 192 మంది మృతి

- 30 మంది గల్లంతు

ఖాట్మండు : నేపాల్‌లో వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగి పడటం వల్ల భారీగా ప్రాణనష్టం సంభవించింది. 192 మంది చనిపోయారు. కనీసం 30 మంది గల్లంతయ్యారు. గల్లంతయిన వారి కోసం వరుసగా మూడోరోజైన సోమవారం కూడా రెస్క్యూ బృందాలు ఆపరేషన్ కొనసాగించాయి. నేపాల్‌లో వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల కనీసం 192 మంది చనిపోయి ఉంటారని హోంమంత్రిత్వశాఖ ప్రతినిధి రిషిరామ్ తివారీ తెలిపారు. 194 మంది గాయాలపాలయ్యారు. ఆదివారం సింఘా దర్బార్‌లోని ప్రధాని కార్యాలయంలో నేపాల్ ప్రధానమంత్రి కెపి ఓలి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విపత్తు సమయంలో రెస్క్యూ ఆపరేషన్స్‌ని మరింత పెంచాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించింది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ప్రదేశాల్లో నేపాల్ ఆర్మీ, పోలీసులు, సాయుధ పోలీసు సిబ్బంది మొత్తం 4,500 మంది రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమై ఉన్నారని హోంమంత్రిత్వశాఖ తెలిపింది. భారత్ నుంచి వచ్చే కూరగాయల్ని తాత్కాలికంగా నిలిపివేయడంతో అక్కడ మార్కెట్‌లో వాటి ధరలు విపరీతంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా పలు జాతీయ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రోడ్లు, వందలాది ఇళ్లు, వంతెనలు ధ్వంసమయ్యాయి. వందలాది కుటుంబాలు నిర్వాసితులయ్యాయి. నేపాల్ రాజధాని ఖాట్మండుకు వెళ్లే అన్ని మార్గాలు బ్లాక్ చేశారు. దీంతో వేలాది మంది ప్రయాణికులు చిక్కుకుపోయారని 'ఖాట్మండు పోస్టు' అనే వార్తా పత్రిక తెలిపింది. రవాణాను తిరిగి పునరుద్ధరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని హోంమంత్రిత్వశాఖ అధికారి తివారీ తెలిపారు.

మీకోసం

గ్యాస్ స్టవ్ కొత్తదానిలా మెరవాలంటే నిమ్మకాయ తొక్కలను ఉడికించి ఆ నీటిలో స్పాంజిని ముంచి తుడవాలి.

జీవన సౌరభం

తన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం, ఎదుటివాళ్ల మాటకు విలువివ్వడం అలవరచుకొంటే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు.

JEEVANA

జీవన the family

కోతి ఆలోచన

అనంతగిరి అడవిలో ఒక కోతి, కుందేలు ఉన్నాయి. అవి రెండూ మంచి స్నేహితులు. కోతి చెట్టు మీద, కుందేలు చెట్టు కింది బొరియలో నివసిస్తున్నాయి. ఒక రోజు అడవిలోకి వింత జంతువులు వచ్చాయని కోతికి తెలిసింది. అవి అడవిలోని జంతువులను తింటున్నాయని తెలిసి కుందేలు భయపడింది. తమను కాపాడమని అడవి రాజు సింహం దగ్గరికి వెళ్ళి వేడుకున్నాయి.

సింహం వింత జంతువుల దగ్గరికి వెళ్ళింది. అవి పది ఉన్నాయి. సింహం వాటితో చాలా సేపు పోరాడింది. తర్వాత సింహాన్ని అవి చంపేసాయి. ఇది చూసిన అడవిలోని జంతువులు చాలా భయపడ్డాయి. తమ ప్రాణాలు 'ఎలా రక్షించుకోవాలో' అని ఆలోచనల్లో పడ్డాయి. అప్పుడే కోతి తన ఆలోచనను వాటితో చెప్పింది. అది జంతువులకు బాగా నచ్చింది.

ఓ రెండు జింకలు వింత జంతువుల ఉండే దగ్గరికి వెళ్ళాయి. వాటిని చూడగానే ఆ జంతువులు జింకలను పట్టుకోవాలని వాటి వైపు పరుగెత్తాయి. కొంత దూరం పరుగెత్తిన తర్వాత జింకలు ఓ చోట ఆగాయి. వాటిని పట్టుకోవాలన్న ఆతృతలో వింత జంతువులు అమాంతం వాటిపై దూకాయి. అంతే ఆ కిందనే అడవి జంతువులన్నీ పన్నిన వలలో అవి చిక్కుకున్నాయి. వెంటనే కోతి వాటికి నిప్పు పెట్టింది. వింత జంతువులు మంటలో మాడి చనిపోయాయి. అడవి జంతువులు అన్ని కోతిని మెచ్చుకున్నాయి.

– బి.విశ్వతేజ, 6వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనంత సాగర్, సిద్దిపేట జిల్లా.

దారి చూపరూ!

పిల్లలూ, ఫైర్ ఇంజన్ వెళ్లి మంటలను ఆర్పాలి. ఏ దారిలో వెళ్లాలో కాస్త దారి చూపరూ!



నేను గీసిన బొమ్మ



కె. వీణాంజలి, 10వ తరగతి, జి.ప.ఉ.పా. నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

వినపడని స్థితి నుంచి కనపడేంత స్థాయికి ...

ఇద్దరు వినికిడి లోపంతో బాధపడుతున్న వ్యక్తులైతే, వారి సమస్యలు, సంతోషాలు ఎలా వ్యక్తం చేసుకుంటారు? ఇలాంటి ప్రశ్నే ఎదురైంది రూపాణి ఛెత్రికి. వినికిడి సమస్య ఉన్న వాళ్లు కూడా సాధారణ పౌరుల్లాగా హద్దులు లేని ప్రపంచంలో విహరించాలని ఆమె కలలు కంది. ఆ దిశగానే బెంగుళూరు కేంద్రంగా తరుణ్ సర్వాల్ భాగస్వామ్యంతో 2019 నుండి సంజ్ఞల భాషతో అనుసంధానించబడిన ఓ యాప్‌ని ప్రారంభించారు. వీడియో సంబంధిత సేవలను అందించడంలో ఈ యాప్, వైకల్యం ఉన్న వాళ్లకి ఎంతగానో ఉపయోగపడుతోంది.

రూపాణి ఛెత్రి డార్జిలింగ్‌లో పుట్టి, పెరిగారు. పుట్టుకతోనే వినికిడి సమస్య ఉంది. ఇంట్లో అందరూ గోలగోలగా మాట్లాడుకుంటుంటే తాను మాత్రం ఒక్కత్తే కూర్చొనేది. తన ఇంట్లోనే తను ఓ పరాయిదానిగా ఉండేది. స్కూలుకు వెళ్లినా అదే పరిస్థితి. 'సెక్యూరిటీ గార్డు కూతుర్నైన నేను సాధారణ స్కూల్లోనే విద్యనభ్యసించాను. ప్రత్యేక పాఠశాలలో చదువు చెప్పించే స్థోమత మా నాన్నకు లేదు. స్కూల్లో టీచర్లు చెప్పే పాఠాలు నాకు వినిపించేవి కావు. బోర్డు మీద రాసిన వాటినే పుస్తకంలో రాసేదాన్ని. ఈ కాపీ, పేస్ట్ చదువు నాకు తగదని మా నాన్న చదువు మాన్పించాలని చూశారు.

వినపడదని చదువు మాన్పించేశారు

కానీ చదువుకోవాలన్న ఉద్దేశంతో 9, 10 ఏళ్లప్పుడు కూలి పనులకు వెళ్లాను. ఎక్కడికి వెళ్లినా నా ముందుకు వినికిడి లోపం వచ్చి కూర్చొనేది. దాన్ని అధిగమించాలని స్పీచ్ థెరపీ కూడా నేర్చుకున్నాను. కానీ లాభం లేదు. అప్పటికింకా సంజ్ఞల భాష అందుబాటులోకి రాలేదు. అలాంటప్పుడే నేనో కల కన్నాను. అందరితో నేనూ మాట్లాడాలి' అంటున్న రూపాణికి 9వ తరగతికే చదువుకు స్వస్తి చెప్పి పెళ్లి చేసేశారు. భాగస్వామి కూడా తనలా వైకల్య బాధిత వ్యక్తి కావడం రూపాణి సమస్యను మరింత పెద్దది చేసింది. పైగా వేధింపులతో ఆమె జీవితం సాఫీగా సాగలేదు. ఈ పరిస్థితుల్లో భర్త నుండి విడిపోవాలని నిర్ణయించుకున్నప్పుడు ఆమె చుట్టూ ఎన్నో సూటిపోటి మాటలు. ఎలా బతుకుతావని జాలి చూపులు. కానీ అవేమీ రూపాణిని అధైర్య పరచలేదు. తను కల గన్న కల కోసం ముందుకే అడుగులు వేసింది.

'విడాకులు తీసుకుని ఇంటికి వచ్చాక, నా చదువును పూర్తి చేశాను. డిగ్రీ కూడా చదివాను. ఢిల్లీలో ఉంటూ డిగ్రీ చేయడం వల్ల నాలాంటి వాళ్లను ఎంతోమందిని కలిసే అవకాశం వచ్చింది. అంతమందిని ఒక్కసారే చూసేసరికి నాకు చాలా ఆశ్చర్యమేసింది. వారంతా సంజ్ఞల భాషలో మాట్లాడుకోవడం కూడా మొదటిసారి చూశాను. వాళ్లతో నేను కూడా కలిశాను' అంటున్న రూపాణి ఆ తరువాత కొన్ని ప్రముఖ స్వచ్ఛంద సంస్థల సాయంతో సంజ్ఞల భాషపై పట్టు సాధించారు.

'సంజ్ఞల భాష' మాతృభాష లాంటిది

వైకల్య బాధిత వ్యక్తుల కోసం జాతీయ స్థాయిలో పనిచేసే ఎన్ఏడి వంటి సంస్థల్లో గీతా శర్మ, జావేద్ అబిది లాంటి వ్యక్తుల పరిచయం రూపాణిని ఉన్నత స్థానాలు అధిరోహించేలా చేసింది. 'వారి ప్రోత్సాహం వల్ల సంకేత భాషను నేర్చుకున్నాను. అర్థవంతమైన స్నేహాలను ఏర్పరచుకున్నాను. నా స్వంత గుర్తింపును కనుగొన్నాను. పరివర్తనాత్మక ప్రయాణాన్ని ప్రారంభించాను' అంటున్న ఆమె 'సంజ్ఞల భాష వినికిడి సమస్య ఉన్న వారికి మాతృభాష లాంటిది. తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, ఇతరులలాగే కమ్యూనికేట్ చేయడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది వాళ్ల ప్రాథమిక హక్కు. చిన్నప్పటి నుండే ఇందులో ప్రవేశం ఉండేలా సౌకర్యాలు కల్పించాలి' అంటున్నారు.

'విఆర్ఎస్' రూపకర్త

ఎన్ఏడితో కొంతకాలం పనిచేసిన తర్వాత, ఆమె ఢిల్లీకి చెందిన హెచ్ఎక్యూ సెంటర్ ఫర్ చైల్డ్ రైట్స్, సంస్థతో కలిసి పనిచేయడం ప్రారంభించారు. దాదాపు ఆరేళ్లపాటు పని చేసిన తరువాత 2017లో ఐరోపాలో యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగస్వామ్యమయ్యారు. ఈ ప్రయాణంలోనే అధునాతన సౌకర్యమైన, బధిరుల కోసం వీడియో రిలే సర్వీస్ (విఆర్ఎస్) పరివర్తన ప్రభావాన్ని ఆమె ఆవిష్కరించారు.

అంతర్జాతీయ గుర్తింపు

ఈ విజయం అంతర్జాతీయంగా ఆమెకు ఎనలేని గుర్తింపుని తెచ్చిపెట్టింది. యుఎన్ వాలంటీర్స్ వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన ఒక బ్లాగ్ ప్రకారం, 'ఒక మార్పుకు ఇది నాంది' అని రాశారు. రూపమణి తన ఈ ప్రయాణంలో కమ్యూనికేషన్స్ అసిస్టెంట్‌గా, యుద్ధంలో వినికిడి లోపంతో బాధపడే వ్యక్తులకు మద్దతు ఇచ్చే స్థాయికి వెళ్లారు. యుక్తవయస్కులు, వినికిడి లోపం ఉన్న పెద్దల కోసం సంకేత భాషా కోర్సులను కూడా నిర్వహించారు.

యాప్ ఆవిష్కరణ

అయితే ఆ వ్యక్తులతో పనిచేయడం ప్రారంభించిన రూపాణికి వినికిడి లోపంతో బాధపడే ఎందరో వ్యక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు నిద్రపట్టకుండా చేశాయి. అక్కడ విధులు ముగించుకుని ఇండియాకి వచ్చిన ఆమెకి తన ప్రయాణంలో కలసి భాగస్వామ్యమయ్యే వ్యక్తులు, సంస్థల కోసం అన్వేషించడం ప్రారంభించారు. అప్పుడే తరుణ్ ఆమెకి సోషల్‌మీడియా ద్వారా పరిచయమయ్యారు. ఈ ఇద్దరి చొరవతోనే 2019 జనవరిలో ంఱస్త్రఅూఎశ్రీవ యాప్ ఆవిష్కృతమైంది.

12 భాషల్లో సేవలు

సంజ్ఞల భాష అంటే ఏ ఒక్క భాషకో పరిమితం కాకుండా ఏకంగా 12 భాషల్లో ఈ యాప్‌లో సేవలు అందిస్తున్నారు. సంజ్ఞల భాషలో ముఖాముఖి సందేశాలు తీసుకోవడం, ఇవ్వడం ఈ యాప్ ప్రత్యేకత. 'ప్రపంచ నలుమూలల వ్యక్తులు ఈ యాప్ ద్వారా సంభాషించుకోవచ్చు. ఇప్పటి వరకు 350 మంది ఇందులో సేవలు అందిస్తున్నారు. నామమాత్రపు ఫీజుతో ఈ యాప్‌ని అనుసంధానించుకునే వీలు కల్పించాం. సమర్థవంతంగా నిర్వహించడంలో కొన్ని లోపాలు ఉన్నా, వీలైనంత ఎక్కువమందికి సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం' అని చెబుతున్న రూపాణి సాధించిన విజయాలు చూస్తుంటే తను కూడా ఓ బాధితురాలే అని ఎవరికీ గుర్తుకురాదు. అంతలా ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని ప్రయాణిస్తున్న రూపాణి తనలాంటి ఎంతోమందికి గొప్ప ఆదర్శంగా నిలుస్తున్నారు.

'ఐ యామ్ ఎ డిస్కో డ్యాన్సర్'కి అత్యున్నత పురస్కారం..

గౌరంగా చక్రవర్తి అలియాస్ మిథున్ చక్రవర్తి. 'డిస్కో డ్యాన్సర్'గా బాలీవుడ్‌లో ఓ వెలుగు వెలిగిన ఆయన ఏడు పదుల వయసులోనూ నటుడిగా అలరిస్తున్నారు. సినీ రంగానికి ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా కేంద్రం తాజాగా ప్రతిష్ఠాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. బాలీవుడ్‌లో 'బెంగాల్ టైగర్'గా కీర్తింపబడే మిథున్ తొలి అడుగులు ఉద్యమబాట వైపు పడ్డాయి. ఆ తరువాత సోదరుడి మరణంతో జనజీవన స్రవంతిలో కలిసిన ఆయన ముంబయికి మకాం మార్చారు. ఎన్నో ప్రయత్నాల తరువాత ఒక నైట్ క్లబ్‌లో డ్యాన్సర్‌గా చేరారు. అక్కడికి విచ్చేసిన సినీ ప్రముఖులు బెంగాలీ దర్శకుడు మృణాల్ సేన్ మిథున్ డ్యాన్స్‌కి ఫిదా అయిపోయి, 'మృగయా' (1976)లో నటుడిగా తొలి అవకాశం ఇచ్చారు. ఆ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మిథున్.. తొలి ప్రయత్నంలోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు. ఏడాదికి 19 చిత్రాలు నటించిన అనుభవం ఆయనది. కెరీర్ ఆరంభంలో ఎన్నో చిత్రాల్లో నటించినప్పటికీ అనుకున్న స్థాయి గుర్తింపు పొందలేకపోయారు. 1982లో విడుదలైన 'షౌకిన్', 'అశాంతి' వంటి చిత్రాలు ఆయనకు స్టార్ స్టేటస్ అందించాయి. అయితే అదే ఏడాదిలో విడుదలైన 'డిస్కో డ్యాన్సర్' ఆయనకు ప్రపంచదేశాల్లో గుర్తింపు తెచ్చిపెట్టింది. 'ఐ యామ్ ఏ డిస్కో డ్యాన్సర్' అంటూ ఆయన స్టెప్పులకు సినీ ప్రియులు ఉర్రూతలూగారు. ఆ తర్వాత ఆయన వెనక్కి తిరిగి చూసుకోలేదు. హీరోగా వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. 1989లో.. ఒకే ఏడాదిలో అత్యధిక సినిమాలు (19 మూవీస్) విడుదలైన హీరోగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సొంతం చేసుకున్నారు. హీరోగానే కాకుండా విలన్, సహాయ నటుడు పాత్రలెన్నో పోషించారు. హిందీలోనే కాకుండా బెంగాలీ, ఒరియా, భోజ్‌పురి చిత్రాల్లో నటించిన ఆయన.. మూడు జాతీయ అవార్డులు.. నాలుగు ఫిలింఫేర్ అవార్డులు, ఈ ఏడాది ఆరంభంలో పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు.

'తండేల్' స్పెషల్ సాంగ్ వచ్చేస్తోంది

నాగచైతన్య, సాయిపల్లవిల కాంబోలో వస్తున్న 'తండేల్' చిత్రం నుండి దసరా కానుకగా స్పెషల్ సాంగ్ విడుదలకానుంది. శ్రీకాకులం జిల్లా మచ్చిలేశం గ్రామంలో జరిగిన నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీకాకులంలోని శ్రీముఖలింగ ఆలయంలో శివరాత్రిని వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీన్ని ప్రేరణగా తీసుకునే, భారీ ఎత్తున ఈ పాటని చిత్రించారు. భారీ సెట్టింగ్‌ల మధ్య, వేలాది మంది డ్యాన్సర్లతో ఈ పాట షూట్ జరిగింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ చేశారు. నాగచైతన్య, సాయిపల్లవిల కెరీర్లలో ఇది బెస్ట్ సాంగ్‌గా మిగులుతుందని చిత్రబృందం పేర్కొంది. చందూ మొండేటి దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని అల్లూ అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు.

బాలయ్య దుల్కర్ సల్మాన్ 'అన్ స్టాపబుల్'

ఓటీటీ టాక్ షో 'అన్ స్టాపబుల్' మూడో సీజన్ త్వరలో ప్రారంభంకానుంది. తాజాగా దీనికి సంబంధించన అప్డేట్‌ని ఆహా సంస్థ ప్రకటించింది. ఈ మూడో సీజన్ మొదటి ఎపిసోడ్‌కి దుల్కర్ సల్మాన్ రానున్నారు. ఆయన నటిస్తున్న 'లక్కీ భాస్కర్' చిత్ర ప్రమోషన్లలో భాగంగా ఈ కార్యక్రమం జరగనుంది. దుల్కర్‌తో పాటుగా, చిత్ర దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీలు పాల్గొనబోతున్నారు.

దంటు కళాక్షేత్రంలో సూర్యకాంతం శతజయంతి ఉత్సవం

సూర్యకాంతం టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అవసరం లేని నటి. కాకినాడ ప్రాంతంలో పుట్టిన ఆమె జెమిని స్టూడియో నిర్మించిన 'చంద్రలేఖ' చిత్రంతో డాన్సర్‌గా వెండితెరకు పరిచయమయ్యారు. 1946లో నటిగా కెరీర్ ప్రారంభించిన సూర్యకాంతం నాలుగున్నర దశాబ్దాలపాటు దక్షిణాది ప్రేక్షకులను అలరరించారు. 1994లో వచ్చిన ఎస్.పి.పరశురామ్ ఆమె నటించిన చివరి చిత్రం. అదే సంవత్సరం డిసెంబర్‌లో సూర్యకాంతం మరణించారు. ఈ ఏడాది ఆమె శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సూర్యకాంతం తనయుడు ఓ ప్రకటన విడుదల చేశారు. 'గత ఏడాది నవంబర్ 5న చెన్నైలో భారత పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా 'ఆంధ్రుల అభిమాన అత్తగారు' పుస్తక ఆవిష్కరణతో సూర్యకాంతం శత జయంతి ఉత్సవాలు మొదలయ్యాయి. తదుపరి సెప్టెంబర్ 11వ తేదిన శత జయంతి వేడుకల్లో భాగంగా నరవ ప్రకాశరావు సహకారంతో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన విశాఖపట్నంలో ఆంధ్రా విశ్వవిద్యాలయంలో మరో వేడుక జరిగింది. వచ్చే నెల 13న జానకిరామ్ చౌదరి సహకారంతో 'ది యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్ కాకినాడ వారి ఆధ్వర్యంలో దంటు భాస్కరరావు గారి సహాయ సహకారాలతో దంటు కళాక్షేత్రం, కాకినాడలో మరొక 'శతజయంతి' కార్యక్రమం జరగబోతోంది' అని ఆయన తెలిపారు.

ఊరిస్తున్న విజయం

- కాన్పూర్‌లో రికార్డుల మోత
- వేగంగా 50, 100, 150, 200 పరుగులు భారత్ ఖాతాలో...
- చివరిరోజు కీలకం
- బంగ్లాదేశ్ 233, 26/2
- ఇండియా 285/9డిక్లేర్డ్

యశస్వి జైస్వాల్(72పరుగులు)

కాన్పూర్: బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండోటెస్ట్‌లో టీమిండియాకు విజయం ఊరిస్తోంది. తొలిరోజు కేవలం 35ఓవర్ల ఆట తర్వాత రెండ్రోజులపాటు ఆట తుడిచిపెట్టుకుపోయింది. దీంతో కాన్పూర్ టెస్టు డ్రా అనుకున్న దశలో విజయం అనూహ్యంగా భారత్‌వైపు మొగ్గింది. నాల్గోరోజైన సోమవారం తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్‌ను 233 పరుగులకే ఆలౌట్ చేసిన రోహిత్ సేన ఆ తర్వాత సుడిగాలి ఇన్నింగ్స్ ఆడింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్(72), కేఎల్ రాహుల్ (56)లు టి20 తరహాలో బ్యాటింగ్ చేశారు. దీంతో టీమిండియాకు తొలి ఇన్నింగ్స్‌లో 52పరుగుల కీలక ఆధిక్యత లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్(2/14) ధాటికి బంగ్లా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఐదో రోజు తొలి సెషన్‌లో భారత పేసర్లు చెలరేగితే విజయం ఎవరిదో తేలిపోనుంది. క్రీజ్‌లో షద్మాన్ ఇస్లాం(7), మొమినుల్ హక్(0) ఉన్నారు. దాంతో, నాలుగో రోజు ఆటముగిసే సరికి బంగ్లా 26 పరుగులు చేసింది.

ఆ రికార్డులు భారత్ పేర...

రెండో టెస్టులో రోహిత్ సేన నాలుగు రికార్డులను నమోదు చేసింది. టెస్టుల్లో ఫాస్టెస్ట్ 50, 100, 150, 200 పరుగులను కొట్టి ఈ రికార్డులు క్రియేట్ చేసింది. 18బంతుల్లో 50పరుగులు, 10.1 ఓవర్లలో వంద పరుగులు చేసింది. ఈ క్రమంలోనే 18.2 ఓవర్లలో 150 పరుగులు చేసింది. అంతకుముందు ఈ రికార్డు ఇండియా పేర ఉంది. 2023లో ఇండియా జట్టు దక్షిణాఫ్రికాపై పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో 21.1ఓవర్లలో 150పరుగుల మార్కును అందుకుంది. ఇక ఇండియా తాజాగా 200 పరుగుల మార్కును 24.4ఓవర్లలో పూర్తి చేసింది. ఈ రికార్డు 2017లో ఆస్ట్రేలియా పేర ఉంది. ఆ జట్టు 28.1ఓవర్లలో పాకిస్తాన్‌పై సిడ్నీ వేదికగా 200 పరుగులు కొట్టి రికార్డు నెలకొల్పింది.

మోమినుల్ హక్ సెంచరీ

బంగ్లాదేశ్ బ్యాటర్ మోమినుల్ హక్ సెంచరీతో కదం తొక్కాడు. కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ మైదానంలో 172 బంతుల్లో మోమినుల్ శతకాన్ని పూర్తి చేశాడు. హక్, హసన్ మీర్జా ఔటైన కాసేపటికి బంగ్లాదేశ్ 233 పరుగులకు ఆలౌటైంది. లంచ్ బ్రేక్ తర్వాత 50 బంతుల్లో 28 రన్స్ చేసి నాలుగు వికెట్లను కోల్పోయింది.

300 వికెట్ల క్లబ్‌లో జడేజా..

టీమిండియా లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ రవీంద్ర జడేజా టెస్టు కెరీర్‌లో కొత్త రికార్డును నెలకొల్పాడు. టెస్టుల్లో జడేజా వేగంగా 300 వికెట్లు తీసి మూడు వేల పరుగులు చేసిన రెండవ ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే టెస్టుల్లో 300వ వికెట్ తీసిన ఏడో భారత బౌలర్‌గా జడేజా నిలిచాడు.

విరాట్ కోహ్లి పేర కూడా..

భారత స్టార్ క్రికెటర్, రన్‌మిషన్ విరాట్ కోహ్లి మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 27,000 వేల పరుగుల మైలు రాయికి చేరాడు. బంగ్లాదేశ్‌పై రెండో టెస్ట్‌లో 47 పరుగులు చేసిన కోహ్లి.. 594 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనతను అందుకున్నాడు. అంతకుముందు ఈ రికార్డు దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ 623 ఇన్నింగ్స్ పేర ఉండేది.

స్కోర్‌బోర్డు...

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్: 233

ఇండియా తొలి ఇన్నింగ్స్: జైస్వాల్ (బి)హసన్ మహ్మద్ 72, రోహిత్ (బి)మెహిదీ హసన్ 23, శుభ్‌మన్ (సి)హసన్ మహ్మద్ (బి)షకీబ్ 39, పంత్ (సి)హసన్ మహ్మద్ (బి)షకీబ్ 9, కోహ్లి (బి)షకీబ్ 47, కెఎల్ రాహుల్ (స్టంప్)లింటన్ దాస్ (బి)మెహిదీ హసన్ 68, జడేజా (సి)శాంటో (బి)హసన్ మిరాజ్ 8, అశ్విన్ (బి)షకీబ్ 1, ఆకాశ్ దీప్ (సి)ఖలీద్ అహ్మద్ (బి)మెహిదీ హసన్ 12, బుమ్రా (నాటౌట్) 1, అదనం 5. (34.4ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 285పరుగులు. **వికెట్ల పతనం:** 1/55, 2/127, 3/141, 4/159, 5/246, 6/269, 7/272, 8/284, 9/285 **బౌలింగ్:** హసన్ మహ్మద్ 6-0-66-1, ఖలీద్ అహ్మద్ 4-0-43-0, మెహిదీ హసన్ 6.4-0-41-4, తైజుల్ ఇస్లామ్ 7-0-54-0, షకీబ్ 11-0-78-4.

బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్: షాద్మన్ ఇస్లామ్ (బ్యాటింగ్) 7, జాకిర్ హసన్ (ఎల్‌బి)అశ్విన్ 10, హసన్ మహ్మద్ (బి)అశ్విన్ 4, మోమినుల్ హక్ (బ్యాటింగ్) 0, అదనం 5. (11 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి) 26పరుగులు. **వికెట్ల పతనం:** 1/18, 2/26 **బౌలింగ్:** బుమ్రా 3-1-3-0, అశ్విన్ 5-12-14-2. ఆకాశ్ దీప్ 3-2-4-0.

ఇరానీ కప్‌కు సర్ఫరాజ్, జురెల్

ముంబయి: ఇరానీ కప్‌లో ఆడేందుకు సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌కు అనుమతి లభించింది. టీమిండియాకు ఎంపికైన వీరు మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఇరానీ కప్‌లో ఆడనున్నారు. ఈ ముగ్గురు బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికవ్వగా.. తాజాగా ఇరానీ ట్రోఫీలో ఆడేందుకు బిసిసిఐ అనుమతి లభించడంతో రిలీజ్ అయ్యారు. ఆయా జట్ల తరఫున తుది 11మంది ఆటగాళ్ల జాబితాలో వీరికి చోటు దక్కితే ఇరానీ కప్‌లో ఆడనున్నారు. ఇక అజింక్యా రహానే నేతృత్వంలోని ముంబయి తరఫున సర్ఫరాజ్ ఖాన్ ఆడనుండగా.. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని రెస్టాఫ్ ఇండియా జట్టుకు జురెల్, దయాల్ ఆడనున్నారు.

శాఫ్ అండర్-17 ఫుట్‌బాల్ విజేత భారత్

థింపు(బూటాన్): శాఫ్ అండర్-17 ఫుట్‌బాల్ టైటిల్‌ను భారత యువజట్టు చేజిక్కించుకుంది. సోమవారం జరిగిన ఫైనల్లో భారత్ 2-0గోల్స్‌తో బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. ఛాంగ్లిమితాంగ్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో తొలి అర్ధభాగంలో ఇరుజట్లు గోల్స్ చేఉయడంలో విఫలమయ్యాయి. రెండో అర్ధభాగం 58వ ని.లో మహ్మద్ కైఫ్ అద్భుత హెడ్డర్ ద్వారా గోల్ కొట్టి భారత్‌ను 1-0 ఆధిక్యతలో నిలిపాడు. మరి కొద్ది నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనుకున్న దశలో 90+5వ ని.లో మహ్మద్ అర్బాష్ మరో గోల్ చేశాడు. బంతి ఎక్కువ భాగం భారత ఆటగాళ్ల చేతుల్లో ఉండగా.. రెండో అర్ధభాగంలో భారత్‌కు కార్నర్ కిక్ నుంచి తొలి గోల్ చేసే అవకాశం లభించింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68